వారపత్రిక (గత వారం వార్తల పై విశ్లేషణ)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
4-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 275, పేజీలు : 10+4 వెల : 6.50

జానారెడ్డి ఇంటిలో ఐటి సోదాలు 3లో
డ్రైవర్ వద్ద 5 కోట్ల నగదు స్వాధీనం 5లో




## 9 సీట్లలో ఎంఐఎం పోటీ
### -అసదుద్దీన్ ఒవైసి



**హైదరాబాద్ (చార్మినార్), నవం బరు 3 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో అభివృద్ధి బాగా జరిగిందని, ఎన్నికల్లో తొమ్మిది అసెంబ్లీ స్థానాలలో ఎంఐఎం పోటీ చేయనున్నదని ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసి అన్నారు. దారుసలాంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014నుంచి ఇంత వరకు రాష్ట్రం అన్ని రంగాలలోను పురోగతని సాధించిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమ ≫2

## కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లోకి కాసాని



**మర్కుక్, నవంబరు 3 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లిలో గల సిఎం కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత ముదిరాజ్‌లతో సమావేశమవుతానని, 119 సీట్లలో 112మాత్రమే మన లెక్కలోకి వస్తాయన్నారు. తమాషాకి అభ్యర్థ ≫2

## బిఆర్ఎస్‌లోకి మరిన్ని చేరికలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** కెసిఆర్ మళ్లీ గెలవకపోతే హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజక వర్గానికి చెందిన గోవర్దన్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మీ తదితర వివిధ పార్టీల నేతలు బిఆర్ఎస్‌లో చేరిన నేపథ్యంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఈందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నుంచి చివరిదాక చూసుకునేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, బిఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ విశ్వనగరంగా ఎదిగిందని, హైదరాబాద్‌లో ఉంటే అమెరికాలో ఉన్నట్లుందని రజనీకాంత్,. హైదరాబాద్‌లోనే ఇల్లు కొనుక్కోవాలని అనిపిస్తోందని బిజెపి ఎంపీ సన్ని డియోల్‌ల్ అన్నారని ఆయన గుర్తు చేశారు. చివరకు గంగవ్వ కూడా దుబాయ్ కంటే హైదరాబాదే బాగుంటుందని అన్నారని కెటిఆర్ తెలిపారు. తొమ్మిదిన్నరేండ్ల కింద రాష్ట్రం ఏర్పడ్డప్పుడు హైదరాబాద్‌లో చాలా మందికి అనుమానాలు ఉండే... ఏంజరుగుతది, ఎట్లయితది హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా ఎదిగే క్రమంలో ఒక్కొక్కటి చేసుకుంటూ పోతున్నామని, కరెంట్ సమస్యను పరిష్కరించుకున్నామని తెలిపారు. 14రోజులకు ఒకసారి నీళ్ల వచ్చే పరిస్థితి నుంచి, ట్యాంకర్లు బుక్ చేసుకునే పరిస్థితి నుంచి ఇవాళ రోజు తప్పించి రోజు నీళ్ల ఇచ్చుకుంటున్నామని తెలిపారు. ఈ పదేండ్లలో కర్ఫ్యూలేదు, చాలా పటిష్టంగా శాంతిభద్రతలు కాపాడుకున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే ఒక మంచి నగరంగా తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో కొత్త వసతులు, కార్యక్రమాలు చేసుకుంటున్నామని కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి అందరికీ కనిపిస్తోందని, కానీ, కాంగ్రెస్, బిజెపోళ్లకు కనిపించట్లేదని ఆరోపించారు. హుస్సేన్ సాగర్ వెంట పోతుంటే కొత్త నగరానికి వచ్చినట్లుందని కెటిఆర్ పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం, సెక్రటేరియట్, అమరుల స్మారకం... ఎంతో అద్భుతంగా ఆ ప్రాంతాన్ని మార్చాయని తెలిపారు.

### నోటిఫికేషన్ విడుదల
# నామినేషన్లు మొదలు
### ● 10 వరకు స్వీకరణ ● తొలిరోజు తుమ్మల, మహేశ్వర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు3:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అధికారులు ఫారం-1 నోటీసును జారీ చేసిన అనంతరం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. నోటిఫికేషన్ ప్రకటించిన తర్వాత 119 నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు స్వీకరించడం ప్రారంభించారు. ఈనెల 10 వరకు అభ్యర్థులు ప్రతి రోజు ఉదయం 11 నుంచి... మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 13న నావమినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా... ఈనెల 15 వరకు ఉపసంహారణకు గడువు విధించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఇసి స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు. అయితే డిపాజిట్ మాత్రం ఒకదరఖాస్తుకు మాత్రమే తీసుకుంటారు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయరాదు. నామినేషన్ల దాఖలులో... ఆర్‌వో, ఏఆర్‌వో కార్యాలయం సమీపంలోని వంద మీటర్ల పరిధిలోకి గరిష్టంగా మూడు వాహనాలనే అనుమతిస్తారు.

నామినేషన్ ప్రక్రియ, కార్యాలయం వెలుపుల వీడియో, సిసిటివి ద్వారా రికార్డు చేస్తారు. అభ్యర్థులు నామినేషన్లను ఆన్‌లైన్‌లోనూ సమర్పించవచ్చని, ఇసి అందుబాటులోకి తీసుకొచ్చిన సువిధ పోర్టల్ ద్వారా ఆ సదుపాయం ఉందని అధికారులు చెప్పారు. కాగా, వారాలు, వర్జ్యాలు, ముహూర్తాలు, తిథుల ప్రకారం ఈనెల 7,9 తేదీల్లోనే ఎక్కువ మంది నామినేషన్ వేసే అవకాశం ఉంది. అయితే తొలిరోజు(శుక్రవారం) వివిధ నియోజకవర్గాల్లో నామినేషన్ల దాఖలు ప్రారంభవమైంది. ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలతో గెలుస్తానని ధీమా వ్యక్తంచేశారు. అలంపూర్‌లో రసవత్తరమైన రాజకీయం మొదలైంది. అక్కడ అబ్రహంకు కెసిఆర్ టిక్కెట్ ప్రకటించిన ప్పటికీ ఆయనకు ఇంకా బిఫామ్ ≫7



శుక్రవారం కోరుట్ల పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్, హాజరైన జనసందోహం

# చేసింది చూడండి..
### సాధించిన తెలంగాణను దొంగల చేతికి అప్పగించొద్దు
### 24 గంటల కరెంటు కావాలా! 3 గంటలు చాలా?
### కాంగ్రెస్ చేతికి పగ్గాలిస్తే మళ్లీ అంధకారమే
### కోరుట్ల 'ప్రజా ఆశీర్వాద సభ'లో సిఎం కెసిఆర్

**కోరుట్ల/మెట్‌పల్లి, నవంబరు 3, పభాతవార్త:** 24గంటల కరెంట్ ఉండాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. పట్టణంలోని కెసిఆర్ కాలనీ సమీపంలో, పెద్దగుండు వద్ద ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు సుమారు 70వేలమందికి పైగా జనం తరలిరాగా, సభ ప్రాంగణం సరిపోకా రోడ్లపైనే బారు తీరి కెసిఆర్ ప్రసంగాన్ని విన్నారు. ముందుగా కెసిఆర్ హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 4.35నిమిషాలకు దిగగా, 4.43నిమిషాలకు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సభకువచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్‌అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు ఘన స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ≫2

# ఇక ప్రలోభాలకు చెక్
## 4 సెట్ల నామినేషన్లు.. ఒకదానికే డిపాజిట్



సిఇఒ వికాస్‌రాజ్

### రైతుబంధు నిలిపివేతకు ఎవరూ ఫిర్యాదు చేయలేదు
### ఐటి సోదాలు మామూలుగా జరిగేవే
### కొత్తగా 9.10 లక్షల యువ ఓటర్ల నమోదు : సిఇఒ వికాస్ రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు3:** శుక్రవారం వచ్చిన నోటిఫికేషన్‌తో నామినేషన్లు ప్రారంభం అయ్యాయని, ఆదివారం మినహా మిగతా రోజుల్లో నామినేషన్లు స్వీకరిస్తారని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా 4సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చని అయితే డిపాజిట్ మాత్రం ఒక్కదానికే చెల్లించాలని తెలిపారు. అభ్యర్థులు అఫిడవిట్‌లో అన్ని కాలమ్స్ తప్పనిసరిగా నింపాలని సిఇఒ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 30వ తేదీన 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకు, మిగతా చోట్ల 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

అయితే 10వ తేదీవరకు నామినేషన్లు స్వీకరిస్తామని, మూడువాహనాలకు అనుమతి... ఐదుగురికి మాత్రమే ఆర్వో ఆఫీసులోకి అనుమతి ఉంటుందని తెలిపారు. నామినవేషన్ వేసే అభ్యర్థులు ఒక రోజు ముందు కొత్త బ్యాంక్‌అకౌంట్ ఓపెన్ చేసి అందులో నుంచే ఖర్చు చేయాలని సూచించారు. డిపాజిట్ కోసంయ క్యాష్ లేదా చలాన్ ఇవ్వాలని, చెక్స్ తీసుకోరని వివరించారు. నామినేషన్ ఉపసంహారణ కోసం అభ్యర్థి రావాలి, లేదా ఆయన లెటర్ ఉండాలని పేర్కొన్నారు. 13వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. నవంబర్ 2వ తేదీ వరకు రాష్ట్రంలో 3కోట్ల 21లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని, అక్టోబర్ 31 వరకు వచ్చిన ఓటు హక్కు దరఖాస్తులను 10వ తేదీ వరకు పూర్తి చేస్తామని చెప్పారు. అక్టోబర్ 31 వరకు 59లక్షల దరఖాస్తులు వచ్చాయని, ఫామ్-6 ద్వారా 36 లక్షల దాకా వచ్చాయని వెల్లడించారు. మిషన్ 21 పేరుతో యువ ఓటర్ల సంఖ్య పెంచటానికి ఇసిఐ టార్గెట్ పెట్టిందని, రాష్ట్రంలో కొత్తగా 9.10 లక్షల మంది యువత ఓటు నమోదు చేసుకున్నారని వివరించారు. రాష్ట్రంలో ఫైనల్ ఓటర్ రోల్ నవంబర్ 10న అనౌన్స్‌మెంట్ ఉంటుం ≫2



### నేను కందిపప్పునే..
# కెటిఆర్ గన్నేరు పప్పు
### రైతుబంధు కాంగ్రెస్‌దే, కెసిఆర్ కాపీ కొట్టారు
### ఒక వ్యక్తి పాదాల కింద తెలంగాణ నలిగిపోతోంది: మీట్ ది ప్రెస్‌లో రేవంత్

**హైదరాబాద్, నవంబరు 3,ప్రభాతవార్త:** నేను కందిపప్పులాంటి వాన్ని కెటిఆర్ గన్నేరు పప్పు లాంటివారు కందిపప్పు ఆరోగ్యానికి మంచిది గన్నేరు పప్పుతింటే చస్తారు అంటూ రేవంత్ రెడ్డి కెటిఆర్‌కు మీట్‌ది ప్రెస్‌లో కౌంటర్ ఇచ్చారు. మా కొడంగల్, తాండూరు ప్రాంతాల్లో కందిపప్పుకు మంచి పేరుంది. ఆరోగ్యంగా వుండాలంటే గన్నెరు పప్పును కాదు కందిపప్పు ముద్దపప్పును తీసుకొండి అని రేవంత్ వ్యక్తీకరించారు. రైతులకు ఎకరానికి ఏటా 10వేల రూపాయలు ఇస్తామని 2014లోనే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచింది కాపికొట్టి కెసిఆర్ రైతుబంధు పేరుతో ఇస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఓడిపోవడంతో ఆ విషయంతో ఆ విషయాన్ని చెప్పుకోలేక పోయామని అధికారంలోకి వస్తే అమలు చేసి వుండే వారమని రేవంత్ వివరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్‌ద ప్రెస్‌లో రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను కాంగ్రెస్ అభివృద్ధి ప్రణాళికలు సహా వివిధ అంశాలపై సమగ్రంగా అభిప్రాయాలు పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రం మామూలుగా ఏర్పడలేదన్నారు.

చరిత్ర గురించి మాట్లాడితే క్రీస్తుపూర్వం క్రీస్తుశకం అంటాం అని అలాగే తెలంగాణ గురించి మాట్లాడితే 2014జూన్ 2 ముందు వెనుక అంటామని చెప్పుకొచ్చారు. అసలు ఎందుకు ఉద్యమం వచ్చిందని అన్నారు. నీళ్ల నిధులు నయామకాల కోసం ఏర్పాటు చేశామని సీమాంధ్రుల చేతుల్లో తెలంగాణ ప్రాంతం నలిగిపోతుందని పోరాటం చేశామని తెలిపారు. రాష్ట్రంకోసం వందలాదిమంది ప్రాణాలు బలితీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినప్పటికి తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని అన్నారు. తెలంగాణ కోసం అణుబాంబులాంటి నిర్ణయం తీసుకున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్నది స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానఅభివృద్ధి కానీ ఒక వ్యక్తి పాదాల కింద నేడు తెలంగాణ సమాజం నలిగిపోతున్నది. ఇది కాంగ్రెస్ సహించదని ఆయన అన్నారు. మట్టికి పోయినా ఇంటివాడు పోవాలని కెసిఆర్ చెప్తారుకదా ఆయన ≫7

## ఓటర్ల తీర్పుకోసం ఎదురుచూపు
### బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ఓటర్ల తీర్పు కోసం యావత్ తెలంగాణ ఎదురుచూస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. అంగ బలం, అర్థ బలం లేకున్నా, రాజకీయ వారసత్వం లేకపోయినా మీరిచ్చిన ధైర్యంతోనే ఎంపీగా గెలుపొంది సీఎం కేసీఆర్‌ను ఢీ కొట్టనవి తెలిపారు. శుక్రవారం రేకుర్తిలోని సాయి మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో జరిగిన బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ వైస్ట్ జోన్ నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బండి సంజయ్ పాల్గొని మాట్లాడారు. ఫాం హౌజ్‌కే పరిమితం అయిన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ధర్నా చౌక్‌కు గుంజుకొచ్చిన అని అన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా మళ్లీ మీ ముందుకొచ్చిన నన్ను, మళ్లీ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. భూ కబ్జాలు, అక్రమ దందాలు చేస్తూ అవినీతికి పాల్పడేటోళ్లకు ఓటు ద్వారా బుద్ధిచెప్పాలన్నారు.



శుక్రవారం మీడియాతో మట్లాడుతున్న షర్మిల

## ఎన్నికల్లో పోటీ చేయను..
# కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నా
### పాలేరునుంచి పోటీ చేయాలన్నదే నా కోరిక
### రాహుల్ గాంధీకి రాసిన లేఖలో షర్మిల

**హైదరాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అసెంబ్లీలో ఎన్నికలలో పోటీ చేయడంలేదు. ఈ విషయాన్ని ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను ఇప్పుడు తీసుకున్న నిర్ణయం ప్రజల కోసమే అన్నారు. కెసిఆర్ మీద ప్రజలకు తారా స్థాయిలో వ్యతిరేకత ఉందని, ≫2

## మరమ్మతు కాదు..
# మళ్లీ నిర్మించాల్సిందే



పగుళ్లతీసిన వంతెన పైభాగం

- మేడిగడ్డ వంతెన కుంగుబాటులో నిర్మాణ లోపాలు
- బ్యారేజీ లోడ్‌తో ఇసుక కొట్టుకు పోయి బలహీనపడ్డ పియర్స్
- రిజర్వాయర్‌లో నీళ్లు నిల్వచేయడం తగదు
- ప్రాజెక్టు ప్లానింగ్ డిజైనింగ్‌లో ప్రభుత్వవైఫల్యం
- రాష్ట్రానికి చేరిన కేంద్ర ప్రభుత్వ డ్యామ్ సేఫ్టీ అథారిటి కమిటి నివేదిక



పగుళ్లతీసిన వంతెన గోడలు

**హైదరాబాద్, నవంబరు 3,ప్రభాతవార్త:** మేడిగడ్డ మర్మతులు చేసినా బాగు పడదని పునాదుల నుంచి పునఃనిర్మాణం చేయాల్సిందే అని జాతీయ డ్యామ్ సేఫ్టీఅథారిటి అభిప్రాయపడద్దది. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు నిర్మాణ లోపాలతోపాటు భూభౌగోళిక అంతర్గ స్వరూపంలో ఉన్న వైరుద్యాలు కారణమంటూ భారత ప్రభుత్వ డ్యామ్ సేఫ్టీ అథారిటి నివేదిక వెల్లడించింది. ఈ మేరకు శుక్రవారంనాడు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ నివేదిక చేరింది. గత నెల 21 తేదిన మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడంతో భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటికమిటి గతనెల 24,25తేదిలలో మేడిగడ్డ లక్ష్మీబ్యారేజిని సందర్శించింది. ఎన్‌డిఎస్‌ఎ 20 అంశాలకు సంబందిం ≫2

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు3:** తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. గత ఎన్నికల్లో శ్రీనివాస్‌గౌడ్ ఎన్నిక వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2018 ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ సమర్పించాలని శ్రీనివాస్‌గౌడ్‌పై పిటీషన్ దాఖలైంది. మహబూబ్ నగర్ వాసి రాఘవేందర్‌రాజు పిటీషన్‌ను ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును రాఘవేందర్‌రాజు ఆశ్రయించారు. రాఘవేందర్‌రాజు పిటీషన్‌పై జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారణ జరిపింది. రాఘవేందర్ రాజు పిటీషన్‌కు సమాధానం చెప్పాలని ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.



త్రిపుర కొత్త గవర్నర్ ఇంద్రసేనారెడ్డి శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# ఇక ప్రలోభాలకు చెక్

≫ దని, ఆ రోజు ఓటర్ల తుది జాబితా ఖరారు అవుతుందన్నారు. ఈనెల 10 తర్వాత ఓటర్లు స్లిప్పుల పంపిణీ చేపడతామని, బిఎల్‌ఓ ఓటర్ స్లిప్ పంపిణీలో ఫిర్యాదు ఉంటే ఆర్‌ఓకు కంప్లయింట్ చేయొచ్చని తెలిపారు. ఇప్పటికే 2వేల పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేస్తున్నామన్నారు. మిషన్ 29 కింద ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ శాతాన్ని పెంచుతామని వికాస్‌రాజ్ వెల్లడించారు. ఆర్వో ఆఫీసులో ఫిర్యాదుల సెల్ ప్రారంభించాలని సూచించామని, గతంలో కంటే ఇప్పుడు పోలింగ్ స్టేషన్లు పెరిగాయని, ఇంకా పెరుగుతాయని తెలిపారు. పీడబ్ల్యుడీ ఓటర్ల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు,సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, 18వేల వీల్‌చైర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పిడబ్ల్యుడిలకి వీలైనంత మేరకు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.పిడబ్ల్యుడిల కోసం బ్యాలెట్ పేపర్ సదుపాయం ఉంటుందని, వాటిని చూసి ఓటు వేయవచ్చని తెలిపారు. బ్రెయిలీలో కూడా బ్యాలెట్ పేపర్ ముద్రిస్తామని తెలిపారు.
ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోందన్నారు. ఈసారి పట్టణ ప్రాంతాల్లోనూ ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 9లక్షల 10వేల 810 మంది యువ ఓటర్లు ఉన్నారని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా ఎన్నికల ప్రచారం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని వికాస్‌రాజ్ హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని గుర్తు చేశారు.
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు 362 కేసులు,256 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు అయినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటి వరకు 137 కేసులు నమోదైనట్లు సీఈవో తెలిపారు. అందులో 13 బిఆర్‌ఎస్, 16 కాంగ్రెస్, 5 బిజెపి, 3 బిఎస్పీ సంబంధిత కేసులు ఉన్నట్లు చెప్పారు. సీవిజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 2,487ఫిర్యాదులు వచ్చాయన్న ఆయన... ప్రగతి భవన్‌లో అభ్యర్థులకు పార్టీ బిఫామ్‌లు అందజేతకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల విషయంపై ఇసికి నివేదిక పంపినట్లు వివరించారు. రైతుబంధు విషయంపై ప్రభుత్వం నుంచి ఎలాంటి విజ్ఞప్తి రాలేదని తెలిపారు. ఇదే సమయంలో రైతుబంధు ఆపాలని ఎవరి నుంచి ఫిర్యాదు రాలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి విషయంలో పోలీసుల నుంచి నివేదిక వచ్చిందని... అభ్యర్థుల భద్రతపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వికాస్‌రాజ్ తెలిపారు. దాడుల ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రానికి 375 కంపెనీల కేంద్ర బలగాలు రానున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో సీసీటీవీ మానటరింగ్ ఉందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆర్‌వోల వద్ద ప్రత్యేకమైన సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు.

# చేసింది చూడండి..

≫ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ అభ్యర్థి మంచి చెడ్డలు చూడాలని, అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ ముఖ్యమన్నారు. ఎమ్మెల్యే గెలిస్తే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రభుత్వం ఏర్పడితే దేశ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పరిణతి చెందాలని, పరణతి చెందిన దేశాలు అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల చరిత్ర ఏమిటని, ప్రజలు, రైతులు, పేదల గురించి ఏం పనులు అమలు చేశారో పరిశీలించాలన్నారు. మంచి, చెడు ఆలోచించకుంటా గుడ్డిగా ఓటు వేస్తే చాలా ప్రమాదాలు వస్తుంటాయన్నారు. ఉద్యమ సమయంలో కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతానికి వచ్చానని, బిఆర్‌ఎస్ ప్రభుత్వం 10ఏళ్లలో ఏం జరిగిందని, అంతకుముందు ఉన్న 50ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో కళ్ల ముందు ఉందన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు కరెంట్, సాగునీరు, అప్పుల బాధలు, మంచినీరు, వలసలు పోవడం జరిగిందన్నారు. నేతన్నలు సిరిసిల్లా, బోదాన్ పోచంపల్లి, దుబ్బాకలో 6నుండి 7గురు చనిపోయేవారని, శవాలను పట్టుకొని ఏడ్వడం జరిగిందన్నారు. బోదాన్ పోచంపల్లిలో 6గురు నేతన్నలు చనిపోతే వారి శవాలను పట్టుకొని అప్పటి ప్రభుత్వాన్ని రూ. 50వేల నుండి లక్ష నష్టపరిహారం ఇవ్వాలని వేడుకున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన మూడు నుండి నాలుగు మాసాలు ఆలోచించి ముందుకు సాగుతున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నామని, గత ప్రభుత్వాలు తమాషాకు పెన్షన్‌లు ఇచ్చేదని, పెన్షన్‌లను మొదటి సారిగా వేల రూపాయాలకు తీసుకుపోయింది కెసిఆరేనన్నారు. గతంలో కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసినపుడు బీడీ కార్మికులు తన శాఖ కిందికి వచ్చేదని, 19రాష్ట్రంలో బీడీలు చేసేవారు ఉండేవారని ఏ ఒక్క రాష్ట్రంలో బీడీ పెన్షన్‌లు ఇవ్వలేదని, తానంతట తానే బీడీ కార్మికులకు ఇచ్చానని, దేశంలో బీడీ కార్మికులకు పెన్షన్‌లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన పనులు చేయడంతో పాటూ ఎన్నికల సమయంలో చెప్పని కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్, రైతుబందులతో పాటూ ఎన్నో వందల కార్యక్రమాలు చేశామన్నారు. బీడీ కార్మికుల పెన్షన్‌లను రూ. 2వేల నుండి 5వేలకు పెంచుతామని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే మార్చిలో రూ. 2వేల నుండి 3వేలు సంవత్సరానికి చొప్పున 5వందల పెంచుతూ రూ. 5వేలకు పెంచుతామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్, ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి, నిర్మల్‌లో ఇంద్రకరణ్‌రెడ్డి, సిరిసిల్లా కెటి రామారావు అడిగిన మేరకు కొత్తగా నమోదైన బీడీ కార్మికులకు పెన్షన్‌లు అందజేస్తామన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు ఉచితంతో పాటూ కొన్నిటిపై 50శాతం సబ్సిడి అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని, రాబోయే బడ్జెట్ పెంచి వారి సేవలందిస్తామన్నారు. నేను మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో బస చేశానని, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కోరిక మేరకు బండలింగాపూర్‌ను మండల కేంద్రంగా ప్రకటించామన్నారు. గతంలో రైతులు వ్యవసాయం చేసేందుకు నానా గోసలు పడేవారని, రైతులతో పాటూ రాష్ట్రంలోని అన్ని రంగాలు, పరిశ్రమలు, ఐటి, కమర్షియల్ 24గంటల నాణ్యమైన కరెంట్ అందిస్తున్న ప్రభుత్వం బిఆర్‌ఎస్ అన్నారు. 2014లో తెలంగాణ 18స్థానంలో ఉంటే ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయం 3లక్షల 18వేలతో తలసరి ఆదాయంతో ఇండియాలో నెంబర్ వన్ ఉందని తెలిపారు. ఇన్ని పథకాలతో ముందుకు పోతున్న తెలంగాణ ప్రభుత్వాన్ని గెలుపించాలని, స్థానిక బీఆర్‌ఎస్ అభ్యర్థి, యువకుడు, డాక్టర్ సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, రాజ్యసభ సభ్యులు దామోదర్‌రావు, శాసనసభ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనచారి, జడ్పీ చైర్మెన్ దావ వసంత, ఎమ్మెల్సీ రమణలతో పాటూ మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, రైతు సమన్వయ సమతి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపిపి తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్‌లతో పాటూ మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 9 సీట్లలో ఎంఐఎం పోటీ

≫ యంలో పలు సందర్భాలలో 111 రోజుల పాటు హైదరాబాద్‌లో కర్ఫ్యూ విధించటం జరిగిందని ఆయన గుర్తు చేశారు. 2014 నుంచి నేటి వరకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో భైంసాతో పాటు కోవిడ్ సమయంలో మాత్రమే కేవలం రెండు సార్లు మాత్రమే కర్ఫ్యూ కొనసగిందని ఆయన తెలియజేశారు. శాంతి సామరస్యాలు బిఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు.బాబ్రీ మసీదు కూల్చివేతలో బిజెపి, కాంగ్రెస్, బిహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్‌ల పాత్ర ఉందని,బాబ్రీ మసీదు కూల్చి వేతలో సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తామని ఆయన తెలిపారు.




శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'చాణక్య డిఫెన్స్ డైలాగ్' కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# బిఆర్ఎస్‌లోకి కాసాని

≫ లను పెట్టొద్దు, నిలబెడితే గెలవాలి, వృత్తి పరంగా ముదిరాజ్‌లకు న్యాయం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముదిరాజ్‌ల నుండి ఎక్కువ సంఖ్యలో నాయకులు తయారు అవ్వాలని, ఈసారి రాజ్యసభ, ఎమ్మెల్సీ, ఇతర నామినేటెడ్, మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, జెడ్‌పి, మున్సిపల్ చైర్మన్, స్థానిక సంస్థల పదవుల్లో ముదిరాజ్‌లకు పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. ఈటల ఎవరిని ఎదగనివ్వలేదని, బండ ప్రకాష్‌ను తీసుకువచ్చి ఎంపి, ఎమ్మెల్సీ, కౌన్సిల్ వైస్ చైర్మన్ పదవులు ఇచ్చామని, ఎన్నికల తర్వాత ఎంతో అనుభవం ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కుల పెద్దలను కూర్చోబెట్టి వారి ప్రధాన సమస్యల పరిష్కారంపై చర్చించి తగునిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ ఏడాది క్రితం బిఆర్‌ఎస్‌లోకి రావాల్సి ఉండె, ఆలస్యమైనా రాజకీయంగా ఎంతో అనుభవజ్ఞులైన ఆయన రావడం మాకు శుభ పరిణామమన్నారు.

**కాసానితో పాటు బిఆర్ఎస్‌లో చేరిన టిడిపి నాయకులు**

కాసాని జ్ఞానేశ్వర్‌తో పాటు జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి వెంకటేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్, టిటిడిపి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ప్రకాష్, బిక్షపతి, పుట్టి రాజు, జగదీష్ యాదవ్, మన్నె రాజు, సపన్‌దేవ్, మహేశ్వరం ఇన్‌ఛార్జి ఎడ్ల మల్లేష్, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కనకయ్య, బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరాటే రాజు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేంద్ర ప్రతాప్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు చంద్రహాస్, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి దూసరి వెంకటేష్ తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు.

# కోనాయిపల్లికి నేడు సిఎం రాక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సిఎం కెసిఆర్ అనాటి నుంచి నేటీ వరకు ఏ యుద్ధానికి వెళ్లినా మొదట సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు..ప్రజల దీవెనలు తీసుకోవడం అనవాయితీగా వస్తుంది. స్వామి వారి దీవెనలు తీసుకుంటే తప్ప కుండా విజయం సాధిస్తామన్న సెంట్‌మెంట్ సిఎం కెసిఆర్‌లో ఉంది. ఈనెల 4న సిఎం కెసిఆర్ తన సెంట్‌మెంట్ ఆలయమైన నంగునూర్ మండలం కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఎర్రవెల్లి ఫాం హౌస్ నుంచి నేరుగా రోడ్డు మార్గన బస్సులో బయలుదేరి కోనాయిపల్లికి చేరుకుంటారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరాలయంలో ఉదయం 10 గంటలకు స్వామివారి సన్నిధిలో తన నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అక్కడే నామినేషన్ పత్రాలపై సంతకాలు చేస్తారు. సిఎం కెసిఆర్ కోనాయిపల్లికి వస్తుండడంతో పార్టీ శ్రేణులు తగు ఏర్పాట్లు చేశారు.
కాగా 1985 నుంచి నేటీ వరకు ప్రతిఎన్నిక సందర్భంగా కెసిఆర్ కోనాయి పల్లి వచ్చి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన నామినేషన్ పత్రతాలపై సంతకాలు చేసిన అనంతరమే నామినేషన్ దాఖలు చేయడం అనవాయితీగా వస్తుంది. ఈనెల 9న సిఎం కెసిఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో నామినేషన్లు దాఖలు చేస్తారని పార్టీ శ్రేణులు తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:03/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 338350
2nd Prize Rs.7000/- 11504
3rd Prize Rs.3500/-
25166 26148 55136 56268 60308
61530 66513 73312 86440 98720
4th Prize Rs.200/-
2386 2389 3520 4933 7351 7786 9591
9689 9889 9972
5th Prize Rs.100/-
0817 3812 5173 5907 5988 6050 6282
7041 7461 8566
6th Prize Rs.50/-
0036 1555 2688 4216 5235 6604 8993
0087 1597 2726 4232 5258 6903 9000
0199 1629 2734 4287 5322 6906 9056
0432 1673 2764 4297 5365 6937 9117
0610 1760 2789 4415 5484 6991 9145
0664 1808 2847 4676 5549 7008 9162
0692 1864 2877 4680 5572 7024 9231
0737 1914 2946 4768 5717 7136 9633
0827 2010 3121 4844 5722 7166 9752
0863 2109 3255 4910 6064 7241 9908
1013 2267 3369 4924 6197 7249
1025 2284 3448 5004 6200 7833
1176 2330 3544 5156 6332 7849
1260 2482 3979 5157 6462 8081
1380 2494 4146 5234 6534 8904

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 465872
2nd Prize Rs.7000/- 91292
3rd Prize Rs.3500/-
17362 18014 24279 31099 37039
40432 53978 56256 61498 70023
4th Prize Rs.200/-
0050 1326 1634 3090 3165 3498 5389
7703 9368 9386
5th Prize Rs.100/-
0437 0984 1558 3490 4382 7281 7505
8179 8553 8860
6th Prize Rs.50/-
0026 1426 3098 4704 6391 7327 9159
0188 1565 3172 4760 6513 7425 9224
0379 1622 3245 4837 6546 7599 9242
0483 1640 3294 4934 6547 7793 9394
0556 1644 3437 4937 6663 7850 9485
0790 1668 3444 5046 6698 7867 9508
0911 1705 3627 5075 6806 7868 9613
0992 2324 3664 5255 6811 7897 9614
1034 2463 3864 5291 6836 8030 9728
1104 2719 3930 5535 7029 8271 9840
1213 2762 4028 5772 7092 8558
1224 2781 4270 6099 7096 8743
1238 2914 4422 6148 7176 8806
1346 2961 4641 6232 7288 8888
1383 3051 4648 6255 7292 8981

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:03/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 597541
2nd Prize Rs.7000/- 89498
3rd Prize Rs.3500/-
13926 14931 34669 55651 61772
63783 69390 71640 74852 79044
4th Prize Rs.200/-
0615 1870 2149 3790 4269 4853 5411
8048 9270 9450
5th Prize Rs.100/-
0596 1899 2577 2741 4567 5277 5440
6227 7458 9908
6th Prize Rs.50/-
0408 2153 4202 5451 6669 8103 8914
0413 2494 4231 5477 6673 8147 9004
0533 2667 4310 5685 6743 8186 9089
0890 3403 4517 6099 6760 8190 9094
1013 3435 4602 6211 6825 8205 9122
1090 3460 4684 6257 6919 8270 9398
1206 3591 4780 6308 7033 8283 9652
1417 3776 4798 6340 7040 8300 9761
1509 3815 4799 6420 7066 8407 9778
1699 3839 4802 6538 7091 8522 9835
1893 3971 4989 6568 7098 8588
1922 3989 5022 6625 7347 8648
1950 4008 5188 6629 7380 8718
2104 4017 5328 6660 7951 8819
2126 4079 5447 6661 7996 8884

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 172136
2nd Prize Rs.7000/- 12598
3rd Prize Rs.3500/-
05005 16055 17023 18938 27510
30491 32060 51351 89471 90002
4th Prize Rs.200/-
1219 1697 4320 4527 5042 5265 7038
7286 8073 8536
5th Prize Rs.100/-
0441 1918 2638 2650 3587 3640 6042
7149 7190 9131
6th Prize Rs.50/-
0022 1443 3238 4454 6018 7488 8975
0371 1465 3271 4582 6115 7569 9001
0397 1609 3328 4606 6200 7811 9108
0446 1683 3550 4667 6336 7824 9234
0455 1878 3588 4684 6338 7850 9446
0481 1917 3603 4921 6384 7873 9461
0503 2158 3770 4965 6554 7928 9493
0606 2513 3827 5095 6659 8043 9536
0753 2516 3889 5297 6688 8107 9721
0978 2627 3910 5331 6945 8114 9835
1032 2691 3950 5588 6949 8402
1094 2753 4123 5691 7002 8428
1105 2767 4245 5962 7011 8532
1336 3109 4310 5970 7074 8788
1372 3232 4420 5988 7083 8974

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:03/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 834219
2nd Prize Rs.7000/- 28675
3rd Prize Rs.3500/-
16666 40562 45704 50197 90241
94561 95059 95240 95370 96532
4th Prize Rs.200/-
0971 1724 1813 2411 4012 4388 5517
6242 6807 8085
5th Prize Rs.100/-
0746 0891 1512 2915 3388 4953 5389
5911 6535 6896
6th Prize Rs.50/-
0062 1779 3136 4483 5579 7227 9056
0133 1807 3267 4515 5723 7246 9126
0147 1863 3335 4554 5877 7332 9220
0215 1894 3340 4579 5916 7367 9353
0242 1919 3369 4692 6067 7486 9419
0395 2048 3372 4937 6181 7770 9479
0409 2198 3590 4957 6324 7960 9800
0433 2208 3827 4989 6343 8162 9830
0663 2231 3838 5165 6422 8253 9940
0951 2403 3898 5242 6517 8453 9967
1149 2482 3914 5375 6757 8488
1187 2494 4172 5382 6933 8629
1430 2511 4315 5415 6971 8657
1664 2537 4348 5439 7167 8876
1669 2693 4418 5454 7198 8950

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 527525
2nd Prize Rs.7000/- 81873
3rd Prize Rs.3500/-
02818 28720 40057 41578 53903
58861 68163 72327 97234 99702
4th Prize Rs.200/-
1372 1469 2598 3442 7882 8331 8710
9125 9567 9578
5th Prize Rs.100/-
0449 1420 3622 3720 5887 5987 6450
7206 9823 9914
6th Prize Rs.50/-
0070 1455 2956 4052 5692 7195 8831
0088 1549 3012 4233 5754 7292 9119
0327 1661 3031 4282 5814 7402 9403
0414 1681 3050 4303 6165 7473 9546
0483 1846 3103 4397 6235 7519 9622
0549 1954 3125 4489 6350 7802 9632
0612 1976 3233 4505 6383 7830 9644
0646 2022 3362 4544 6417 7876 9794
0665 2076 3542 4622 6466 8120 9813
0686 2192 3717 4660 6738 8146 9921
0723 2239 3864 4695 6780 8225
0755 2305 3882 4765 7040 8253
0873 2312 3909 4807 7045 8290
1135 2547 3980 4832 7106 8341
1141 2898 4007 4838 7186 8537

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:03/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 225591
2nd Prize Rs.7000/- 30252
3rd Prize Rs.3500/-
00664 15941 26673 26710 28923
29848 59078 59161 77671 88476
4th Prize Rs.200/-
0384 0585 2048 3021 5408 5862 7268
7870 8256 9135
5th Prize Rs.100/-
3685 4043 4450 4826 4992 5379 6302
6758 7807 8488
6th Prize Rs.50/-
0001 2202 3443 4475 5969 7771 9020
0003 2240 3548 4526 6031 7782 9088
0105 2558 3726 4571 6150 7871 9204
0163 2593 3752 4700 6431 7952 9299
0387 2678 3784 4701 6454 7986 9666
0391 2740 3804 4796 6617 8047 9675
0435 2785 3839 4798 6659 8179 9686
0566 2836 3911 4840 7175 8354 9717
0702 2857 4093 4923 7311 8397 9801
0733 2878 4097 5069 7324 8482 9985
1249 2933 4161 5323 7397 8734
1257 2968 4282 5438 7437 8755
1277 3199 4334 5623 7598 8783
2039 3212 4390 5743 7641 8789
2089 3329 4425 5940 7689 8823

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 713405
2nd Prize Rs.7000/- 19651
3rd Prize Rs.3500/-
09476 13505 32028 57291 64391
72473 75316 77189 95381 99277
4th Prize Rs.200/-
1051 1187 1440 2605 3564 5261 5496
6217 7183 8565
5th Prize Rs.100/-
0988 1478 2728 3300 4955 5903 6647
9294 9337 9566
6th Prize Rs.50/-
0041 1758 3689 4735 6149 7600 9442
0287 1843 3693 4786 6164 7754 9503
0323 1983 3714 4857 6252 8030 9538
0392 2011 3736 5103 6554 8040 9642
0408 2050 3761 5205 6821 8058 9819
0423 2052 3811 5224 6894 8088 9868
0459 2137 3833 5392 6967 8219 9873
0619 2437 3960 5559 6984 8312 9954
0799 2682 4090 5575 7076 8692 9965
0995 2774 4100 5635 7147 8800 9967
1000 2957 4209 5654 7156 8822
1402 2958 4216 5827 7245 9002
1626 3174 4404 5918 7365 9209
1631 3246 4509 5972 7486 9342
1701 3276 4643 6082 7495 9371

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:03/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 825366
2nd Prize Rs.7000/- 77934
3rd Prize Rs.3500/-
16620 46415 49123 51197 52606
56248 66558 71178 79878 97131
4th Prize Rs.200/-
0386 0571 0666 1297 3453 3787 4581
4760 5031 7128
5th Prize Rs.100/-
4280 4834 7120 7506 7660 8080 8492
8870 9062 9127
6th Prize Rs.50/-
0117 1310 2764 5135 6627 8226 9328
0204 1431 2907 5202 6633 8262 9403
0328 1437 2955 5270 6737 8327 9409
0461 1657 3142 5378 7089 8384 9451
0533 1686 3177 5501 7409 8429 9572
0539 1772 3401 5527 7526 8446 9652
0540 1882 3693 5550 7550 8501 9918
0662 2163 4084 5683 7572 8676 9954
0669 2173 4223 5843 7709 8853 9968
0693 2328 4278 6168 7823 8937 9986
0744 2330 4439 6255 7838 8978
0852 2408 4616 6336 7912 9017
0869 2678 4644 6521 7920 9050
0926 2705 4713 6553 8020 9071
0967 2762 4876 6554 8222 9150

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 134621
2nd Prize Rs.7000/- 62415
3rd Prize Rs.3500/-
15701 21035 33963 36917 73242
74555 80862 87607 90078 94459
4th Prize Rs.200/-
0636 2033 3532 5748 6504 7788 8565
9164 9803 9858
5th Prize Rs.100/-
0351 0613 1050 5349 5406 5938 7560
8392 8487 9248
6th Prize Rs.50/-
0013 2103 3259 4566 5861 7434 8956
0191 2120 3347 4663 5945 7475 9234
0254 2127 3702 4694 6019 7679 9249
0257 2157 3730 4802 6037 7763 9412
0401 2192 3785 4948 6218 7918 9450
0414 2235 3798 4952 6335 7946 9483
0530 2518 3829 5018 6487 8123 9619
0960 2533 3868 5187 6600 8199 9673
0980 2604 3962 5275 6615 8243 9805
1175 2619 3985 5376 6818 8301 9982
1283 2716 4170 5462 6883 8374
1496 2752 4241 5532 6970 8408
1619 2862 4320 5602 7138 8428
1912 2913 4423 5612 7175 8453
1981 3080 4462 5678 7340 8617

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:03/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 574415
2nd Prize Rs.7000/- 96605
3rd Prize Rs.3500/-
17344 17887 28419 39778 41108
41465 52396 63444 74908 96248
4th Prize Rs.200/-
1795 2412 3315 3834 4113 4799 5240
6881 7330 7358
5th Prize Rs.100/-
0391 0853 2600 3010 3018 3962 5578
5968 6158 6381
6th Prize Rs.50/-
0020 2042 3181 4615 6374 7470 8963
0251 2235 3375 4790 6405 7534 9251
0319 2442 3458 4797 6406 7636 9300
0623 2481 3510 5254 6502 7835 9302
1067 2556 3527 5326 6524 7943 9381
1111 2731 3598 5478 6586 8074 9492
1196 2853 3667 5566 6658 8099 9561
1226 2875 3697 5661 6751 8149 9569
1333 2993 3757 5783 6971 8160 9806
1427 3048 3970 5906 6991 8223 9887
1590 3059 4187 5914 7130 8314
1632 3090 4280 6037 7200 8479
1710 3117 4345 6084 7345 8595
1807 3160 4373 6219 7396 8660
1899 3173 4611 6341 7452 8894

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 984339
2nd Prize Rs.7000/- 49342
3rd Prize Rs.3500/-
16424 27143 38527 49458 49908
51407 62723 73915 84524 95959
4th Prize Rs.200/-
0008 1256 2161 5097 5975 7572 8097
8548 8672 8868
5th Prize Rs.100/-
0000 2541 2715 4945 4965 5892 5997
6559 6781 7508
6th Prize Rs.50/-
0092 1384 3414 4298 5411 6631 8651
0180 1397 3441 4472 5448 6633 8973
0356 1495 3485 4672 5595 6971 9124
0433 1815 3486 4782 6007 7079 9146
0443 1964 3504 4797 6023 7275 9510
0464 2182 3659 4804 6044 7317 9535
0627 2271 3676 4807 6064 7330 9699
0880 2403 3971 4818 6109 7424 9743
0976 2506 3988 5011 6138 7454 9846
1033 2703 4025 5037 6187 7639 9983
1074 2859 4042 5085 6188 7732
1130 2892 4086 5096 6269 7874
1204 2961 4109 5119 6375 7985
1257 3397 4119 5208 6422 8191
1343 3399 4159 5341 6510 8412

# మళ్లీ నిర్మించాల్సిందే

≫ చిన దస్తావేజులు రాష్ట్రప్రభుత్వంను కోరగా 11 అంశాల దస్తావేజులు ఇచ్చింది. బ్యారేజ్ నిర్మాణంకు అవసరమైన భౌగోళిక పరీక్షలు చేయకుండా, ప్రణాళిక రూపకల్పన సరైనరీతిలో చేయకపోవడంతోనే కుంగుబాటుకు కారణం అంటూ ఎన్‌డిఎస్‌ఏ నివేదక రూపొందించింది. ఎన్‌డిఎస్‌ఏ నివేదిక వివరాలు ఇలా వున్నాయి.....బ్యారేజి పునాది కింద ఉన్న ఇసుక కొట్టుకుపోవడం వల్ల పియర్స్‌సపోర్టు బలహీనపడింది. పునాదుల్లో ఉయోగించిన సిమెంటు,కంకర, ఇతర పదార్థాల యొక్క పటిష్టత సామర్థ్యం తక్కువగా ఉంది. బ్యారేజీలోడ్ వలన ఎగువన వున్న మెల్ సెకాంట్ ఫైల్ ఫిమేల్ సెకాంట్ ఫైల్‌ను పట్టుకోవడంలో వైఫల్యం చెందడం జరిగింది.బ్యారేజిని తేలియాడే నిర్మాణంగా రూపొందించారే కానీ సిర్థమైన నిర్మాణంగా నిర్మించారు. ప్రాజెక్టు అధికారులు బ్యారేజికి ఎగువ దిగువ రెండువైపులా కింద ఉన్న రాక్‌ని చేరుకోవడానికి వరుస సెకంట్‌ఫైల్ కాంక్రీట్ గోడలను ఉపయోగించారు. డిజైన్ చేసిన రూపంలో దానిని నిర్మించలేదని అర్థం అవుతోంది.2019లో బ్యారేజిని ప్రారంభించినప్పటి నుంచి డ్యామ్ నిర్వహకులు సిమెంట్ కాంక్రీట్ దిమ్మెలను లాంచింగ్ అప్రాన్‌లను సరిగా పరిశీలించలేదు, మోయింటెనెన్స్‌కూడా చేపట్టలేదు. డ్యామ్ నిర్వహకుల నిర్లక్ష్యం వలన బ్యారేజి బలహీనపడింది.

**నేషనల్ డ్యామ్ అథారిటీ సూచనలు పెడచెవినపెట్టిన తెలంగాణ అధికారులు**

వర్షాకాలం ముందు తరువాత అసాధరారణ సమస్యలు తలెత్తే అవకాశం వుంటుందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి తెలంగాణ డ్యామ్ సేఫ్టీ అథారిటికి పలుమార్లు సూచించినది. సేట్ సేఫ్టీ అథారిటి ఆ సూచనలు పాటింకపోవడంతో దానిని 2021 డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించనందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చాప్టం Xలోని 41(బి) నిబంధన కింద పెద్ద తప్పిదంగా భావిస్తున్నామని ఎన్ డిఎస్‌డి తెలిపింది. ప్రస్తుతం బ్యారేజిలో నీళ్ళు నింపడం వల్ల బ్యారేజి మరింత కుంగిపోయే అవకాశం వుంది. రిజర్వాయర్‌లో నీళ్ళు పుననిర్మాణం జరిగే వరకు నింపకూడదని ఆదేశించారు.పునాదుల నుంచి మొత్తం ఏడో బ్లాక్‌ను నిర్మించాల్సి వుంటుంది. బ్లాక్ నెంబర్ ఏడు సమస్య రిపేర్ చేయడానికి వీలు లేదు. నిర్మాణ సారూప్యతను పరిగణలోకి తీసుకుంటే మేడిగడ్డ బ్యారేజిలోని ఇతర బ్లాక్‌లు కూడా ఇదే రీతిలో వైఫల్యంచెందే పరిస్థితి వుంది.ఒక వేళ ఇదే జరిగితే మొత్తం బ్యారేజిని పునఃనిర్మాణం చేయాల్సివుంటుంది.
తెలంగాణ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఉదాసీనత కారణంగా బ్యారేజి వైఫల్యం జరిగింది. దీనివల్ల ప్రజల జీవితాలకు, ఆర్థికవ్యవస్థకు తీవ్ర ప్రమాదం పొంచి వుండేలా చేశారు అని ఎన్‌డిఎస్‌ఏనివేదించింది. ఇంకా ఘోరంగా డ్యామ్ శిథిలం కాకుండా వుండకుండా ఇప్పటికి కొన్ని చర్యలు చేపట్టాలని రికార్డుల కోసం పాకులాడుడు మానుకోవాలని ఇంజనీర్లకు ప్రభుత్వానికి తలంటుపోసింది. రిజర్వాయర్‌లో నీళ్లు నింపితే ఫైపింగ్ సమస్య తీవ్రం అవుతుందని హెచ్చరించింది. గ్యాంగ్ క్రేన్ ఆపరేట్ చేయవద్దని కోరింది.

# కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నా

≫ కెసిఆర్ ఓడిపోయేంత చాన్స్ ఉందన్నారు. కెసిఆర్ మీద ఉన్న వ్యతిరేక ఓటును చీల్చవద్దని, మళ్లీ కెసిఆర్‌కు అవకాశం ఇవ్వవద్దని ఎంతో మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మమ్మల్ని అడిగారన్నారు. ఓటు బ్యాంకు చీలకుండా ఉంటే కాంగ్రెస్‌కు ఒక చాన్స్ ఉందన్నారు. మీరు దానికి అడ్డుపడవద్దని అన్నారు. వైఎస్సాఆర్ తయారు చేసిన కాంగ్రెస్ పార్టీ అని, అయితే వైఎస్సాఆర్ బిడ్డే కాంగ్రెస్‌ను ఓడించడం సమంజసం కాదని అన్నారు. ఇన్ని సంవత్సరాల తరువాత కర్ణాటక ఫలితాలు చూశామని, ఇటు తెలంగాణలో గెలిచి అవకాశం ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నన్ను ఢిల్లీకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతి పెద్ద సెక్యులర్ పార్టీ అన్నారు. తెలంగాణ ప్రజల కోసం నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. ఓటు బ్యాంకు నేను చీలిస్తే ప్రజలు మమ్మల్ని క్షమించరు. ఆ రోజు కాంగ్రెస్ పార్టీకి వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఎలక్షన్ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ పోటీ చేయడం లేదు. 10 రోజుల ముందు పోటీ చేస్తామని చెప్పామని, కానీ సమయం గడిచే కొద్ది కొన్ని నిర్ణయాలు బలపడతుంటాయి. ఈ కొద్ది రోజుల్లోనే మేడిగడ్డ కుంగిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక పెద్ద జోక్ అని మరొక్కసారి ప్రజలకు అర్థమయిందన్నారు. కెసిఆర్ చదివిన 80వేల పుస్తకాల్లో ఇంజనీరింగ్ పుస్తకాలు ఉన్నాయో లేవో తెలియదన్నారు.
కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావొద్దని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. ఇది సులువైన నిర్ణయం కాదన్నారు. నేను పోటీ చేస్తానని, ఎమ్మెల్యే అవుతానని అనుకున్నా అన్నారు. 3800 కిలోమీటర్ల పాదయాత్రతో పోరాటంచేసిన తరువాత ఈ రోజు తీసుకుంటున్న నిర్ణయం అన్నారు. వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ నాయకులకు చాలా బాధ కలిగిస్తుందన్నారు. ఒకవేళ కొంత మంది నాతో ఏకీభవించకపోయినా వారికి నా తరుపున క్షమాపణ చెబుతున్నా అన్నారు మనం యుద్ధం చేసే సమయం ఇంకా రాలేదని, మనకు యుద్ధం చేసే సమయం వస్తుందన్నారు. రాజకీయం అంటే ముందు చూపు ఉండాలన్నారు. పాలేరులో కాంగ్రెస్ పార్టీ నుంచి పొంగులేటి శ్రీనివాస్ నిలబడుతున్నానని, శ్రీనన్న అంటే నాకు గౌరవం ఉందన్నారు. ఖమ్మం జిల్లా పాదయాత్రలో 500 కిలోమీటర్లు నాతో పాటు నడిచారని, ఆయన ఎలక్షన్‌లో నిలబడితే అమ్మ ప్రచారం చేసిందన్నారు. పాలేరు ప్రజలు నాకు సమాధానం చెప్పాలన్నారు. మొండిగా తెగించి పోటీ చేయమంటారా? గెలుపు ముఖ్యమే, కానీ త్యాగం అంతకంటే ముఖ్యం అన్నారు. ఎప్పటికైనా పాలేరుతో పోటీ చేయాలన్నది నా కోరిక ఎప్పటికైనా పోటీ చేస్తానన్నారు.

**రాహుల్‌గాంధీకి షర్మిల లేఖ**

బిఆర్ఆర్ నీచపాలన అంతం కోసం ఎటువంటి కఠిన నిర్ణయాలకైనా సిద్ధమని వైఎస్ షర్మిల ప్రకటించారు. ఈమేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ట్విట్టర్ ద్వారా లేఖ రాసారు. కెసిఆర్ అవినీతి రౌడి రాజ్యం అంతమొందించలగలిగితే కాంగ్రెస్ ఓటు చీల్చవద్దనే ఈ త్యాగం అన్నారు. వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అసెంబ్లీ ఎన్నికల నుంచి తెలంగాణ బాగు, భవిత కోసం వైదొలుగుతుందని లేఖలో పేర్కొంది.

## వారం - వర్జ్యం

తేది : 4-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
సప్తమి రా.12.59,
పునర్వసు ఉ.7.57,
వ.సా.4.47-6.34,
దు.ఉ.6.06-6.52
శుభసమయం ఉ.7.45-8.30, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు సామాజిక చర్చలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం :** ప్రజా సంబంధాలు అధికంగా ఉన్నటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది.

**మిథునం :** మరింతగా అభివృద్ధిని సాధించడానికి ఏమి చేస్తే మంచిదనే అంశంపై దీర్ఘాలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. వాహన సౌఖ్యం.

**సింహం :** గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేయాలని భావిస్తారు. నూతన వస్తుకొనుగోలు

**కన్య :** ఎంతోకాలంగా కనుమరుగైన ఒకానొక ముఖ్యమైన ఆర్థిక పత్రం నేడు తిరిగి మీకు కనిపిస్తుంది.

**తుల :** ముఖ్యమైన విషయాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునేందుకు అవకాశం ఉంది.

**వృశ్చికం :** ధన వ్యయాన్ని అధికంగా గ్రహస్థితి సూచిస్తోంది. రాజకీయ ప్రచారాలలో పాల్గొంటారు.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమ వత్తిడి కలిగి ఉంటారు. సభలో పాల్గొంటారు.

**మకరం :** ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పడం మంచిది. ధనలాభం.

**కుంభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం అన్నివిధాలా మంచిది.

**మీనం :** క్రయవిక్రయాలలో జాగ్రత్తలు పాటించండి. కళ్ల అలసటకు లోనుకాకుండా శ్రద్ధ వహించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



వరుణ్‌రాజ్ పుచ్చా (ఫైల్)

## దాడి నివేదికలు కలవరానికి గురిచేశాయి

### ఖమ్మం విద్యార్థి పరిస్థితిపై అమెరికా స్పందన

**వాషింగ్టన్, నవంబరు 3:** తమ దేశంలో భారత విద్యార్థిపై జరిగిన దాడి పట్ల అమెరికా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అతడు త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ విభాగం ప్రతినిధి మీడియాతో మాట్లాడారు. అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలోని ఓ విశ్వవిద్యాలయంలో ఖమ్మం జిల్లా మామిళ్లగూడేనికి చెందిన పుచ్చా వరుణ్‌రాజ్ ఎంఎస్ చదువుతూ పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. మంగళవారం జిమ్ నుంచి ఇంటికి వెళ్తుండగా ఒక దుండగుడు కత్తితో కణతపై పొడిచాడు. మంగళవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలపై వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని వరుణ్‌ను ఆసుపత్రికి తరలించారు. లూథరన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు ఇంకా కోమాలోనే ఉన్నాడు. లైఫ్ సపోర్టుపై ఉంచి చికిత్స అందిస్తున్నారు. తీవ్రమైన నరాల బలహీనత ఏర్పడి ఎడమవైపు పాక్షిక వైకల్యం బారినపడే అవకాశం ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా విదేశాంగ ప్రతినిధి మాట్లాడుతూ, 'భారత విద్యార్థి వరుణ్‌రాజ్ పుచ్చాపై జరిగిన క్రూరమైన దాడి ఘటన నివేదికలు తీవ్రంగా కలవరపెడుతున్నాయి. అతడు సురక్షితంగా తిరిగిరావాలని ఆకాంక్షిస్తున్నాం' అని అన్నారు. ప్రస్తుతం దాడికి సంబంధించిన కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరోపక్క వరుణ్‌రాజ్ చికిత్స, అతని తల్లిదండ్రుల అమెరికా ప్రయాణ ఖర్చుల కోసం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) గోఫండ్‌లో విరాళాల సేకరణ ప్రారంభించింది.

## ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల నామినేషన్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ఖమ్మం శాసనసభ నియోజకవర్గ జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం తొలి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ సురభి ఎదుట నామ పత్రాలను సమర్పించారు. తుమ్మల తన క్యాంపు కారాలయం నుంచి సాదాసీదాగా గట్టయ్యసెంటర్‌లోని మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని ముగ్గురే ముగ్గురు వెంటరాగా నామినేషన్ కార్యక్రమ తంతును ముగించారు. ముహుర్తబలం మంచిగా ఉండటంతో ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా నామినేషన్ ఘట్టాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ రఘునాథపాలెం మండల అధ్యక్షురాలు భూక్యా గౌరి నగర కార్పొరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నామినేషన్ వేస్తాం.. మంచి ముహూర్తం చెప్పండి!

### జ్యోతిష్యుల వద్దకు అభ్యర్థుల పరుగు
### 9న దివ్యమైన ముహూర్తం, భారీ సంఖ్యలో నామినేషన్లకు ఏర్పాట్లు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కీలక ఘట్టానికి తెరలేచింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్ర వారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 10న చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవు తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి ఖరారైన అభ్యర్థులు సెంటిమెంట్‌ను సైతం పాలో అవుతున్నారు. మంచి ముహూర్తం చూసుకుని నామినేషన్ వేస్తే తమ గెలుపు ఖాయమనే విశ్వాసంతో ఆ తేదీ కోసం పంతుళ్ల వద్దకు పరుగులు పెడుతున్నారు.

తమకు తెలిసిన పంతుళ్ల వద్దకు వెళ్లి పంచాంగం ప్రకారం తమ పేరు మీద ఏ రోజు ముహూర్త బలం బాగుందో అడిగి తెలుసుకుంటున్నారు. ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ వారం రోజుల్లో ఏరోజు ముహూర్తం బాగుందో తెలుసుకోవడానికి జ్యోతిష్యుల వద్దకు క్యూ కడుతున్నారు. వారి సలహా మేరకు తిధి, వార, నక్షత్రం వంటివి అన్నీ కలిసే రోజు చూసుకుని ఆ రోజు నామినేషన్ వేయ దానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఈ క్రమంలో ఈ నెల 3, 6, 9 తేదీల్లో ఎక్కువగా ముహూర్తాలు బాగున్నాయని జ్యోతిష్యులు పేర్కొంటున్నారు. మిగతా రోజుల్లోనూ కొంత వరకు బాగున్నప్పటికీ ఈ మూడు రోజుల్లో ముహూర్త బలం విశేషంగా ఉందని చెబుతు న్నారు. ఇందులో భాగంగా నామి నేషన్ల స్వీకరణ తొలి రోజయిన శుక్రవారం కొందరు నామినేషన్లు దాఖ లు చేశారు. 6వ తేదీ ఉదయం 10.40 గంటల నుంచి మధ్యాహ్నం 2.16 వరకు, 7వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు, 8వ తేదీ ఉదయం 10.11 గంటల నుంచి 3.16 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు మంచి ముహూర్తాలు ఉన్నట్లు వివరిస్తున్నారు. ఇక 9వ తేదీ, ఏకాదశి, ద్వాదశి రెండు తిథులు ఒకేరోజు వస్తు న్నాయనీ, వర్జ్యం కూడా లేని కారణంగా దివ్యమైన ముహూర్తం ఉందనీ, ఆరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.16 వరకు నామినేషన్లు దాఖలు చేస్తే అభ్యర్థులకు శుభ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. అలాగే, 10వ తేదీ ఉదయం 9.16 గంటల నుండి మధ్యాహ్నం 2.51 వరకు శుభ ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష్కులు చెబుతున్నారు. దీంతో ఈనెల 9న నామినేషన్లు దాఖలు చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ సైతం నవంబర్ 9ననే నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. కాగా, నవంబర్ 15వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కానుంది. నవంబర్ 30న పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

# అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ మళ్లీ గెలవాలి

### మేనిఫెస్టోలో లేని పథకాలను తెచ్చిన ఘనత కెసిఆర్‌దే
### హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్‌బెడ్ ఇళ్లు కట్టిస్తాం
### మీట్ ది ప్రెస్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తొమ్మిదేళ్ల సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్నిరంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందిందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొ న్నారు. రాష్ట్ర అభివృద్ధి ఇంతటితో ఆగిపోకుండా ప్రజలు బిఆర్ఎస్‌కు మరోఅవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం చిన్నచూపు చూస్తూ ఎలాంటి సాయం చేయకపోయినా సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణలో అద్భుతమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మీట్‌ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ..మిగతా రాష్ట్రాలకు ఆదర్శ ప్రాయంగా మారాయన్నారు.

రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా వ్యవసాయరంగంలోనే ఉన్నాయని ..ప్రభుత్వం వ్యవసాయానికి దన్నుగా అందిస్తున్న 24గంటల కరెంట్ సరఫరా ..దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. రైతు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేస్తూ ..గిట్టుబాటు ధరను అందిస్తుందన్నారు. రైతుంబంధు, రైతుభీమావంటి పథకాలతో రైతుకుటుంబాలకు అదురువుగా నిలిచాయన్నారు. ఐటిరంగంలో హైదరాబాద్ సాధించిన అభివృద్ధి మనకళ్లముందే కనిపిస్తుందని భాగ్యనగర అభివృద్ధిలో కెటిఆర్ పాత్ర మరువలేనిదన్నారు. నేడు హైదరాబాద్ మినీఇండియాగా మారిందని ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన ప్రజలు హైదరాబాద్‌లో హాయిగా బతుకుతున్నారన్నారు. కరోనా కాలంలో వలసకార్మికులను తెలంగాణా ప్రభుత్వం ఆదుకుందని ప్రభుత్వం నుంచి ఉచితంగా రైలు టికెట్లు అందించి వారి గమ్యస్థానాలకు చేర్చామన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి అనేక పథకాలు చేపట్టామని మంత్రి తలాసని స్పష్టం చేశారు. ఆడపిల్లలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామన్నారు. కువృత్తులను ప్రోత్సహించడానికి పతకాలు ప్రవేశపెట్టామని ఒకప్పుడు వలసలకు మారుపేరుగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లాలో నేడు..పాలమూరి రంగారెడ్డి ప్రాజెక్టుతో సస్యశ్యామలంగా మారిందన్నారు.

హైదరాబాద్‌లో ఇప్పుడున్నవి కాకుండా మరో లక్షడబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి పేదలకు అందిస్తామని మంత్రి వెల్లడించారు. మేనిఫెస్టోలో పెట్టని పథకాలను కూడా ప్రభుత్వం అమలు చేసిందని మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ వర్షాలకు ఇబ్బందులు తలెత్తకుండా నాలాలు నిర్మించినట్లు చెప్పారు. బిజెపి పార్టీలకు బిఆర్ఎస్ బిటీం కాదా అన్న ప్రశ్నకు బిఆర్ఎస్ ఏపార్టీకి బిటీంకాదని ..రాష్ట్రంలో ఏటీం అని వెల్లడించారు. అసలు 2,3 సీట్లు కూడా రాకుండా రానీ బిజెపి బిసి ముఖ్యమంత్రిని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని తలసాని పేర్కొన్నారు.

# జానారెడ్డి ఇంటిలో ఐటి సోదాలు

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సోదాలతో బెదరింపులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** జానారెడ్డి నివాసంలో శుక్రవారం ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. జానారెడ్డి తనయుడు రఘు వీరారెడ్డి వ్యాపార లావాదేవిలపై ఐటి అధికారులు తనిఖీలు చేశారు. విస్పర్ వ్యాలీ విల్లాలో రఘు వీరారెడ్డి నివాసం ఉంటున్నారు. ఉదయమే ఐటి అధికారులు కేంద్ర సాయుదబలగాలలో అక్కడికి చేరుకొన్నారు. జానారెడ్డి ఆయన కుమారుడి నివవాసం ఏరియాలో పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నేతలు ఇళ్ళలో నిన్న ఉదయం నుంచి సోదాలు చేస్తున్నారు.

18 చోట్ల ఆదాయపన్ను అధికారులు సోదాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఐటి దాడులు చేస్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీని అడ్డుకోవడానికి బెదిరించడానికి ఈ దాడుల అర్థం అని ఆయన భాష్యం చెప్పారు. కాంగ్రెస్‌ను బదనాం చేయాలని దీని ఉద్దేశం అని అన్నారు. దర్మబద్దంగా చట్టబద్దంగా వ్యవహరిస్తున్నామని జానారెడ్డి అన్నారు.



ఘనంగా నిర్వహించిన రాజశ్యామల యాగంలో పూర్ణాహుతి దృశ్యం

# రాజశ్యామల యాగం పూర్తి

### ఘనగా సాగిన పూర్ణాహుతి
### పాల్గొన్న సిఎం కెసిఆర్ దంపతులు
### తెలంగాణకు మంచి జరగాలని కోరుకున్నామన్న స్వరూపానందేంద్రస్వామి

**మర్కుక్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం ముగిసింది. వైదిక నియమాలను అనుసరిస్తూ మూడు రోజులపాటు యాగాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం మహా పూర్ణాహుతితో యాగ క్రతువు పూర్తయ్యింది. తెలంగాణ ప్రజలందరినీ రాజశ్యామల అమ్మవారు అనుగ్రహించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ యాగాన్ని నిర్వహించారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు కెసిఆర్ అని ప్రశంసించారు. సశాస్త్రీయంగా యాగాన్ని పూర్తి చేశామని స్పష్టం చేశారు. ఈ యాగంతో తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అవుతుందని చెప్పారు. మహా పూర్ణాహుతి అనంతరం యాగంలో మంత్రించిన జలాలను కెసిఆర్ దంపతులపై చల్లారు. యాగ భస్మాన్ని కెసిఆర్ నుదుట దిద్దారు.

**వేదోక్తంగా మహా పూర్ణాహుతి**

యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శుక్రవారం నర్తనకాళి అలంకరణలో దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచే రాజశ్యామల, సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్రాల హవనం ప్రారంభమైంది. పూర్ణాహుతి ముహూర్తసమయానికి నిర్దిష్ట సంఖ్యలో హవనాలను పూర్తి చేశారు. మహా పూర్ణాహుతిలో కెసిఆర్ దంపతులతోపాటు బంధు మిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు. పూర్ణాహుతిలో వినియోగించే పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సమక్షంలో కెసిఆర్ దంపతులు పూజలు చేశారు. అష్టదిక్పాలకులకు ఆర్ఘ్యం సమర్పించారు. అనంతరం పూర్ణాహుతి జరిపారు. కెసిఆర్ దంపతులు ధరించిన కంకణాలను విసర్జించడం ద్వారా యాగం పూర్తయ్యింది. అనంతరం స్వరూపానందేంద్ర స్వామికి పాదపూజ చేసి కెసిఆర్ పుష్పాభిషేకంతో గురు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శూలినీ దుర్గ కవచంతో అభిమంత్రించిన రక్షను స్వరూపానందేంద్రస్వామి కెసిఆర్‌కు కట్టారు. అలాగే విశాఖ శ్రీ శారదాపీఠం నుండి ప్రత్యేకంగా రప్పించిన రాజశ్యామల అమ్మవారి శేషవస్త్రాలను స్వరూపానందేంద్రస్వామి కెసిఆర్ దంపతులకు అందించారు. శుభానికి సూచికగా పండితులంతా పసుపు వస్త్రాలను ధరించి యాగానికి హాజరయ్యారు.

# కాళేశ్వరంపై సిబిఐతో విచారణ జరిపించాలి

- 3 ప్రాజెక్టులను మరమ్మతు చేయించాలి
- రాష్ట్రపతికి లేఖ రాసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణంలో జరిగిన అక్రమాలను సిబిఐతో విచారణ జరుపాలని భారత రాష్ట్రపతికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి కుంగుబాటు అన్నారం బుంగ పడటం అంశాలను తెలంగాణ కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. కాళేశ్వరంలోని మూడు ప్రాజెక్టుల రిపేర్ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టాలని కోరారు. కేంద్రహోం శాఖ భద్రతపై దృష్టిసారించాలి. ప్రజలను అప్రమత్తం చేయాలని కాంగ్రెస్ కోరింది, ప్రజల భద్రతకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

ఏఐసిసి మెంబర్ ఎన్నికల సమన్వయ సంఘం కోఆర్డినేటర్ జి.నిరంజన్ ఫిర్యాదు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టుఏడవ నెంబర్ బ్లాక్‌లో 20నెంబర్ పిల్లరు ఏడు అడుగులు కుంగిపోయిన విషయం ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పునాదుల నుంచి తీసివేసి కొత్తది కట్టాలని నేషన్‌ల్ డ్యాం సేఫ్టీ అధికారులు కూడా నివేదించిన నివేదిక కూడా ఆయన ఉదహరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో పరిధిలోని సరస్వతి బ్యారేజికి కూడా బుంగపడిన విషయం ఆయన రాష్ట్రపతికి తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరుపాలని ఆయన కోరారు. ప్రజల ఆర్థిక జీవితంపై కూడా ఈ ప్రాజెక్టు ప్రభావం చూపుతుందని నిరంజన్ తెలిపారు. ప్రాజెక్టు అక్రమాలు బయటకు రావాలంటే సిబిఐతో దర్యాప్తు ద్వారానే తెలుస్తుందని ద్రౌపదిముర్ముకు ఆయన లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి, చిత్రంలో టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ బిఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్లో మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని.. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ నాడు రూ.400 ఉన్న వంటగ్యాస్ సిలిండర్.. నేడు రూ. 1200కు చేరిందని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సిలిండర్ను రూ.500కు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. అలాగే మహిళలు ఒక్క రూపాయి కూడా చెల్లించ కుండా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పి స్తుందని, ప్రతీ నెల రూ.2,500 ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. గతంలో 200 ఉన్న పింఛన్లు క్రమంగా రూ.4వేలు పెంచిందని, దానిని రూ.5వేలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. గతంలో కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన పింఛన్లు తప్ప బీఆర్ఎస్ కొత్తగా ఇచ్చిన పింఛన్లు ఏమి లేవని అన్నారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు అందజేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి తీరుతామని చెప్పారు. ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో అనేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోక సమస్యలతో అల్లాడుతున్నాయని, గతంలో ఇక్కడి గ్రామాలకు కేంద్ర పురస్కారాలు అందాయని గుర్తు చేశారు. నేడు అదే గ్రామాలలో మౌలిక వసతులైన నీళ్లు, రోడ్లు, డ్రైనేజీ లేవని ఆరోపించారు. నాడు ఇంది రమ్మ పథకం కింద ఇచ్చిన ఇండ్లే తప్పు.. నేడు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచిన దాఖలా లు లేవని ఆరోపించారు. నీళ్లు, నిధులు, ఉద్యో గాల కోసం పోరాడిన తెలంగాణ.. కేసీఆర్ కుటుంబ పాలనలో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని, అత్యధిక మెజార్టీ అందిస్తారని ఆశిస్తున్నారన్నారు. ఇక్కడ ప్రజలతో తనకు అనేక సత్సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకుపోవడానికి హస్తం గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీ అందించి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ మామ, మల్‌రెడ్డి రాంరెడ్డి, కొత్తకుర్మా శివకుమార్, కాకుమాను సునీల్, బుర్ర శేఖర్‌గౌడ్, చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి, కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్, ఐలయ్య, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, సామా భీమిరెడ్డి, చిలుక మధుసూదన్‌రెడ్డి, కోదండరెడ్డి, లక్ష్మీపతిగౌడ్, రవీందర్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
**भारत डायनामिक्स लिमिटेड**
**सीआईएन नंबर / CIN No:** L24292TG1970G01001353
(भारत सरकार का एक उद्यम, रक्षा मंत्रालय) (రక్షణ మంత్రిత్వశాఖ యొక్క భారత ప్రభుత్వ సంస్థ)
**पंजीकृत कार्यालय:** कंचनबाग, हैदराबाद - 500058 **నమోదిత కార్యాలయం :** కంచన్‌బాగ్, హైదరాబాద్: 500058
**कॉर्पोरेट कार्यालय:** प्लॉट नं. 38-39, टीएसएफसी बिल्डिंग, (आईसीआईसीआई टावर्स के पास) वित्तीय जिला, गच्चीबौली, हैदराबाद - 500032
తెలంగాణ भारत **కార్పోరేట్ కార్యాలయం :** ప్లాట్ నెం. 38-39, TSFC బిల్డింగ్, (ICICI టవర్‌ల దగ్గర) ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500032 తెలంగాణ ఇండియా **ई-मेल/ఇ-మెయిల్:** investors@bdi-india.in **वेबसाइट/ వెబ్‌సైట్ :** www.bdl-india.in

भारत डायनामिक्स लिमिटेड
BHARAT DYNAMICS LIMITED

**30వ సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర కాలానికి ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల స్టాండ్ ఎలోన్ యొక్క సంగ్రహం**

(రూ.లక్షలలో)

| క్ర. సం. | ముఖ్య వివరాలు | త్రైమాసిక ముగింపు 30.09.2023 (ఆడిట్‌కానివి) | 30.06.2023 (ఆడిట్‌కానివి) | 30.09.2022 (ఆడిట్‌కానివి) | అర్ధ సంవత్సర ముగింపు 30.09.2023 (ఆడిట్‌కానివి) | 30.09.2022 (ఆడిట్‌కానివి) | వార్షిక ముగింపు కొరకు 31.03.2023 (ఆడిట్‌అయినవి) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం రాబడి | 61581.28 | 29772.09 | 53478.46 | 91353.37 | 122958.40 | 248939.25 |
| 2 | ఆ కాలానికి నికర లాభం/(నష్టం)(పన్ను మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు ఎదుటగా) | 19411.77 | 5714.11 | 11672.76 | 25125.88 | 17006.52 | 48180.35 |
| 3 | ఆ కాలానికి నికర లాభం/ (నష్టం/(పన్ను ముందు మినహాయింపు తర్వాత మరియు /లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 19411.77 | 5714.11 | 11672.76 | 25125.88 | 17006.52 | 48180.35 |
| 4 | నికర లాభం/ (నష్టం) పన్ను తర్వాత కాలం కొరకు (మినహాయింపు తర్వాత మరియు/లేదా అసాధారణ ఐటమ్‌లు) | 14709.33 | 4181.69 | 7581.50 | 18891.02 | 11567.26 | 35217.49 |
| 5 | ఆ కాలానికి మొత్తం సమగ్రమైన రాబడి (లాభం/నష్టం ఇమిడి ఉన్నది) ఆ కాలానికి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర రాబడి (పన్ను తర్వాత) | 14593.75 | 3797.80 | 7261.56 | 18391.55 | 11564.91 | 35397.24 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్క షేర్‌కు రూ.10/- యొక్క ఫేస్ వేల్యూ) | 18328.12 | 18328.12 | 18328.12 | 18328.12 | 18328.12 | 18328.12 |
| 7 | గత సంవత్సరం యొక్క ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ. | | | | | | 302821.65 |
| 8 | ఒక్కొక్క షేర్ ఆర్జనలు (ఒక్కొక్కటి-రూ.10/-యాన్యువలైజ్డ్ కానివి) కొనసాగుతున్న మరియు నిలిపి వేయబడిన ఆపరేషన్‌ల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూ.లలో) | 8.03 | 2.28 | 4.14 | 10.31 | 6.31 | 19.22 |

గమనికలు:
1. రక్షణ ఉత్పత్తిలో నియమించబడిన కంపెనీని, కార్పొరేట్ వ్యవహార మంత్రిత్వ శాఖ (MCA) సెగ్మెంట్ రిపోర్టింగ్ యొక్క ఆవశ్యకత నుండి మినహాయించింది.
2. కంపెనీకి అనుబంధ సంస్థలు/సంఘాలు/ఉమ్మడి వ్యాపారాలు లేవు.
3. 28 సెప్టెంబర్ 2023న నిర్వహించబడిన వార్షిక సాధారణ సమావేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఒక్కొక్క ఈక్విటీషేర్‌కు రూ.1.20 ఫైనల్ డివిడెండ్, షేర్ హోల్డర్‌లచే ఆమోదింపబడినది
4. 03 నవంబర్ 2023న నిర్వహించబడిన సమావేశంలో, ఆర్థిక ఫలితాల యొక్క పైన పేర్కొనబడిన స్టేట్‌మెంట్, ఆడిట్ కమిటీచే రివ్యూ చేయబడి మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌ల ఆమోదం పొందింది.
5. పైన పేర్కొనబడిన ఆర్థిక ఫలితాలు, కంపెనీల చట్టం 2013 అందులోని సంబంధిత నిబంధనలతో చదువబడే విధంగా మరియు SEBI (LODR) నిబంధనలు 2015 మరియు దాని సవరణలు, దాని యొక్క నిబంధన 33 యొక్క దాని నియమ నిబంధనలను అనుసరించి 133 సెక్షన్ క్రింద నిర్దేశించబడిన Ind AS ప్రకారం తయారుచేయబడినవి.
6. ప్రస్తుత కాలపు సంఖ్యలతో సరిపోల్చుకోవడానికి వీలుగా గత కాలపు సంఖ్యలు ఎక్కడ అవసరమైతే అక్కడ రీగ్రూప్‌లు మరియు రీక్లాసిఫైడ్ చేయబడినవి.
7. సెబి SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలైన ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క వివరమైన ఫార్మేట్ యొక్క సంగ్రహం పైన పేర్కొనబడింది. 30 సెప్టెంబరు 2023తో ముగిసే త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్, సంగ్రహం పైన పేర్కొనబడింది. 30 సెప్టెంబరు 2023తో ముగిసే త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి ఫార్మేట్, స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com పైన మరియు www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ https://bdl-india.in వద్ద కూడ అందుబాటులో ఉన్నాయి.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ తరపున
సం/-
CMDE ఎ.మాధవరావు (రిటైర్డ్.)
ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
(DIN : 09808949)

ప్రదేశం : విశాఖపట్నం
తేదీ : 03 నవంబరు 2023


వార్త

మార్పు అనివార్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మార్పు స్థిరాంశం.

-బెంజమిన్ డిజ్రాయిలి

# వణికిస్తున్న విషజ్వరాలు!

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం, లక్ష్యంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఎన్నేళ్లు దాటిపోయినా కను చూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్య తరగతి పెట్టే ఖర్చులో దాదాపు 70శాతంపైగా మందుల కొనుగోలుకే ఖర్చు చేస్తున్నారు. మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనం అంచుకునకు తీసుకుపోతున్నాయి.దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదైఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఇలా నకిలీ మందులు వాడడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్ నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయివరకు ఆరోగ్య ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ, మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్యఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో గత నెల రోజులుగా విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభైకోట్ల మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారని అందులో నలభైవేల మందికిపైగా అసువులు కోల్పోతున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. భారత్‌లో అధికారిక లెక్కల ప్రకారం ఈ యేడాది గత నెలవరకు దాదాపు 94వేల కేసులు నమోదయ్యాయి. తొంభై మందికిపైగా మరణించారు. రాష్ట్రాల వారీగా చూస్తే కేరళలో అత్యధిక కేసులు నమోదుకాగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వేలాది కేసులు నమోదయ్యాయి. గత యేడాది దేశవ్యాప్తంగా రెండులక్షల ముప్పైవేల కేసులు నమోదుకాగా మూడువందల మందికిపైగా మృత్యువాతపడ్డారు. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి సకాలంలో గుర్తించలేకపోతున్నారు. వ్యాధి ముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ఇక వైద్యం విషయంలో కూడా ఒక స్పష్టత లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు ఖచ్చితమైన ఔషధం,టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక వ్యాధితోపాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యాలాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనే చెప్పొచ్చు.దారిద్య్రరేఖకు దిగువనున్న బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం అందుబాటులోలేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత లేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంత కంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభైఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8 శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగు చూసింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం యునాని, సిద్ధ, యోగ విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగినవారు ముప్పై ఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టరు ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపదహారువేల మందికి డెబ్బైనాలుగు మంది డాక్టర్లు ఉన్నారు. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులు ఎదుర్కోబోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.



మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.

బెంజమిన్ ఫ్రాంక్లిన్



ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.

డేనియల్

# విశ్వసనీయత లోపమే పార్టీలకు శాపం?

**కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో, గుర్తుతో పోటీచేసి ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాత్రికిరాత్రే పార్టీ మార్చి అధికార పార్టీలోకి అడుగులీడుతున్న సంప్రదాయం కాంగ్రెస్‌లో పెరిగిపోయింది. అందుకే ప్రజల్లో కూడా మనం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వారు మళ్లీ అధికారం కోసమో, లేక మరే ఇతర కారణాలతో పార్టీ మారిపోతారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. వారు పార్టీ మార్చే అవకాశం ఇచ్చేకంటే అదేదో అధికార పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే సరిపోతుంది కదా అనే భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. దీనికి తగినట్టు కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి, వారు ప్రవర్తిస్తున్న తీరు కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన కలిగిస్తున్నది.**

దామెర్ల సాయిబాబ

ఎవరికి కాలం ఒకే విధంగా ఉండదు. కాలం కలిసి వచ్చినప్పుడు పరిస్థితులు వాటంతట అవే అనుకోకుండా ఎలా తోసుకు వస్తాయో, కలిసి రానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. 'కలిమి నిలువదు లేమి నిలువదు కలకాలం ఒక్క రీతి గడవదు, నవ్విన కళ్లే చెమ్మగిల్లవా,వాడిన బతుకే పచ్చగిల్లదా...' అంటూ ప్రముఖ కవి డాక్టర్ భుజంగరాయ శర్మ ఓ గీతం రాశారు. గత నాలుగైదు దశాబ్దాల క్రితం నుంచి ఎన్నో ఎన్నికలు చూశాం. ఒకనాడు ఒక వెలుగు వెలిగి మరుసటి ఎన్నికల నాటికే రాజకీయ జీవితం పరిసమాప్తం చేసుకున్నవారిని చూశాం. మరికొందరి జీవితాలపై కొన్ని ఎన్నికలతో చీకటి మబ్బులు కమ్మినా మొక్కవోని ధైర్యంతో పోరాడి వెలుగులోకి వచ్చిన వారిని కూడా చూశాం, చూస్తున్నాం. కొందరు కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్పే అన్నట్లుగా ఆనందోత్సవాలతో ఊగిసలాడడం, కలిసిరానప్పుడు పరనిందలు, నిర్వేదవిషాదంతో మునిగి తేలుతుంటారు. ఇది మానవనైజమే కావొచ్చు. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది విస్మరించలేం. అయితే కలిసిరాని కాలంలో ప్రయత్నాల్లో అన్ని తప్పటడుగులే పడుతుంటాయనేది వేదాంతుల వాదన. 'ఓటమి అనేది కృంగిపోవాల్సిందికాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికి వచ్చే నిచ్చెన అది' అని పెద్దలు ఏనాడో అన్నారు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలు అవి. గతంలో ఎందరో ఎన్నోసార్లు పరాజయంపాలై అందులో నుంచి పాఠాలు నేర్చుకొని తిరిగి నూతనోత్సాహంతో ఎన్నికల కదనరంగంలోకి దూకి లక్ష్యాన్ని సాధించిన వారెందరో ఉన్నారు.అయితే పరాజయంపాలుకావడానికి కారకులు, కారణాలు, తప్పిదాలు, పొరపాట్లు కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో అవి దొర్లకుండా చర్యలుచేపట్టి ముందుకు అడుగులు వేసిన నాడే అది నిచ్చెనలా పనికిచేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండుసార్లు అవమానకర పరాజయాల తర్వాత కాంగ్రెస్‌పార్టీ ఈసారి పటిష్టమైన ప్రణాళికతో, వ్యూహాలతో అడుగులు వేస్తున్నది. అయితే గత అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం పాలుకావడానికి కారణాలేమిటి? కారకులు ఎవరు? ఎక్కడ పొరపాట్లు జరిగాయి? తదితర అంశాలపై లోతుగా అధ్యయనం చేసినట్లు కన్పించడం లేదు. ఎన్నో సమీక్షలు, సమావేశాలు చేశారు. ఒకనాడు కాంగ్రెస్‌పార్టీకి బ్రహ్మరథం పట్టిన తెలంగాణరాష్ట్ర ప్రజలు ఎందుకు వరుసగా రెండుసార్లు తిరస్కరించారు? పార్టీపరంగా జరుగుతున్న లోపాలు ఏమిటి? గ్రూపుల వల్ల జరిగిన నష్టమెంత? ఏయే నాయకుడు పార్టీకి ద్రోహం చేశాడు?తదితర అంశాలకు జోలికి వెళ్లినట్లు కన్పించడం లేదు. రాష్ట్రంలోని వివిధవర్గాలను ఆకర్షించేందుకు కనీవినీ ఎరుగని రీతిలో బిఆర్‌ఎస్ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక పథకాలు ప్రకటించారు. అందులో నిరుపేద, పేద, ముఖ్యంగా రైతులు,వృద్ధులకు చేయూతనిచ్చేందుకు వృద్ధాప్య పెన్షన్, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలతోపాటు ఉచిత నాణ్యమైన కరెంటు ఏకంగా 24 గంటలు నిరంతరాయంగా అందివ్వాలి అనే కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.పేదల అవసరాలను అన్ని తీర్చేందుకు నడుం కట్టినట్లుగా ఉపన్యాసాలతో వాయుమార్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. చేసినవి, చేయబోయేవి చెబుతూ ఇంటికెళ్లి బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా కెసిఆర్ తనదైనశైలిలో ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆయన చెప్పిన పథకాలు కొన్ని అసంపూర్తిగా ఉన్నా మరికొన్ని కళ్లముందు కన్పిస్తున్నాయి. బిజెపి పార్టీకి సంబంధించినంత వరకు అభ్యర్థుల ఎంపికలోనే ఇంకా మునిగితేలుతున్నారు. గురువారం మూడోజాబితాతో కలిపి 88 మంది అభ్యర్థులను ప్రకటించారు. ప్రేరణ ఎవరో, కారకులు ఎవరో కానీ రాష్ట్రంలో బిజెపి కేడర్‌లోనూ, ప్రజల్లోనూ కొంతమేరకు నూతనోత్సాహాన్ని నింపి సమస్యలతో మమేకమై పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా ఒకగుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నంలో మునిగి తేలుతున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఆకస్మికంగా పక్కకు తప్పించడంతో కేడర్‌లో నిరుత్సాహం ఏర్పడింది. దాన్ని పూడ్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకావడం లేదు.వ్యూహాత్మకపొరపాటుగనే కొందరు రాజకీయపరిశీలు అభిప్రాయపడుతుంటే ఇందులో పరమార్థం

ఒక్క మాట

అంతర్గత లక్ష్యం వేరే ఉన్నదనేది మరికొందరి వాదన. ప్రధానమంత్రితోసహా కేంద్రహోంమంత్రి మరెందరో కేంద్ర మంత్రులు పర్యటనల మీద పర్యటనలు చేస్తున్నా ఆశించినస్థాయిలో ప్రజల్లో స్పందన కన్పించడం లేదు. మళ్లీ ప్రధానమంత్రితో సహ పలువురు కేంద్రపెద్దలు ప్రచారంలో పాల్గొనబోతున్నారు. అయితే అధికారంలోకివస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని ఆపార్టీ ప్రకటించడం వెనుకబడిన వర్గాల్లోఆలోచింప చేస్తున్నది. ఇక కాంగ్రెస్ పార్టీకి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతోపాటు ఆరు పథకాలను ప్రకటిం చారు.ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తామని హామీలిస్తున్నారు. కాంగ్రెస్‌పట్ల ఈసారి మౌత్ పబ్లిసిటీ బాగా ఉన్నా కాంగ్రెస్‌లోని స్థానిక నాయకుల పట్ల ఇంకా ప్రజలకు అంత విశ్వాసం ఏర్పడలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారనే ప్రశ్న ఉదయిస్తున్నది. దానికి సంతృప్తికరమైన సమాధానం చెప్ప లేకపోతున్నారు. అన్నింటికంటే నమ్మకం అనేది ఎంతో ముఖ్యం. అది లోపించిననాడు ఎన్ని మాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా నిరుపయోగం అనే విషయం ఈ ఎన్నికల్లో మరోసారి రుజువైంది. విశ్వసనీయత అనేది ఒక సంఘటనతోనో, ఒక్కరోజులోనో ఏర్పడేది కాదు. ఎంతోకాలంగా నిశితంగా పరిశీలించి ప్రవర్తన, చెప్పే మాటలు, చేసే పనులు అన్నింటిని బేరీజు వేసుకున్న తర్వాతనే ఒక వ్యక్తిపై అభిప్రాయం ఏర్పడు తుంది. నమ్మకం, విశ్వసనీయత ఏర్పర్చుకోవడం ఎంత కష్టమో అది పోగొట్టుకోవడం అంత సులభం. అందుకే తమ పార్టీ ప్రకటించిన పథకాలు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని రాష్ట్రాని కి పిలిపించి ఆమెతోనే చెప్పించారు. తెలంగాణ ఇచ్చిన నేతగా ఇప్పటికీ కొన్ని వర్గాల్లో ఆమెపట్ల కృతజ్ఞత ఉన్నది. వాస్తవానికి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో ఆమెకృషి విస్మరించలేనిది. అందుకే ఆమె నోటి నుండే ఈ పథకాలు ప్రకటింపచేశారు. ప్రజల్లో కూడా ఆలోచన మొదలైంది.ఎన్నికల లోగా మరొకసారి ఆమెను ప్రచారంకు తీసుకరావాలనే ప్రయత్నంలో రాష్ట్ర కాంగ్రెసు పెద్దలు ఉన్నారు.ఆమె నోటి నుండి వెలువడితేనే ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందనేది నేతల ప్రగాఢ నమ్మకం. విశ్వసనీయత లేకపోతే సాక్షాత్తు భగవంతుడే దిగివచ్చినా నమ్మరనే చెప్పడానికి ఎన్నో పౌరాణిక ఉదంతాలు న్నాయి. వ్యాసభారతంలో సాక్ష్యాత్తు శ్రీకృష్ణ భగవానుడే ఈ విషయాన్ని లోకానికి చాటిచెప్పారు. పాండవులు విజయంసాధించిన తర్వాత వారికి రాజనీతి బోధించడం శ్రీకృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యుడిని కోరుతాడు.అవసానదశలో ఉన్నతాను ఎలా చెప్పగలను, తనకేమీ గుర్తురావడం లేదని, అయినా మాట్లాడే శక్తి లేదని తన అనాసక్తిని వ్యక్తంచేశాడు. జ్ఞాపకశక్తితోపాటు సంపూర్ణ ఆరోగ్యం అన్నీ ఇస్తాను చెప్పండి అని కృష్ణుడు కోరగా అవన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించడం కన్నా మీరే చెప్పవచ్చు కదా అని భీష్మాచార్యుడు బదులిచ్చారు. కౌరవుల,పాండవుల పోరు జరుగుతున్నప్పుడు యుద్ధభూమిలోని అర్జునుడికి భగవద్గీత బోధించాను. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మీ జీవితానుభవంతో రాజనీతిని వడబోసి చెబితే అదివారికి ఉపయోగపడుతుంది. భావి తరాల కోసం నిలిచిపోతుందని కృష్ణుడు భీష్ముడి ఔన్నత్యాన్ని చెప్పకనే చెప్పాడు. ఇచ్చిన మాట కోసం రాజ్యాన్ని త్యజించడమే కాదు. ఆజన్మాంతం బ్రహ్మచారిగా,ఆదర్శజీవితం గడిపిన భీష్ము డిపైన పాండవులకే కాదు ఆనాటి ప్రజలకు కూడా అపార నమ్మ కం, విశ్వాసం ఉన్న కారణంగానే ఆయనతో కృష్ణుడు రాజనీతి చెప్పించాడు. ఇది విశ్వసనీయతకున్న ఉదాత్తత. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో విశ్వసనీయత లోపించిన విషయం తెలియంది కాదు. కాంగ్రెస్ పార్టీ గుర్తుతో పోటీచేసి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు చెప్పి ఎన్నికలైన తర్వాత రాత్రికిరాత్రే పార్టీమార్చి అధి కార పార్టీలోకి అడుగులీడుతున్న సంప్రదాయం కాంగ్రెస్‌లో పేరుకుపోయింది. ప్రజల్లోకూడా మనం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వారు మళ్లీ అధికారం కోసమో, లేకమరే ఇతర ప్రలోభాలకో ఆశపడి పార్టీ మారి పోతారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. అందుకే వారికి పార్టీ మార్చే అవకాశం ఇచ్చేకంటే అదేదో అధికార పార్టీ అభ్యర్థు లకు అవకాశం ఇస్తే సరిపోతుంది కదా అనే భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. దీనికి తగినట్టు కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి, వారు ప్రవర్తిస్తున్న తీరు లోపాయికార ఒప్పందాలపై జరుగుతున్న ప్రచారంకాంగ్రెసు అభిమానుల్లో ఆవేదన అనుమానాలు కలిగిస్తున్నాయి. ఒక్కమాట కాంగ్రెస్ నేటికీ సజీవంగా ఉందంటే స్వాతంత్య్రసమరంలో పెద్దలు చేసిన త్యాగమే. ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కర ణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్ని వర్గాల మనసుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ వర్గాలు కూడా కొందరి నాయ కుల చేష్టలతో క్రమేపీ దూరమవుతున్నాయి.కాంగ్రెసు పార్టీ ఒక్కటే కాదు మిగిలిన పార్టీల పెద్దలు కూడా మనసు పెట్టి ఆలోచించాలి. ప్రజాభిమానం, విశ్వాసం అనేది చాలా సున్నితమైనవి. ఒకసారి విశ్వాసం సన్నగిల్లిడం ఆరంభమైతే ఎంతటి దుర్భేద్యమైన కోటలైనా బీటలు బారక తప్పదు. ●

# ఉచిత హామీలకంటే ఉపాధి మేలు!

అంజద్ మీయా

అవును తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతాయి. మా నీళ్లు, మా నిధులు మా నియామకాలు మాకు వస్తాయని గల్లీ నుండి ఢిల్లీ దాకా నాటి నాయకులు నుండి నేటి యువకుల దాకా ఢిల్లీ గుండెల్లో రైళ్లను పరిగెత్తించి, దాదాపు 1200 మంది యువకుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ. కానీ ఏం జరుగుతోంది. నేడు దేశంలో తెలంగాణ రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందని, సగర్వంగా ప్రకటించుకునే నాయకులకు ఇటీవల విడుదలైన నివేదికల ఆధారంగా తెలంగాణలో నిరుద్యోగ రేటులోనూ అగ్రస్థానంగా ఉందన్న విషయం బోధపడటం లేదా అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నేడు రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్యల్లో నిరుద్యోగ సమస్య అతికీలకమైంది. అలాంటి సమస్యను పెడదారిపట్టిస్తూ, ప్రస్తుత ఎన్నికల తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికై ప్రకటించే తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ అంశాన్ని గుర్తించకపోవడం దారుణం. ఎంతసేపు వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్,ఆసరా పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ అంటూ ఒకవైపు కులాల పేరుతో దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు అంటూ మరోవైపు ఒకరిని మించి ఒకరు హామీలిస్తున్నారే కానీ మరి ఈ రాష్ట్ర భవిష్యత్తుకు వెన్నెముక అయినటువంటి యువకుల ప్రస్తావనేది? గత యేడాది అసెంబ్లీ సాక్షిగా అతి త్వరలో 86వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి అందుకు అనుగుణంగా నామమాత్రంగా వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశారు. కానీ అందులో ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ సమర్థవంతంగా విజయవంతంగా నిర్వహించిన దాఖలాలు లేవు.ఇవే కాదు గత దశాబ్దకాలంగా 200 పై చిలుకు నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ లీకేజీల పేరుతో, వాయిదాల పేరుతో ఇలా ఏదో ఒక



కారణంగా విడుదల చేసిన అన్ని నోటిఫికేషన్లు కోర్టులలో పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం కావాలనే నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు గతంలో ఇదే అసెంబ్లీ సాక్షిగా బడ్జెట్ సమావేశంలో రాష్ట్రముఖ్యమంత్రి వచ్చే యేడాది నుంచి రాష్ట్రంలోని ప్రతి అర్హత కలిగిన నిరుద్యోగికి నిరుద్యోగ భృతిని కల్పిస్తామని ప్రకటించారు.కానీ నేటికీ ఆ మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయి.అప్పుల ఊబిలో చిక్కుకొని తలమునకలవుతున్న పక్క రాష్ట్రం ఓవైపు రాష్ట్రరాజధాని నిర్మాణం కోసం మరోవైపు పాలనాపరంగా నిధుల కొరతతో సతమతమవుతున్నా విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యదీవెన, నిరుద్యోగ భృతి, ఆంగ్ల విద్య, ఉపాధికల్పన కేంద్రాలను ఏర్పాటుచేస్తూ యువత అభివృద్ధికి కృషి చేస్తున్నాయి. కానీ మిగులు నిధులతో ఉన్న తెలంగాణలో మాత్రం యువతకు సరైనఅవకాశాలు లభించక ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం మాత్రం మొక్కుబడి పేరుతో పండుగల పేరుతో ఇనాముల పేరుతో,నజరానాల పేరుతో కోట్లాను కోట్లరూపాయలు ప్రజాధనాన్ని వృధ చేయడం ఘోరం. ఉద్యోగం వస్తే మా బతుకులు బాగుపడతాయని అనేక మంది నిరుద్యోగులు ఏళ్లకుయేళ్లు కన్నతల్లిదండ్రులని పుట్టిన నేలను వదిలేసి ఉన్న కాసింత పొలాలను అమ్ముకొని కోటిఆశలతో ఈ విశ్వనగరానికి వచ్చి బతుకు జీవుడా అంటూ తిండితినో తినకనో రాత్రనకా పగలనకా ఉద్యోగాలకై సన్నద్ధమవుతుంటే నోటిఫికేషన్ రాక వచ్చినా వాయిదా పడుతూ లేదా రద్దవుతూ, పరీక్ష ఫలితాలు విడుదలవ్వక సతమతమవుతూ ఇటు నచ్చని ఉద్యోగం చేయలేక అనేక మంది యువకులు మానసిక క్షోభను అనుభవిస్తూ ఆత్మహత్యే శరణ్యమనుకుంటున్నారు.ఈ తప్పు ఎవరిది?ఎంచుకున్న ప్రభుత్వానిదా లేదా వ్యవస్థదా? వీటికోసమా కొట్లాడి తెలంగాణ సాధించుకున్నది.ఇప్పటికైనా సమాజంలోని రాజకీయ పార్టీలు మేల్కొనిజరగబోయే ఎన్నికల్లోప్రజలను సోమరులుగామార్చే ఉచిత హామీ పథకాల కంటేస్వయం కృషితో ఎదిగే పథకాలకు అలాగే విద్య,వైద్యరంగాలకు పెద్దపీటవేస్తూ తెలంగాణశ్రేయస్సు కోసం పాటుపడాలి.ఎందుకంటే ఉచితపథకాలు ప్రస్తు తానికి రాజకీయంగా లబ్ధిచేకూర్చినా భవిష్యత్తు చాలాప్రమాదకరం. ●

# మౌలిక సదుపాయాలలో తెలంగాణ ముందంజ

మోటె చిరంజీవి

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం రాకముందు ఎలా ఉండే, ఇప్పుడు ఎలా ఉంది. తెలంగాణలో తొమ్మిది ఏళ్ల క్రితం ఉన్న కష్టాలేవి ఇప్పుడు లేవు. పల్లెల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయి. గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. అదే విధంగా 2.5 కోట్ల రాష్ట్ర గ్రామీణ జనాభా కోసం తొమ్మిదేళ్లలో వెచ్చించింది రూ.8.41 కోట్లు. అంటే ప్రతి పౌరుడి కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం రూ. 3,36,000. ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. కాళేశ్వరం జలాలతో పోటీ పడ్డట్టే గత తొమ్మిదేళ్లలో తెలంగాణ పల్లెల్లో నిధుల ప్రవాహం జరుగుతుంది. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కెసిఆర్ ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నది. కల్యాణలక్ష్మి నుంచి పింఛన్ల వరకు అందిస్తుంది. అనేక కార్యక్రమాలు పేదల బతుకులలో వెలుగులు నింపాయి. వారికి కొండంత భరోసాను, ఆర్థిక అవసరాలు కల్పించాయి. జీవన స్థితిగతుల్ని మార్చడం ద్వారా ఆర్థిక శక్తిని పెంచాయి. తద్వారా సమాజ పురోగతికి కారణమయ్యాయి. అందుకు తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజల జీవన స్థితిగతుల్లో వచ్చిన మార్పే ఒక ఉదాహరణ. రాష్ట్ర ఆవిర్భావంతో స్వపరిపాలన సాధ్యంకాగా, సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం కొత్త పుంతలు తొక్కుతుంది. ప్రగతి పదం వైపు నడుస్తుంది. సుదీర్ఘ మథనం తర్వాత అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల ఆర్థికస్థితిని మెరుగుపరిచి దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయి. ఒకప్పుడు బుక్కెడు బువ్వ కోసం ఏడ్చిన పల్లెలు నేడు 10 మందికి బువ్వ పెట్టే స్థాయికి ఎదిగాయి. స్వరాష్ట్రం రాకముందు తెలంగాణ భూములకు ధర తక్కువగా ఉంది. నేడు వ్యవసాయ భూముల ధరలు భారీగా పెరిగాయి. రాష్ట్రంలో 9 ఏళ్లలో ప్రజల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 4,46,276 కోట్లు జమ అయింది.మరో 3,94,803 కోట్లు వివిధ అభివృద్ధి మౌలిక సదుపాయాల పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు చేశారు. మొత్తంగా రూ. 8,41,079 ఒట్లను ప్రభుత్వం ఖర్చుచేసింది. వీటితోపాటు ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలను నేరుగా జమ చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తుంది. కావలసినంత సాగునీరు అందించడం చేస్తుంది. అవసరమైన పెట్టుబడిని అందిస్తూ పంటలను ప్రభుత్వమే కొంటున్నది. 2014-15లో కేపిటల్ వ్యయం కేవలం రూ. 11,583 కోట్లు ఉండగా, 2021-22తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి అది రూ. 61,343 కోట్లకు చేరింది. అంటే ఐదు రెట్లకుపైనే వృద్ధి నమోదయింది.ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నీతి ఆయోగ్ స్పష్టం చేస్తున్న గణాంకాలు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రోడ్లు,విద్యుత్, నీటిపారుదల ప్రాజెక్టులు, తదితర పథకాలకు 87 శాతం క్యాపిటల్ వ్యయాన్ని అదనంగా నిధులను ఖర్చు చేసిందని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం గ్రామాల ప్రజలకు నేరుగా నిధుల్ని అందిస్తుండడంతో ప్రజల ఆర్థిక స్థితి మెరుగైంది. ప్రజల కొనుగోలు శక్తిపెరిగింది. వ్యవసాయ భూములకు పుష్కలంగా సాగునీరు అందించడం, 24 గంటల విద్యుత్, సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు సరఫరా అన్నింటికి మించి రైతుబంధుతో అన్నదాతలకు పంట పెట్టుబడి సాయంతో, వ్యవసాయ భూములకు భారీ డిమాండ్ పెరిగింది. ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారానే ఇవన్నీ సాధ్యమయ్యాయి. తద్వారా వారి ఆదాయం,రాబడి పెరిగింది. ఆసరా పింఛను, రైతు బీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, దళితబంధు, ఉపాధి హామీ కూలి, సిఎంఆర్‌ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గొర్రెల కొనుగోలు, ఉద్యోగుల వేతనాలు, ఇలా అనేక మార్గాల్లో ప్రభు త్వం బ్యాంకు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నది. వ్యవసాయం దాని అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఐటి, ఫార్మా,రియల్ ఎస్టేట్, పర్యాటకం, మెడికల్, టూరిజం రంగాల్లో జరుగుతున్న వర్తక వాణిజ్యంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తులను ప్రోత్సహించడం మూలంగా అనేక లాభాలను అర్జిస్తున్నారు.వివిధ కులవృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకొని రూ.లక్ష ఇచ్చి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని,నిధివిధానాలపై సబ్ కమిటీ వేసింది. ఇవే కాకుండా గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, పట్టణ ప్రగతి పల్లెప్రగతి సహా అనేక పథకాలను అమలుచేసింది. వీటన్నింటితో గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజలకు స్థాని కంగా ఉన్న వనరులు, రవాణా వాహనాలు, మొదలైన వాటికి డిమాండ్ ఏర్పడడంతోపాటు స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. రోడ్లు, భవనాలు ఇతర మట్టిపనులకు స్థానికంగా అందుబాటులో ఉండే కూలీలను వినియోగిస్తున్నారు. ఇలా సోషల్ ఇన్వెస్ట్మెంట్ ప్రధానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారు. అందుకే పల్లె పచ్చగా ఉంది. 9 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ప్రజల ఖాతాల్లో వేసింది రూ. 4.5 లక్షల కోట్లు. అంటే యేడాదికి రూ.56వేల కోట్లు ప్రజల చేతికి అందించింది. తెలంగాణలో ఉన్న మొత్తం 12,769 గ్రామపంచా యతీల వారిగా చూస్తే 9ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సగటున ఒక్కో గ్రామానికి అందించిన మొత్తం రూ. 66 కోట్ల పైమాటే. అందుకే తెలంగాణ పల్లె పరిశిస్తున్నది. జాతీయ స్థాయిలో మెరుస్తున్నది. ●

# ప్రజావాక్కు

## ఇక దళిత సిఎం లేనట్టేనా?

ప్రత్యేక తెలంగాణ సాకారం అనంతరం ముచ్చటగా మూడోసారి ఎన్నికలకు నగారా మోగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా దళితున్ని సిఎంగా చేసి రాష్ట్రానికి కాపలా ఉంటానని కెసిఆర్ ఎన్నో సార్లు హామీ ఇచ్చారు. తాజాగా పదేళ్లు సిఎం సీటుపై కూర్చున్నాక కూడా కెసిఆర్‌కి పదవిపై మోజు తీరనట్టున్నది. వరుసగా రెండుసార్లు సిఎంగా దాదాపు పదేళ్లుగా పదవిని అనుభవించి రికార్డు సృష్టించారు. దళితులకుమూడెకరాల భూమిపై కూడా సిఎంమాట తప్పారు. దళితబంధు కూడా తూతూమంత్రంగానే అమలు చేస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ పత్తా లేకుండాపోయింది. ఇప్పటికైనా బిఆర్‌ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే దళితున్ని సిఎం చేయాల్సిన అవసరంఉంది. దీనికి సంబంధించి కెసిఆర్ ఖచ్చితంగా పదవి త్యాగం చేయాలి. రాష్ట్రంలోని దళిత ప్రజలు కూడా దళిత సిఎం హామీపై బిఆర్‌ఎస్ పార్టీతో పోరాడాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లా కావలి వద్ద ఆర్టీసీ డ్రైవర్‌పై పలువురు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచిన ఘటనలో ఆర్టీసీ ఉద్యోగుల రక్షణ చర్చనీయాంశం అయింది. ఈ ఉదంతాన్ని బస్సులోని ఓ ప్రయాణికుడు చరవాణిలో వీడియో తీస్తుండగా అతనిపై దాడికి పాల్పడి చరవాణిని ధ్వంసం చేశారు. బస్ డ్రైవర్‌పై జరిగిన దాడిని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## ఎన్నికలే తాత్కాలిక ఉపాధి అజెండాలు

కాస్తంత మీసంపై నుండే రోషాన్ని పక్కనబెడితే ఎన్నికల సీజన్‌లో తాత్కాలిక స్వయం ఉపాధి పొందడంతేలికే కావచ్చు. దీనికి లింగబేధం కానీ, వయసు అర్హత కాలనీ, చదువులో డిగ్రీలు కానీ ఏమీ అవసరం లేదు. నచ్చిన సమయంలో తాత్కాలికంగా మెచ్చిన నాయకుడు ఇచ్చిన పైకం పుచ్చుకుంటే చాలు. ఉదయం నుంచి మధ్యాహ్నా వరకు ఒక పార్టీ జెండా, మధ్యాహ్నాం సమయంలో మరోరంగు జెండా,సాయంత్రం ఇంకో జెండా. ఎరుపైనా, పసుపైనా, నీలమైనా, గులాబీ అయినా, కాషాయమైనా, భాష ఏదైనా, భావమేదైనా, రంగం ఏదైనా, రంగేదైనా సాయంత్రానికి కుటుంబ పోషణకు, సొంత ఖర్చులకు డబ్బు, ఆకలి తీర్చే బిర్యానీ, అందలమెక్కించే బీరు ప్రతిరోజూ సమయం బిజీగా గడిచిపోతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## అవగాహన కల్పించాలి

వస్తుసేవలను వినియోగించే వినియోగదారులకు హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీ వస్తువుల వల్ల ప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదు చేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ 'జాగృతి పేరుతో' 2005 సంవత్సరం నుంచి మేలుకో వినియోగదారుడా మేలుకో' అని పత్రిక, టీవి, వంటి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీ ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటి ప్రసార మాధ్యమాల్లో కనిపించడం లేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలో నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేయడానికి వినియోదారుల కమిషన్ అధికారులు గ్రామస్థాయిలో ఉంటున్న ప్రజల దగ్గరి నుంచి మొదలు పట్టణ ప్రాంతాల్లోని వారందరికి వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

-ఎ.త్రివిక్రమ్, హైదరాబాద్

## అందరూ అవినీతిపరులే

ఎల్లకాలం ఒక పార్టీయే అధికారంలో ఉండలేదు. ఈరోజు అధికార పార్టీగా ఉన్న పార్టీ రేపటికి ప్రతిపక్ష పార్టీగా మారిపోవచ్చు.ముఖ్యమంత్రులు, మంత్రులు, మాజీలైపోవచ్చు. ఇలా ఇప్పటికి ఎన్నోసార్లు జరిగింది. భవిష్యత్తులో జరుగుతూనే ఉంటుంది.కేంద్ర మాజీ మంత్రులు, ఎమ్‌పిలు, జగన్ ఈమధ్య చంద్రబాబు, ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అవినీతి ఆరోపణలుఎప్పటినుంచో వస్తున్నాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆయన అడ్డగోలుగా అవినీతికి పాల్పడుతున్నారని, ఎన్నికలలో ఓడిపోయి ప్రతిపక్షంలోకి పోతే అందరిలాగానే ఈయనపైన దర్యాప్తులు, దాడులు మొదలవుతాయి. చంద్రబాబులాగే చంద్రశేఖర్ కూడా అరెస్టు అవుతారు. ఎపిలో జగన్ ఓడిపోతే ఈయనపై కూడా కేసులు రీ ఓపెన్ అవుతాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ప్రజాదరణ ఉంటే చాలు

కాంగ్రెస్‌పార్టీ ఎన్నోసార్లు చీలిపోయింది. దాన్నుంచిమరెన్నో కాంగ్రెస్ పార్టీలు పుట్టుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీరామారావు చంద్రబాబు హయాంలో కూడా ఇలానే జరిగింది.కాంగ్రెస్ పార్టీలోనే తెలుగుదేశంపార్టీ కూడా ఎన్నో సంక్షోభాలను, ఆటుపోట్లను,ఒడిదుడుకులను ఎదుర్కొంది. పరాజయాలను చవిచూసింది.అయినా తన ఉనికిని కోల్పోలేదు. అలానే ఉంది. ఈరెండు పార్టీలే కాదు ప్రజాదరణ ఉన్న ఏ పార్టీ అయినా ఎంత కాలమైనా ఉంటాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గాజా గగనతలంలో అమెరికా డ్రోన్లు

**గాజా, నవంబరు 3:** హమాస్ అపహరించిన బందీల జాడ తెలుసుకునేందుకు అమెరికా డ్రోన్లు రంగంలోకి దిగాయి. తాజాగా గాజా గగనతలంలో అమెరికా నిఘా డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. బందీలను దాచిన ప్రదేశాలకు సంబంధించిన



ఇంటెలిజెన్స్‌ను సేకరిస్తున్నాయి. దాదాపు వారం క్రితం నుంచే ఇవి గాలింపు చేపట్టాయని ఇజ్రాయెల్ అధికారి ఒకరు వెల్లడించారు. పదుల సంఖ్యలో అమెరికన్లు హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కుందని జోబైడెన్ పేర్కొన్నారు. ఆయన వాషింగ్టన్‌లో చిలీ, డోమినికన్ రిపబ్లిక్ నాయకులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తనను తారు రక్షించుకొనేందుకు ఇజ్రాయెల్ చేసే ప్రయత్నాలకు అమెరికా మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అదే సమయంలో గాజాలోని ప్రజలకు మానవతా సాయం అందిస్తామని అమెరికా పేర్కొంది. ఈ సమావేశంలో చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్, డోమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు లూయిస్ ఉన్నారు. గాజాలో పౌర మరణాలు జరగకుండా ఏమైనా నిబంధనలు విధించి ఇజ్రాయెల్‌కు ఆయుధాలను సరఫరా చేస్తారా? అని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌ను లండన్‌లో విలేకర్లు ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ, 'మేం ఇజ్రాయెల్‌కు మద్దతు కొనసాగిస్తాం. ఒక విషయం స్పష్టం చేయదల్చుకొన్నారు. అక్టోబరు 7న 1400 మంది అమాయక ప్రజలను చంపేశారు. ఓ కార్యక్రమానికి హాజరైన వందల మందిని హత్య చేశారు. అందుకే మేము మద్దతు ఇవ్వడానికి ఎలాంటి నిబంధనలు విధించదల్చుకోలేదు. యుద్ధం ఎలా చేయాలనేది మేము ఇజ్రాయెల్‌కు చెప్పదల్చుకోలేదు' అని స్పష్టం చేశారు. అమెరికా మద్దతు లేకపోతే కొన్ని రోజుల్లోనే ఇజ్రాయెల్ ఓడిపోతుందని ఇరాన్ అగ్రనేత అయాతుల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఆయన ఈ మేరకు ఎక్స్‌లో మెసేజ్ చేశారు. ఇజ్రాయెల్‌ను యూదు సంస్థతో పోల్చారు. 'యూదు సంస్థ మీకు అబద్ధం చెబుతోంది. అది నిస్సహాయంగా, గందరగోళంలో ఉంది. అమెరికన్ల మద్దతు లేకపోతే కొన్ని రోజుల్లోనే కుప్పకూలిపోయేది' అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 'మోడీ గ్యారంటీ' 2023 పేరుతో మేనిఫెస్టో విడుదల



**రాయ్‌పూర్, నవంబర్ 3:** చత్తీస్‌గఢ్: అసెంబ్లీ ఎన్నికల బిజెపి మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం విడుదల చేశారు. మోడీకి గ్యారంటీ 2023 పేరుతో రాయపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మేనిఫెస్టోను రిలీజ్‌చేశారు. రాబోయే అయిదేళ్లలో చత్తీస్‌గఢ్‌ను పూర్తి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అమిత్‌షా హామీ ఇచ్చాడు. చత్తీస్‌గఢ్ మాజీ సిఎం రమణ్‌సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కృషి ఉన్నతి యోజన కింద ఎకరాకు 21 క్వింటాళ్ల పంటను సేకరిస్తామని, వివాహిత మహిళలందరికీ యేడాదికి రూ.12,000 చొప్పున ఇవ్వాలని నిర్ణయించామని అమిత్‌షా చెప్పారు. రేండేళ్లలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి యోజన కింద 18 లక్షల ఇళ్లు నిర్మిస్తామని, ట్యాప్‌ల ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నీళ్లు అందిస్తామని, కౌలు రైతులకు వార్షికంగా రూ.10,000 సాయం అందిస్తామని, కొత్తగా 500 జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనికి ముందు, పండారియా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో అమిత్‌షా మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో ఉండేవన్నీ కుంభకోణాలేనని, బిజెపికి అధికారం ఇస్తే అవినీతికి పాల్పడే వాళ్లను జైళ్లకు పంపుతామని అన్నారు. ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ కాంగ్రెస్ ప్రీపెయిడ్ సిఎం అని విమర్శించారు. రాష్ట్ర ఖజానాను కాంగ్రెస్ పార్టీకి ఎటిఎంగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మత మార్పిడులు పెరిగి పోతుంటాయని, రాజ్యాంగం ప్రతి మనిషికి తమకు నచ్చిన మతవిశ్వాసాలు పాటించే హక్కు ఇచ్చినప్పటికీ పేద గిరిజనుల మతమార్పిడికి రాష్ట్ర యంత్రాంగాన్ని కాంగ్రెస్ వినియోగిస్తోందని ఆరోపించారు. ఫలితంగా రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో, గ్రామంలో ఘర్షణలు తలెత్తుతున్నాయని, శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తోందని అన్నారు. కాగా 90 అసెంబ్లీ స్థానాలున్న చత్తీస్‌గఢ్ అసెంబ్లీకి తొలి విడతగా నవంబర్ 7న 20 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. తక్కిన 70 నియోజకవర్గాల్లో నవంబర్ 17న తుది విడత పోలింగ్ ఉంటుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి. చత్తీస్‌గఢ్‌లో జరిగిన 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 సీట్లకు 68 స్థానాలు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. బిజెపి కేవలం 15 సీట్లకే పరిమితమైంది. మాజీ సిఎం అజిత్ జోగి సారథ్యంలోని జనతా కాంగ్రెస్ చత్తీస్‌గఢ్ (జె) 5 సీట్లు, బిఎస్పీ 2 సీట్లు గెలుచుకున్నాయి.

# ప్రమాదస్థాయిలో ఢిల్లీలో వాయు నాణ్యత



**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఢిల్లీలో మరోసారి కాలుష్య తీవ్రత ప్రమాదస్థాయికి చేరింది. శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యతో తీవ్రస్థాయి'కి చేరుకుంది. మొత్తంగా సెంట్రల్ పొల్యూషన్ బోర్డు గణాంకాల ప్రకారం వాయునాణ్యత సూచి 346గా నమోదైంది. లోధీ రోడ్, జహంగీర్‌పురి, ఆర్కేపురం, ఐజిఐ ఎయిర్‌పోర్టు టి3 వద్ద పొగమంచు తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాల్లో వరుసగా 438, 491, 486, 463గా వాయు నాణ్యత నమోదైంది. లోధి రోడ్డు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నీటిని చల్లుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని సెక్టార్ 62, సెక్టార్ 1, సెక్టార్ 116 వద్ద గాలి నాణ్యత పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అనవసరమైన నిర్మాణ పనులకు తక్షణమే నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీచేశారు. 'శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందిపడే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. చాలా మంది దగ్గు, జలుబు, కళ్ల నుంచి నీరు కారడం, కళ్లు మండడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు' అని నిఃల్ మోడీ అనే వైద్యుడు వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాజధానిలో ఐదు రోజుల పాటు నిర్మాణ పనులు చేపట్టకూడదని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఆదేశాలు జారీచేశారు. వాహనాల నుంచి వచ్చే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు నగరంలో రెడ్ సిగ్నల్ పడగానే వాహన ఇంజిన్ ఆపేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పాటు 1,000 సిఎన్‌జి ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టేందుకు యత్నాలు చేస్తున్నారు.

# హైకమాండ్ అడిగితే సిఎం పదవి చేపట్టేందుకు సిద్ధం: ప్రియాంక్ ఖర్గే

**బెంగళూరు,నవంబర్3 :** కర్ణాటక ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం పదవిపై కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు భాజాపా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.కర్ణాటక ముఖ్య మంత్రి మార్పు అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సీఎం సిద్ధరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు దీనిపై స్పష్టత ఇచ్చినప్పటికీ, మంత్రు లు, ఎమ్మెల్యేలు సీఎం కుర్చీపై తమ మనసులోని కోరికను వెలిబుచ్చుతూనే ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కుమారుడు, కర్ణాటక ఐటీశాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సైతం సీఎం పీఠంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఆదేశిస్తే ముఖ్య మంత్రి పదవి చేపట్టేందుకు తాను సిద్ధమేనని



అన్నారు. శుక్రవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ముఖ్య మంత్రి పదవి చేపట్టాలని హైకమాండ్ నన్ను అడిగితే.. నేను సరే అంటాన్ను అని అన్నారు. దీంతో ప్రియాంక్ ఖర్గే వ్యాఖ్యలు కర్ణాటకలో రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు రాష్ట్ర భాజపా నాయకులకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రూ. వెయ్యికోట్లు పంపారని ప్రియాంక్ ఖర్గే ఆరోపించారు. అంతకుముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ మారితే రూ. 50కోట్లు నగదు, మంత్రి పదవి ఇస్తామని కొందరు భాజపా నాయకులు ఆశ చూపారని కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ ఆరోపించారు. రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. గురువారం సీఎం మార్పు అంశంపై సిద్ధరామయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికార మార్పు ప్రసక్తే లేదని ఐదేళ్లపాటు తానే ఈ పదవి కొనసాగుతానని తేల్చిచెప్పారు. ఓసారి ఆపరేషన్ కుమలం విజయం సాధించడంతో మరోసారి అలాగే చేయచ్చని ప్రయత్నిస్తున్నారు. కానీ ఈసారి శివకుమరాన సైతం భాజాపాపై విమర్శలు చేశారు.



# కేసుల వరుస వాయిదాలపై సిజెఐ అసహనం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** న్యాయస్థానాల్లో కేసులు పదేపదే వాయిదా పడడంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 3,668 కేసుల్లో వాయిదాలు కోరినట్లు వెల్లడించారు. ఈ వివరాలు వెల్లడిస్తూ ఆయన బాలీవుడ్ సినిమా దామినిలోని తారిక్ పే తరిక్' (వాయిదా మీద వాయిదా) అనే డైలాగ్‌ను ప్రస్తావించారు. 'ఈ ఒక్కరోజే 178 కేసులు వాయిదా వేయాలని డిమాండ్లు వచ్చాయి. ఈ న్యాయస్థానాలు వాయిదాల మీత వాయిదాలు వేసే వాటిగా ఉండాలని మేం కోరుకోవడం లేదు. దానివల్ల కేసుల్ని త్వరతగతిన పరిష్కరించాలనే ఉద్దేశం నెరవేరదు' అని సిజెఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలీవుడ్ చిత్రం 'దామిని'లో సన్నీడేఓల్ న్యాయవాదిగా నటించారు. ఆయన అత్యాచార బాధితురాలి తరపున కేసు వాది స్తారు. నిందితుడి తరపు న్యాయవాది అతడిని కేసు నుంచే తప్పించే ఉద్దేశంతో వాయిదాలు కోరతాడు. ఈ క్రమంలోనే సన్నీ తారిక్ పే తరిక్ డైలాగ్ ఉపయోగిస్తారు. న్యాయస్థానాల్లో ఖాళీలు, వాటి మూలంగా పెరుగుతున్న పని భారం కేసుల్లో తీర్పులు ఆలస్యం అయ్యేందుకు కారణమవుతున్నాయనే వాదనా ఉంది. సుప్రీంకోర్టుతో సహా దిగువ న్యాయస్థానాల్లో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మణిపూర్, మేఘాలయ, సిక్కిం, త్రిపుర హైకోర్టులు మాత్ర మే పూర్తి సిబ్బందితో సేవలు అందిస్తున్నాయి. ఇక పెండింగ్ కేసుల విషయంలో డిసెంబరు 31, 2022 వరకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఈ యేడాది ఫిబ్రవరిలో కేంద్ర న్యాయశ్ పార్లమెంట్‌కు వెల్లడించింది. జిల్లా, దిగువ స్థాయి కోర్టుల్లో 4.32 కోట్లకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. సుప్రీంకోర్టులో 69వేలకుపైగా, హైకోర్టుల్లో 59 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. గణాంకాలపై అప్పటి న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఇది న్యాయమూర్తి తప్పుకాదని, వ్యవస్థలో లోపం అని అన్నారు. ఆ లోపాన్ని సరిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

# పాము విషంతో రేవ్ పార్టీ బిగ్‌బాస్ ఒటిటి విజేతపై కేసు!

**నోయిడా, నవంబరు 3:** నోయిడాలోని సెక్టార్ 49లో జరుగుతున్న ఓ రేవ్‌పార్టీపై పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. ఈ సందర్భంగా ఐదురుగు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. బిగ్‌బాస్ ఒటిటి హిందీ) సీజన్-2 విజేత, ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఎల్విష్ యాదవ్ పేరును కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. కొన్ని పాములను స్వాధీనం చేసుకోగా వాటిల్లో ఐదు త్రాచులు, ఒక కొండ చిలువ, రెండు తలల పాము, ర్యాట్ స్నేక్ ఉన్నాయి. వీటితో పాటు పార్టీలో 20 ఎంఎల్ పాము విషాన్ని కూడా గుర్తించి సీజ్ చేశారు. ఎల్విష్ ఒక పామును చేత్తో పట్టుకొని ఆడుతున్న విడియో బయటకు రావడంతో అతడిపై కేసు పెట్టినట్లు పోలీసులు చెప్పారు. ఈ దాడి సందర్భంగా అరెస్టు చేసిన వారిని ప్రశ్నించగా, ఎల్విష్ పేరు బయటకు వచ్చింది. ఎల్విష్ నిర్వహించే పార్టీలకు తరచూ పాములను సరఫరా చేస్తుంటామని వారు వెల్లడించారు. ఇందుకోసం భారీ మొత్తంలో డబ్బు తీసుకుంటామని అంగీకరించారు. ఈ దాడుల్లో మాదకద్రవ్యాల నిరోధక శాఖ, అటవీ శాఖ, నోయిడా పోలీసులు పాల్గొన్నారు. కేసు నమోదు చేసిన విషయం బయటకు రాగానే ఎల్విష్ పరారయ్యాడు. అతడి



కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. మరోవైపు ఈ కేసుపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్మన్ స్వాతీ మాలీవాల్ స్పం దించారు. ఎల్విష్‌తో కలిసి హ ర్యానా ముఖ్య మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ దిగిన ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్‌చేశారు. 'ఎల్విష్‌పై ఎఫ్ఐఆర్ నమోదైందని తెలిసింది. అతడు రేవ్ పార్టీలు నిర్వహిస్తుంటాడని, పాము విషం మత్తు వాటిల్లో వాడతారని పోలీసులు ఆరో పించారు. ఇలాంటి వ్యక్తిని సిఎం వేదికపై ప్రమోట్ చేశారు. మరోవైపు ఆయన ప్రభుత్వం సాక్షిమాలిక్, బజరంగ్ పునియా వంటి ప్రతిభా వంతులను కర్రలతో కొడుతుంది.ఇతడు విడియోల్లో మహిళలను దూషిస్తుంటాడు' అని ఆరోపణలు చేశారు.



# విమానాశ్రయంలో ఎన్నారై అరెస్టు
## భార్యను కడతేర్చి విదేశాలకు పారిపోయే యత్నం

**చండీగఢ్, నవంబరు 3:** ఓ ఎన్నారై తన భార్యను చంపేసి విదేశాలకు పారిపోయేందుకు యత్నించాడు. అయితే విమానాశ్రయంలో గుర్తించిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని కపుర్తలా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సంధు చాతా గ్రామానికి చెందిన ఎన్నారై సుఖ్‌దేవ్‌సింగ్‌కు 2007లో హర్‌ప్రీత్ హర్‌ప్రీత్‌కౌర్‌తో వివాహం జరిగింది. ఇటలీలో నివసిస్తున్న భర్త వద్దకు కొన్ని నెలల కిందట భార్య వెళ్లింది. అయితే ఆ దంపతుల మధ్య ఉన్న విభేదాల నేపథ్యంలో ఆమె పంజాబ్‌కు తిరిగి వచ్చింది. కాగా, గత నెల 30న సుఖ్‌దేవ్‌సింగ్ ఇటలీ నుంచి పంజాబ్ చేరుకున్నాడు. ఆ మరునాడు గ్రామంలోని తన ఇంట్లో భార్య హర్‌ప్రీత్ కౌర్‌ను హత్య చేశాడు. ఆమె తలను నేలకేసి బాది చంపి పారిపోయాడు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడు సుఖ్‌దేవ్‌సింగ్ కోసం వెతికారు. ఇటలీ వెళ్లేందుకు నిందితుడు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడకు వెళ్లి నిందితుడిని అరెస్టు చేశారు.

# చత్తీస్‌గఢ్‌లో డ్రైవర్ వద్ద రూ.5కోట్ల నగదు స్వాధీనం

**రాయ్‌పుర్,నవంబర్3 :** అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీస్థాయిలో గనదు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల వేళ ఛత్తీస్‌గడ్‌లో కీలకపరిణామం చోటుచేసుకుంది. భిలాయ్‌లోని ఓ డ్రైవర్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్(ఇడి)సోదాలు జరి పింది. ఈ క్రమంలో భారీగా నోట్ల కట్టలను ఈడీ గుర్తించింది. ఆ నగదు మొత్తంగా రూ.5కోట్లుగా పేర్కొంది రాయ్‌పుర్‌లోని ఓ హోటల్‌లోని తడి కారులో రూ.3.12కోట్లు కలిపి మొత్తంగా రూ.5కోట్లు సీజ్ చేసినట్లు



తెలిపింది. ఛత్తీస్‌గఢ్‌లో వీఇని సరఫరా చేసేందుకు దుబాయ్ నుంచి వచ్చిన ఇతన్ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ నగదు మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. యూఏఈ నుంచి వచ్చిన ఆసీం దాస్ అలియాస్ బపాపను ఈడీ అధికారులు రాయ్‌పుర్‌ల్పాని ఓ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు భావిస్తున్నారు. ఇతడి వాహనంలో రూ.3.12 కోట్లను సీజ్‌చేశారు. అదే సమయంలో భిలాయ్‌లోని రహస్యప్రదేశంలో దాడి చేశారు. అతడి ఇంటికి తాళం ఉండటంతోవాటిని పగలగొట్టిన అధికారులు లొనికి ప్రవేశించారు. అనంతరం పరిశీలించగా బెడ్,బాత్‌రూమ్‌లలో భారీసంఖ్యలో నోట్ల కట్టలు గుర్తించారు. వాటి విలువ రూ.1.8కోట్లుగా ఉన్నట్లు తేల్చారు. మొత్తంగా ఈ రూ.5కోట్లు మహదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలకు చెందినదిగా అంచనాకు వచ్చారు. భిలాయ్‌కు చెందిన ఓ కౌన్సిలర్ వద్ద గతంలో ఇతడు డ్రైవర్‌గా పనిచేసినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీస్థాయిలో నగదు సరఫరాకు ప్రయత్నం చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం ఈడీకి అందింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పలు బినామీ అకౌంట్లను గుర్తించినట్లు సమాచారం. వాటిలోని నగదు కలిపితే ఈ మొత్తం రూ. 10కోట్ల వరకు ఉండనున్నట్లు అంచనా. ఇందులో కొందరు ప్రభుత్వ అధికారుల ఖాతాలు కూడా ఉండటం గమనార్హం. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లుగా ఉన్నసౌరభ్ చంద్రశేఖర్, రవి ఉప్పల్‌లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. ప్రస్తుతం వారు యూఏఈ కేంద్రంగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అనుమానిస్తున్నారు.

# పోలీసులే టార్గెట్.. పాకిస్థాన్‌లో భారీ బాంబు దాడి!

**ఇస్లామాబాద్, నవంబరు 3:** పాకిస్థాన్‌లో మళ్లీ ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పోలీసులే లక్ష్యంగా డేరా ఇస్మాయిల్ ఖాన్‌లో భారీ బాంబుదాడి జరిగింది. ఈ మేరకు పాక్‌కు చెందిన డాన్ పత్రిక



పేర్కొంది. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. తక్షణమే భద్రతా బలగాలు అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నాయి. పోలీసు గస్తీ బృందాన్ని లక్ష్యంగా చేసుకొని బాంబు పేల్చినట్లు మహమ్మద్ అద్నాన్ అనే అధికారి పేర్కొన్నారు. పేలుడుకు సంబంధించిన అదనపు సమాచారం వెల్లడించలేదు. గత యేడాది పోలీసులను లక్ష్యంగా చేసుకుని పెషావర్‌లో జరిగిన దాడిలో 63 మంది చనిపోయిన విషయం విదితమే. గత కొన్ని నెలలుగా పాకిస్థాన్‌లో భారీగా బాంబుదాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కేపీ ప్రావిన్స్, బలోచిస్థాన్‌లలో అత్యధికంగా ఉగ్రదాడులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం నుంచి పాక్ తాలిబన్ సంస్థ వైదొలిగిన నాటి నుంచి ఇవి ఎక్కువయ్యాయి. జూలైలో బలోచిస్థాన్‌లో జరిగిన ఉగ్రదాడుల్లో 12 మంది సైనికులు మృతి చెందారు. గత నెల్ పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్' వెల్లడించిన గణాంకాల ప్రకారం ఈ యేడాది ఆగస్టులో అత్యధికంగా 99 మంది ఉగ్రదాడు జరిగాయి. గత తొమ్మిదేళ్లలో ఎప్పుడూ ఈ స్థాయిలో దాడులు జరగలేదని వెల్లడించింది.

# జల్ జీవన్ మిషన్ స్కామ్
## రాజస్థాన్‌లో 25 ప్రాంతాల్లో ఇడి దాడులు

**జైపూర్, నవంబరు 3:** రాజస్థాన్‌లో సంచలనం సృష్టించిన జల్ జీవన్ మిషన్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఇడి దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఏకకాలంలో రాష్ట్రంలోని 25 ప్రాంతాల్లో ఇడి దాడులు నిర్వహించింది. జైపూర్‌లోని పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఐఎఎస్ అధికారి సుబోధ్ కూడా ఇందులో ఉన్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులను దర్యాప్తు చేస్తున్నామని అధికారులు చెప్పారు. సెప్టెంబర్‌లో కూడా ఈ కేసులో ఇండి ఇన్వెస్టిగేషన్ చేసింది. శ్రీ శ్యామ్ ట్యూబ్‌వెల్ కంపెనీ యజమాని పదమ్‌చంద్ జైన్, శ్రీ గణపతి ట్యూబ్‌వెల్ కంపెనీ యజమాని మహేశ్ మిట్టల్‌తో పాటు మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులకు లంచాలు ఇవ్వడంలో పాలుపంచుకున్నారని రాజస్థాన్ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా టెండర్ల నుంచి బిల్లుల వరకు వివిధ స్థాయిల్లో అక్రమాలు జరిగాయని ఎసిబికి సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన ఆ శాఖ ఒక్కొక్కరిగా దర్యాప్తు ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించింది. కేంద్రప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించింది. దీని ముఖ్య ఉద్దేశం మారుమూల ప్రాంతాలకు కూడా స్వచ్ఛమైన తాగునీటిని ఇంటింటికీ అందించడం. ఈ పథకం అమల్లో రాజస్థాన్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. త్వరలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఇడి దాడులు రాజకీయ వేడిని రాజేశాయి. అధికార విపక్ష సభ్యుల మధ్య మాటల మంటలు తారాస్థాయికి చేరాయి. ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకునేందుకు బిజెపి ఆదేశాల మేరకు కేంద్ర సంస్థలు వ్యవహరిస్తున్నాయని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆరోపించారు. ఈ ఆరోపణల్ని



# జ్ఞానవాపి మసీదులో ఎఎస్ఐ సర్వే పూర్తి

**లక్నో,నవంబర్3 :** జ్ఞానవాపి మసీదులో భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ ) చేపట్టిన సర్వే పూర్తయింది. అయితే నివేదిక సమర్పించేందుకు ఏఎస్ఐ గడువుకోరడంతో నవంబర్ 17వ తేదీ దాకా వారణాసి కోర్టు సమయం ఇచ్చింది. జ్ఞాన వాసి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వేపూర్తి చేసి, నివేదిక ఇవ్వడానికి భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ)కు వారణాసి కోర్టు మరింత గడువిచ్చింది. ఈ నెల 17 వరకు సమయమిస్తూ జిల్లాన్యాయమూర్తికే విశ్వేష్ గురువారం ఉత్తర్వేలు జారీ చేశారు. సర్వేకు ఉపయోగించిన పరికరాలు వివరాలతో పాటు సర్వేనివేదిక పూర్తిస్థాయిలో సిద్ధం చేసేందేకు టైం కోరిందని , అందుకు కోర్టు అంగీకరించిందని ప్రభుత్వ న్యాయవాది అమిత్ శ్రీవాస్తవ మీడియాకు వెల్లడించారు. ఇదిలా ఉం టే.. అక్టోబర్ 5వ తేదీన జ్ఞానవాసి సర్వే కోసం నాలుగు వారాల గడువు ఇచ్చిన వారణాసి కోర్టు.. తర్వాత గడువు ఉండబోదని స్పష్టం చేసింది.

# పునరావాస కేంద్రంలో అగ్ని ప్రమాదం - 27 మంది మృతి

**టెహ్రాన్,నవంబర్3:** ఇరాన్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తర ఇరాన్‌లో ఉన్న ఓ పునరావాస కేంద్రంలో మంటలు చెల రేగాయి. ఈ ఘటనలో 27 మంది మృతి చెందగా, మరో 17మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు 200 కి.మీ దూరంలో ఉన్న గిలాన్ ప్రావిన్స్‌లోని లాంగార్డ్ అనే ప్రాంతంలో మాదక ద్రవ్యాలు తీసుకునే వారికి చికిత్స అందించే పునరావ కేంనరదంలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగసి పడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ప్రమాద గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, ప్రమాదంలో గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# అమెరికాలోకి అక్రమంగా ప్రవేశం, యేడాదిలో 97వేల మంది భారతీయుల అరెస్టు

**వాషింగిటన్,నవంబర్3 :** గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది అమెరికాలోకి అక్రమంగా పవ శించేందకు ప్రయతిననంచిన భారతీయుల సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు తెలిపారు. గత ఏడాది కాలంలో అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన 97వేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డన్ ప్రొటెక్షన్ (యుసిబిపి) అధికారులు తెలిపారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని వెల్లడించింది. తాజా అక్రమ వలసలకు సం బంధించి యూసీబీపీ డేటా విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం 2019-20లో 19,883 మంది. 2020 -2021లో 30,662 మంది 2021-2022 మధ్య 63,927 మంది అరెస్టు కాగా, 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు వరకు 96,917 మంది భారతీయులు అరెస్టయినట్లు యూసీబీపీ తెలిపింది. వీరిలో 30,010 మంది కెనడా సరిహద్దుల్లో 41,770 మంది మెక్సికో బోర్డర్‌లో అరెస్టు చేసినట్లు తెలిపింది. అరెస్టయిన వారిని నాలుగు కేటగిరీలుగా విభ జించినట్లు తెలిపింది. మైనర్లతో కలిసి వచ్చేవారు, కుటుంబంగా వచ్చేవారు, ఒంటరిగా వచ్చే పెద్దలు, ఒంటరిగా వచ్చే పిల్లలు,2022-23లో 84వేల మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా ప్రవేశించగా 730 మంది పిల్లలు ఒంటరిగా వచ్చారని తెలిపింది. వీరంతా ఫ్రాన్స్ నుంచి మెక్సికోకు చేరుకుని అక్కడి నుంచి బస్సులను అద్దెకు తీసుకుని అమెరికా సరిహద్దులకు చేరుకుంటున్నట్లు గుర్తించామని అమెరికా సెనేటర్ జేమ్స్‌లాంక్ ఫోర్డ్ తెలిపారు.. అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించే వారంతా స్వదేశంలో తమకు రక్షణ లేదని చెబుతున్నారని



లాంక్‌పోర్డ్ వెల్లడించారు. దీంతో అంతర్జాతీయ నిబంధనలులోబడి వారికి ఆశ్రయం కల్పించాల్సి వస్తోందన్నారు. ఏటా అమెరికా లోకి 20లక్షల మంది అక్రమంగా ప్రవేశిస్తున్నారు. అమెరికాలో వీసా సమస్యలు కూడా అక్రమ వలసలు పెరగ డానికి కారణం కావచ్చని అంతర్జాతీయ వ్యవ హారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మేడిగడ్డ డ్యాం నిర్మాణంలో నిర్లక్ష్యం



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎంపి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. లక్ష్మణ్

## ప్లానింగ్, డిజైన్, నాణ్యత, నిర్వహణ లోపాల వల్లే కుంగిన ప్రాజెక్టు పిల్లర్లు

## ప్రజల జీవితాలతో ముడిపడిన బ్యారేజ్ ఇది : బిజెపి ఎంపి డా. లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** మేడిగడ్డ ప్రాజెక్టులో అడుగడుగునా లోపాలు కనిపిస్తున్నాయని, ప్లానింగ్, డిజైన్, నాణ్యతలేమి, నిర్వహణ లోపాల వల్లే పిల్లర్లు కుంగిపోయాయని ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లా డారు. మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ కేంద్రానికి నివేదిక ఇచ్చిందన్నారు. పునాది కింద ఇసుక కొట్టుకుపోయి పిల్లర్లు బలహీన పడ్డాయన్నారు. ఫౌండేషన్ మెటీరియల్ పటిష్టత తక్కువ ఉండటం వల్లే పిల్లర్ కుంగుబాటుకు మరో కారణం అన్నారు. బ్యారేజీ ప్లానింగ్, డిజైన్ సరిగ్గా లేకపోవడం వైఫల్యం అని నివేదికి చెప్పిందన్నారు. డ్యామ్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల బ్యారేజీ బలహీన పడిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ ఒక బ్లాకులో ఉత్పన్నమైన సమస్య మొత్తం బ్యారేజీకే ముప్పు తెచ్చిందన్నారు. సమస్య పరిష్కరించే వరకు మొత్తం బ్యారేజీని ఉపయోగించే అవకాశం లేదన్నారు. మొత్తం బ్లాకులను పునాదుల నుంచి తొలగించి తిరిగి నిర్మించాలని సూచించిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అధికారుల నుంచి 20 అంశాలపై కమిటీ సమాచారం కోరితే 12 అంశాలపై మాత్రమే సమాచారం ఇచ్చిందని, కమిటీ తన నివేదికలో పేర్కొందని లక్ష్మణ్ తెలిపారు. తెలుగు ప్రజల జీవితాలతో మేడిగడ్డ బ్యారేజీ ముడిపడి ఉందని, రూ.35వేల కోట్లతో ఉన్న వ్యయాన్ని కెసిఆర్ ప్రభుత్వం లక్ష కోట్లకు పెంచి నిర్మాణం చేపట్టారన్నారు.

కాళేశ్వరంతో లక్ష ఎకరాల పంటకు నీరందిస్తామని కెసిఆర్ వారి మంత్రులతో చెప్పారన్నారు. డ్యాంకు ఏమైనా జరిగితే కట్టిన సంస్థనే బాధ్యత భరిస్తుందని గతంలో తెలిపారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించలేదని, గతంలో కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేశారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవితాలకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టాన్ని కలిగించే అంశం అన్నారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు ఉపయోగించే అవకాశం లేదని నివేదికలో లేదన్నారు. రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పేరు తెరమీదకు తీసుకుని వచ్చారన్నారు. మూడేళ్లలో కాళేశ్వరం అవినీతి కలలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుందన్నారు. ఇరిగేషన్ మంత్రి తన పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజల ముందు తన చెంపలు వాయించుకోవాలన్నారు.

# రాష్ట్రంలో 28వ తేదీ నుంచి మూడు రోజులు వైన్స్, బార్లు మూసివేత

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎన్నికల కమిషన్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు మూత పడనున్నాయి. ఈ నెల 28 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రం మొత్తం మద్యం దుకా ణాలు, బార్లు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో 28,29,30 తేదీల్లో మూడు రోజుల పాటు వైన్స్ షాపులు, బార్లు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ఈ చర్యలను ఉల్లంఘించి నట్లయితే చర్యలు తప్పవని స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీకి నవంబర్ 30న ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నోటిఫికేషన్ విడుదలకావడంతో రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. పలువురు అభ్యర్థులు తొలి రోజే నామినేషన్లు దాఖలు చేశారు. నవంబర్ 10 వరకు రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చు. ఈనెల 13న నామినేషన్ల పరిశీలన చేపట్టనుండగా, 15వ తేదీన అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి చివరితేదీగా నిర్ణయించారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్

# తొలిరోజు నామినేషన్ వేసి బోణీచేసిన మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభం అయ్యింది. వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ తొలి రోజు రెండు సెట్లతో నామినేషన్ వేశారు. ముఖ్యనాయకులతో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ, తాను అధికారంలోకి రాగానే చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి రూ.300 కోట్ల విలువైన దాన కుంభకోణం బయటికి తీస్తానని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. దాన కుంభకోణంలో వచ్చిన డబ్బులు ఎక్కడ పెట్టాలో తెలియక వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు పంచి ఓటర్లను ప్రలోభపెడుతున్నారని ఆరోపించారు. కోళ్ల దాన కుంభకోణం చేసిన డబ్బులను వికారాబాద్‌లో ఖర్చుపెడుతున్నడని, ఎన్నికల తర్వాత ఎంపీ ఉండరని, స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ కనిపించడని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిస్తే సేవచేస్తాం... లేదంటే ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటామని కేసీఆర్ ఇదివరకే చెప్పారని, కేసీఆర్ ఎక్కడ పడుకున్నా..మా అధినాయకుడు రేవంత్‌రెడ్డి వదలడని అన్నారు.

# శబరిమలకు వెళ్లే భక్తులకు టిఎస్ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు వెళ్లే భక్తుల కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది . అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ బస్సులు సమకూర్చనున్నట్లు ప్రకటించింది. ఈ సూపర్ లగ్జరీ బస్సుల్లో ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంట మనుషులు, సామాన్లు సర్దేందుకు ఓ వ్యక్తితో పాటు బస్సును బుక్ చేసిన గురుస్వామికి ఉచితంగా ప్రయాణించ డానికి అవకాశం కల్పించింది. సుశిక్షితులైన డ్రైవర్లతో, భద్రమైన ప్రయాణానికి టీఎస్ ఆర్టీసీ అవకాశం కల్పిస్తుందనీ, ఈ సూపర్ లగ్జరీ బస్సుల్లో టీవీ సౌకర్యం కూడా ఉందని పేర్కొంది. కాగా, శబరిమలకు ఒకటి కంటే ఎక్కువ బస్సులు బుక్ చేసిన గురుస్వామికి ఆ బస్సులపై రోజుకు రూ.300 కమీషన్ కూడా ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది.

# కర్ణాటకకు తెలంగాణ పత్తి రైతుల క్యూ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కర్ణాటకలో పత్తి ధరలు అధికంగా పలుకుతుండడంతో తెలంగాణలోని పలువురు రైతులు ఆ రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో పత్తి ధర తక్కువగా ఉండటంతో కర్నాటకకు తలిస్తున్నారు. రాయచూర్ తదితర ప్రాంతాల్లో పత్తి ధర క్వింటాలుకు 7,800 రూపాయల నుండి 8,200 రూపాయల వరకూ ధర పలుకు తోంది. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల రైతులు పత్తిని ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడే అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. కాగా పత్తి చేతికి రావడంతో రైతులు దాన్ని అమ్ముకునందుకు కాటన్, జిన్నింగ్ మిల్లులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు రేట్లు తగ్గించేశారు.

దసరా పండగ ముందు పత్తి ధర క్వింటాలుకు 7 వేల రూపాయల లోపే పలికింది. గత వారం రోజులుగా 7 వేల నుండి 7,200 రూపాయల వరకూ పత్తి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. తాజాగా క్వింటాలుకు మరో 170 రూపాయలు తగ్గించారని రైతులు వాపోతున్నారు. పెద్ద మొత్తంలో పంట దిగుబడి తగ్గడంతో గతం కన్నా పత్తి ధర పెరుగుతుందని ఆశించిన రైతులకు అంతకన్నా తక్కువ ధరలకు పడిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కర్నాటకకు పలువురు రైతులు పత్తిని తరించి అమ్ముకుంటున్నారు.

# ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జీల బదలీలు

## ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జిలను బదలీ చేస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న పి రవి ని మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా బదలీ చేశారు. అంతేగాక ఫస్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జువెనైల్ కోర్టు)గా అదనపు బాధ్యతలు నిర్వహించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. అక్కడ పని చేస్తున్న సి సంపత్‌ను మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా బదలీ చేశారు. ఆయన కూడా ఫస్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా (జువెనైల్ కోర్టు) అదనపు బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులో రిజిస్ట్రార్ సూచించారు.

# కాళేశ్వరం వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలి

## అన్నీ నేనే అనే సిఎం తీరుతోనే సమస్యలు

## అధికార దుర్వినియోగానికి ఈ ప్రాజెక్ట్ సాక్ష్యం

## రౌండ్‌టేబుల్ సమావేశంలో టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం, రిటైర్డ్ ఇంజనీర్లు




శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కాళేశ్వరం వాస్తవాలను సిఎం కెసిఆర్ ప్రజలముందు పెట్టాలని లేదంటే తామే బయటపెడుతామని అన్నీ నేనే అన్న ముఖ్యమంత్రి తీరుతోనే ప్రాజెక్టు ల్లో సమస్యలు నెలకొన్నాయని టిజెస్ అధ్యక్షులు కోదండరాం, పలువురు రిటైర్డ్ ఇంజనీర్లు అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'కుంగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలకు పరిష్కార ఆర్గాలు ఏమిటీ? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి కోదండరాంతోపాటు ప్రొఫెసర్ రమేష్‌రెడ్డి, రిటైర్డ్ ఇంజనీర్లు నర్సింహ్మారావు, రంగారెడ్డి, రఘుమారెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుడ్యాం సేఫ్టీ రిపోర్టును వెంటనే బయటపెట్టి ..ప్రాజెక్టు అద్బుతాలపై రాష్ట్ర ప్రభుత్వం తన ప్రగల్భాలు ఆపాలన్నారు. గిన్నీస్ రికార్డుల కోసమే ఈప్రాజెక్టు కట్టారని దీనిపై సమగ్ర విచారణ జరగాలన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, దేవాదుల ప్రాజెక్టులు ధృఢంగా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే ఎందుకు విమర్శలపాలవుతుందో సమాధానం చెప్పాలని కోదండరాం ప్రశ్నించారు. రిటైర్డ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రారంభించి నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటివరకు పరిశీలన చేయలేదన్నారు. దీనిపై రెక్టిఫికేషన్ చేయించాలని వాటర్‌ఫ్లో కంటీన్యూటీ ఉన్నచోటే బ్యారేజీ నిర్మించాలన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ రఘుమారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు సర్వేనే సరిగ్గా చేయలేదని అనవసరంగా ఎల్అండ్‌టి నిందించడం తగదన్నారు. ప్రాణహిత –చేవెళ్ల ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ఎందుకు కట్టారో సిఎం సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంప్రాజెక్టు రికార్డులు సీజ్‌చేసి బాధ్యులైన ఇంజనీర్లు, అధికారులను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, విజయ సారథిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎమ్మార్ ధాన్యం 1,190 బస్తాల అక్రమ రవాణా

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి కర్నాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న సిఎమ్మార్ ధాన్యాన్ని అధికారులు పట్టుకు న్నారు. రాష్ట్రంలోని వనపర్తి నుండి కర్నాటకలోని రాయచూర్‌కు లారీల్లో 1,190 బస్తాల సిఎమ్మార్ ధాన్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో అధికారులు దాడులు జరిపి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వనపర్తి జిల్లాలోని చిట్యాల వద్ద ఒక కోళ్ల ఫారంలో నిల్వ ఉంచిన సిఎమ్మార్ ధాన్యాన్ని ఒక లారీలో 565 బస్తాలు, మరో లారీలో 625 బస్తాలు వేసుకుని రాయచూర్‌కు తరలిస్తున్నారు. ఈ ధాన్యాన్ని ప్రభుత్వ బస్తాల్లో నింపి అక్రమ రవాణా చేస్తున్నారు. ఒక రైస్ మిల్లులో ఈ ధాన్యాన్ని దళారి ఒకరు కొనుగోలు చేసి మరో వ్యక్తికి వాటిని విక్రయించారు. ఈ నేపథ్యంలో వాటిని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు.

# మేడారం జాతరకు చురుకుగా ఏర్పాట్లు

## రూ.75 కోట్లతో ప్రతిపాదనలు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఏర్పాటు జరుగుతున్నాయి. ఈ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. భక్తులకు తాగు నీరు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపాయలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50 లక్షల రూపాయలు, పర్యాటక శాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30 లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీ శాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

# ప్రధాని నరేంద్రమోడీ బిసిలకు ఏ న్యాయమూ చేయలేదు

## కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి బిసిలకు ఏం న్యాయం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సోనియాగాంధీ బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఐఐటి, ఐఐఎంల రిజర్వేషన్‌లలో వేలాది మందికి లబ్ధి జరిగిందన్నారు. రాహుల్‌గాంధీ బిసిలకు న్యాయం చేయాలని లేఖ రావారు. కుల, గణణ చేయాలని రాహుల్‌గాంధీ లేఖలో పేర్కొన్నారు. బిజెపి బిసి సిఎం అన్నారు. బిసి గర్జన అంటున్నారు. బిసిలకు ఇంత కాలం న్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కటే బిసిలకు న్యాయం చేస్తుందన్నారు. కేవలం ఓట్ల కోసమే బిజెపి బిసి జపం చేస్తుందన్నారు. బిసిలు బిజెపిని ఎన్నడూ నమ్మడం లేదన్నారు.

# యాసంగి విత్తన రాయితీలకు మంగళం

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తనాలకు ఇచ్చే రాయితీలకు వ్యవసాయ శాఖ మంగళం పాడింది. దీంతో రానున్న యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమించనుంది. రానున్న యాసంగి సీజనులో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తివేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# నకిలీ ఆలూ విత్తనాలతో నష్టపోయిన రైతులు

## బాధ్యత తమది కాదంటున్న వ్యవసాయ, ఉద్యాన అధికారులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ విత్తనాలతో పలువురు రైతులు నష్టపోయారు. స్వల్పకాలిక పంట, నీటి తడులు అంతగా అవసరం ఉండకపోవడంతో తెలంగాణలోని పలు ప్రాంతాల రైతులు ఆలుగడ్డను సాగు చేసేందుకు మొగ్గు చూపారు. ఇందులో భాగంగా మెదక్ తదితర జిల్లాల్లో పలువురు రైతులు ఆలుగడ్డను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్జనపరులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టారు. సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలం పరిధిలోని పలువురు ఆలుగడ్డ సాగు చేస్తున్న రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయారు. విత్తనాలు వేసి నెలలు గడుస్తున్నా ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు అయితే ఆలుగడ్డ విత్తనాలతో ప్రయోజనం కనిపించక ఆ భూములను దున్నివేస్తున్నారు. ఆలుగడ్డ విత్తనాలు వేయడానికి ఎకరానికి సుమారు 35 వేల రూపాయల వరకూ ఖర్చు పెట్టిన రైతుల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా తయారైంది. కొందరు రైతులు అధికారులకు ఫిర్యాదు చేస్తే వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు తమకు సంబంధం లేదంటే తమకు ఏం సంబంధమని రెండు శాఖల అధికారులు ఒకరిపై ఒకరు నెపం వేసుకుని తప్పించుకుంటున్నట్లు రైతులు విమర్శిస్తున్నారు. ఆలుగడ్డ సాగు తమ పరిధిలోకి రాదని, హార్టికల్చర్ పరిధి లోకి వస్తుం దని, సంబంధిత అధికారులను సంప్రదించాలని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ఇదే విషయంపై ఆలుగడ్డ విత్తనాలను తాము సరఫరా చేయలేదని అంటున్నారు. ఆలుగడ్డ విత్తనాల పరిశీలన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉంటుందని చెబుతున్నారు. దీంతో నకిలీ విత్తనాలపై పట్టిం చుకునే దిక్కులేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న ఘనత ప్రధాన పార్టీలదే

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రజాసేవ చేసే వారికి టిక్కెట్లు ఇవ్వకుండా కేవలం డబ్బు ఉన్న వ్యాపారులకు, కబ్జాదారులకు టిక్కెట్లు ఇచ్చి, నేటి రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న ఘనత మన ప్రధాన పార్టీల దేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం దోమలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఏనాడూ ప్రజలకు సేవ చేయని నాయకులకు టిక్కెట్లు ఇచ్చారు కానీ సామాజిక ఉద్యమకారులకు, మేధావులకు టిక్కెట్లు ఏ రాజకీయ పార్టీ కూడా ఇవ్వ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మొదటి నుండి బీసీలకు 60 టిక్కెట్లు ఇవ్వాలని, బీసీ ముఖ్య మంత్రిని చేయాలని మేము పోరాడుతూ ఉంటే ఒక్క బీజేపీ తప్ప మిగతా ఏ పార్టీ కూడా బీసీ లకు న్యాయం చేయలేదని ధ్వజమెత్తారు.

రా బోయే ఎన్నికలలో ఏపార్టీకి మద్దతు ఇవ్వాలి, ఏ పార్టీని గెలిపించాలి, రాజకీయాలను ఎలా ప్రక్షా ళన చేయాలి అనే అంశాలపై ఈ నెల 5వతేదీ హైదరాబాద్‌లోని హోటల్ అశోకాలో బీసీల రాజకీయ మేధోమథనం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ఒకే పవర్ ఎక్స్ఛేంజీ, ఒకే రేటు

## సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీకి కేంద్రం సూచన

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** దేశంలోని ఒకే పవర్ ఎక్స్ఛేంజీ, ఒక్కటే రేటు ఉండేలా చర్యలు తీసుకోవాలిన కేంద్రం సూచించింది. ఇందుకుగాను పవర్ ఎక్స్ఛేంజీలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ (సిఇఆర్‌సి)కి కేంద్రం సూచించింది. లదేశంలోని అన్ని ప్రాంతాలు ఇప్పటికే కలిసి ఉన్నాయని, ఇప్పటికే ఒకే మార్కెట్, ఒకే ధర ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్ఛేంజీలను కూడా కలపాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలోని బహుళ పవర్ ఎక్స్ఛేంజీలను కలిపే ప్రక్రియను ప్రారంభించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

ఇది ట్రేడింగ్ ఫ్లాట్ ఫారమ్‌ల వద్ద విద్యుత్ ధర ఆవిష్కరణలో ఏకరూపతను నిర్ధారించడానికి ప్రయత్నించే విధానానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం దేశంలో మూడు పవర్ ఎక్స్ఛేంజీలు ఉన్నాయి. వీటిలో ఇండియన్ ఎలక్ట్రిసిటీ ఎక్స్ఛేంజ్ (ఐఇఎక్స్), పవర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (పిఎక్స్ఐఎల్), హిందుస్తాన్ పవర్ ఎక్స్ఛేంజ్ (హెచ్‌పిఎక్స్) ఉన్నాయి. ప్రస్తుతం ప్రతీ ఎక్స్ఛేంజీలో రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన కొనుగోలుదారులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన (జెన్‌కో) విక్రేతలు కరెంటుకు సంబంధించిన లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. అంతేకాకుండా వేటికవే వివిధ రేట్లకు విద్యుత్‌ను విక్రయిస్తున్నాయి.

కొన్ని ఎక్కువ, మరికొన్ని తక్కువ ఇలా ఒక రేటు లేకుండా విద్యుత్ విక్రయాలు చేస్తున్నాయి. ఈ పవర్ ఎక్స్ఛేంజీలన్నింటినీ ఒకే చోటకు చేర్చడం ద్వారా విద్యుత్ ధరలు ఒకే రీతిన ఉంటాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు.

కాళ్ల పారాణి ఆరకముందే..

# తమిళనాడులోని తూత్తుకుడిలో నూతన వధూవరుల పరువు హత్య



**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తమకు ఇష్టంలేని పెళ్లి చేసుకున్నారని నూతన వధూవరులను దారుణంగా హత్య చేసిన సంఘటన తమిళనాడులోని తుత్తుకుడిలో ఇటీవల జరిగింది. పారాని ఆరకముందే.... పెళ్లయిన మూడు రోజులకే నవజంటను స్వయాన పెళ్లి కూతురు తండ్రి మరో 5 మందితో కలిసి హత్య చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. తుత్తుకుడి చెందిన ఎం కార్తీక, వి మురుగేషన్ గడచిన రెండేళ్లుగా ప్రేమించు కుంటున్నారు. మూడు రోజుల క్రితం అక్టోబర్ 30 న పెళ్లి చేసుకున్నారు. వారి పెళ్లి కార్తీక తండ్రికి నచ్చలేదు. దీంతో అల్లుడిని హత్య చేయాలని నిర్ణయిం చు కున్నారు. నవ జంట పెళ్లి కొడుకు ఇంట్లో ఉందన్న సమాచారం తెలుసుకుని గురువారం మారణాయు ధాలతో ఇంట్లోకి చోరబడి అల్లుడు మురుగేషన్‌తో పాటు కూతురు కార్తీకను కూడా విచక్షణారహితంగా పొడిచారు. మురుగేషన్, కార్తీక ఘటనాస్థలంలోనే చనిపోయారని పోలీసులు తెలిపారు. హత్యానంతరం నిందితులు పరారయ్యారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ టీంలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## భద్రత పెంపుదల కోసం డిజిపికి రేవంత్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల వేళ హైకోర్టు ఆదేశాల మేరకు తనకు వెంటనే 6 ప్లస్ 6 భద్రత కల్పించాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిజిపి అంజనీ కుమార్‌కు శుక్రవారం లేఖ రాశారు. ఈ విషయంలో ఏ మాత్రం తాత్సారం జరిగినా తాను హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తానని ఆయన తన లేఖ లో వివరించారు. తనకు గతంలోవున్న 2ప్లస్2 భద్రతను కూడా గత జూలైలో తొలగించారని దీనిపై తాను హైకోర్టును ఆశ్రయించి 6 ప్లస్ 6 భద్రత కోసం ఆ దేశాలు పొందానని ఆయన తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు తనకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన పోలీసు శాఖ ఇప్పుడు ఈ విష యాన్ని కావాలని పక్కన పె ట్టిందని ఆయన తెలిపారు. హైకోర్టు ఆదేశానుసారం తనకు తగిన భద్రత కల్పించాలని ఆయన కోరారు.

# మొదలైన నామినేషన్లు

≫ ఇవ్వలేదు. దీంతో బిఆర్‌ఎస్‌లో తమకంటే తమకే బి ఫాం దక్కుతుందని ఒకరిపై ఒకరు అంతర్గత పోరు చేస్తున్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో బిఆర్‌ఎస్ అభ్యర్థితి తానేనంటూ ప్రేమలత పల్లయ్య మద్దతుదారులతో కలిసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ గడువు ముగిసేలోపు సమర్పిస్తామని చెప్పారు. నిర్మల్ బిజెపి అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా పలు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ సమర్పించారు. నామినేషన్ పత్రాలపై పూజలు చేసేందుకు బిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు సొంత జిల్లా పర్యటనకు వెడుతున్నారు. దీంతో ఎన్నికల ప్రచారానికి ఒకరోజు విరామం ప్రకటించారు.

సిద్దిపేట జిల్లాలో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాలలో మొదటి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. గజ్వేల్ నియోజకవర్గంలో మాత్రం సిఎం కెసిఆర్‌పై పోటీ చేయడానికి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియలో ఈసారి అభ్యర్థులు వారి నేరాల చిట్టాను స్పష్టంగా పేర్కొనాలని ఇసి కొత్త నిబంధన విధించింది. ఈ నేరాల వివరాలను మూడు దఫాలు వార్తా పత్రికల్లో యథాతథంగా ప్రచురించాలని తెలిపింది. ఒకవేళ అభ్యర్థి జైలులో ఉంటే అక్కడి అధికారుల ఎదుట ప్రమాణం చేసి, వారి ధృవీకరణతో పత్రాలు పంపాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో నామినేషన్ సమర్పించినా అభ్యర్థి ఆ ప్రతిపై సంతకం చేసి నిర్దిష్ట గడువులోగా రిటర్నింగ్ అధికారికి అందించాల్సి ఉంటుంది. విదేశీ ఓటర్లు అక్కణ్ణుంచే నామినేషన్ దాఖలు చేస్తే అక్కడి రాయబార కార్యాలయాలు, కాన్సుల్ కార్యాలయాల్లో ప్రమాణం చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అభ్యర్థికి 10 మంది ప్రతిపాదించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతిపాదకులంతా అదే నియోజకవర్గానికి చెందినవారై ఉండాలి. నామినేషన్‌తో పాటు... అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ పత్రాలన్నీ రిటర్నింగ్ అధికారి నోటీసు బోర్డుపై ఉంచాలి. అభ్యర్థుల అఫిడవిట్‌లను 24 గంటల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అఫిడవిట్‌లో ఏవైనా కాళీలుంటే... ఆర్వో సదరు అభ్యర్థులకు నోటీస్ జారీ చేయాల్సి ఉంటుంది. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసినట్లయితే దాన్ని వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి. నామినేషన్ల దాఖలు సమయం నుంచే అభ్యర్థులు చేసే ఖర్చు ఎన్నికల వ్యయం పరిధిలోకి వస్తుంది. అప్పట్నుంచి అన్ని వివరాలు అభ్యర్థి నమోదు చేసి అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలు చేశారు.

# బాసరకు త్వరలో మరో 50 కోట్లు

### 50 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
### భైంసా 'ప్రజా ఆశీర్వాద సభ'లో సిఎం కెసిఆర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలకు గుర్తింపు లభించిందని, ఇందులో భాగంగానే బాసర గోదావరి వద్ద పుష్కరాలు నిర్వహించామని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా భైంసాలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభను ప్రసంగించారు. లోకల్ ఇష్యూస్‌కు ప్రాధాన్యత ఇస్తూ మాట్లాడారు. బాసర ఆలయ అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేశామని, మరో రూ.50 కోట్లు కూడా త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. బాసరను ప్రసిద్ధ క్షేత్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ముధోల్ నియోజకవర్గానికి వరప్రదాయినిగా మారే కాళేశ్వరం 28వ ప్యాకేజీ హైలెవల్ కెనాల్ పనులను పూర్తిచేసి 50 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఈ కాలువ పనులు ఆలస్యమయ్యాయన్నారు. గడ్డెన్నవాగు ప్రాజెక్టుతో ఈ ప్రాంతంలో వ్యవసాయ స్థిరీకరణ జరిగిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో విఠల్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ప్రతీ నిత్యం ప్రజల బాగోగులు, సంక్షేమం కోసం పరితపించే విట్టల్‌రెడ్డిని ఎన్నుకుంటే మీకు మరింత మంచి జరుగుతుందన్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం తన దగ్గరకు చాలా సార్లు నా దగ్గరకు వచ్చి మీ సమస్యలను విన్నవించేవారని, ప్రజలు సమస్యల కోసం విట్టల్‌రెడ్డి దగ్గరకు వచ్చినప్పుడు మీ సమస్యలు వెంటనే పరిష్కరించే దిశగా నా దృష్టికి తీసుకువచ్చేవారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విట్టల్‌రెడ్డితో పాటు బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన రమాదేవి, బాసర మండలం కిర్గుల్ సర్పంచ్ సుధాకర్‌రెడ్డిలు సన్మానించారు. అనంతరం విఠల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలే తనను మరోసారి గెలిపిస్తాయని ఆయన అన్నారు. భైంసాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు.

నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భైంసాకు ఐటిఐ కాలేజీతో పాటు రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాల నిర్మాణం, పల్సి నూతన మండలం ఏర్పాటు గుండేగాం నిర్వాసితులకు పూర్తిస్థాయి భరోసా వలస వచ్చిన ఎస్టీలకు కుల ధృవీకరణపత్రాలను అందజేయాలని సీఎంకు విన్నవించారు. బీడీ కార్మికులకు కటాఫ్ తేదితో సంబంధం లేకుండా ఆసరా పింఛన్లు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు రద్దవుతాయని అన్నారు. గురుకుల మైనార్టీ బాలికల స్కూళ్ల ఏర్పాటుకు ఆయన విన్నవించారు.

28 ప్యాకేజీ కెనాల్ పనులను సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం చాలా అభినందనీయమైన విషయమన్నారు. ప్రతీ ఇంటికి ఏదో ఒక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రజలు ఆలోచించి, అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూస్తున్నారని అన్నారు. ఒకవేళ కాంగ్రెస్‌కు ఓటువేస్తే మళ్లీ పాతకాలంలో మాదిరిగానే కరెంటు కోతలు, రైతులకు కష్టాలు మొదలవుతాయని అన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. ఇందులో బీఆర్‌ఎస్ నాయకులు శ్యాంసుందర్, సూర్యంరెడ్డి, మురళీగౌడ్, రమాదేవి, జెకె పటేల్, రాముతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



శుక్రవారం నిర్మల్ జిల్లా భైంసాలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్




# యధావిధిగా చంద్రబాబు బెయిలు షరతులు

### రాజకీయ ర్యాలీల్లో పాల్గొనరాదు
### మీడియాతో మాట్లాడకూడదు: హైకోర్టు తీర్పు

**విజయవాడ, నవంబరు 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల్లో ఇచ్చిన ప్రతి షరత్తును పాటించి తీరాల్సిందేనని ఏపీ హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు స్పష్టం చేసింది. బెయిల్ షరతులను వక్రీకరించి వివరించే విధానాలపైన చంద్రబాబు న్యాయవాదులు సమన్వయంతో వ్యవహరించాలని హైకోర్టు వెల్లడించింది. హైకోర్టులో న్యాయవాదుల మధ్య వాద, ప్రతి వాదనలు సాధారణ న్యాయ ప్రక్రియని హైకోర్టు వ్యాఖ్యానించింది.

ఈ సందర్భంలో కొన్ని అంశాలపై చట్టబద్ధంగానే స్పష్టత కోసం ప్రశ్నలు వేస్తోంది. వీటికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రచా రం చేయడం సరికాదని న్యాయస్థానం వ్యాఖ్యానించినట్లు సమాచారం. స్కిల్ స్కామ్ అంశాలను మీడియాతో మాట్లాడటం, రాజకీయ ర్యాలీల్లో పాల్గొన వద్దనే అంశాల్లో ఇచ్చిన ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. లేని పక్షంలో మధ్యంతర బెయిల్ రద్దు అంశంపై నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించింది. అయితే చంద్రబాబు బెయిల్ షరతులను పాటిస్తున్నారా? లేదా అనే అంశంపై ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణకు సీఐడీ ప్రత్యేకంగా అనుమతికోరడం సరికాదని వ్యాఖ్యానించి, ఈ అభ్యర్థనను తోసి పుచ్చింది. చంద్రబాబు బెయిల్‌పై అదనపు షరతులు విధించాలంటూ సీఐడీ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువరించింది. స్కిల్ స్కామ్ కేసు అంశాలపై గతంలో ఇచ్చిన అన్ని షరతులు అన్ని పాటించాల్సిందేనన్నారు.

# గచ్చిబౌలి ఎఐజి నుంచి చంద్రబాబు డిశ్చార్జి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయన్ను డిశ్చార్జి చేశారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. రాజమండ్రి జైలులో అసౌకర్యాలతో... చంద్రబాబు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డారు. చంద్రబాబుకు గతంలో కంటి వైద్య చేసిన హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు చెందిన వైద్య నిపుణులు... ఆయనకున్న కంటి సమస్యలు, చేయాల్సి న చికిత్స, తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి ఓ నివేదికలో వివరించారు. కంటిలో శుక్లాలు ఏర్పడ్డా యని... ఎడమ, కుడి కంటి చూపుల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉన్నందున 3 నెలల్లో కుడి కంటి శుక్లానికి కూడా సర్జరీ చేయాలని సూచించారు. అది కూడా ఇంట్రా ఆక్యులర్ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ... గ్లకోమా వైద్య నిపుణుల పర్యవేక్షణలో, అన్ని వసతులూ ఉన్న ఐ ఇనిస్టిట్యూట్‌లోనే చేయాల్సి ఉంటుదని తెలిపారు. జైలులో ఉన్న సమయంలో కంటి సమస్య మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి వెళ్లనున్నారు. అక్కడే క్యాటరాక్టు సమస్యకు వైద్యులు చంద్రబాబుకు శస్త్రచికిత్స చేసే అవకాశం ఉంది.

### బిఆర్‌ఎస్‌కు మద్దతుగా నేడు న్యాయవాదుల సమ్మేళనం

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) పార్టీకి మద్దతుగా శనివారం న్యాయవాదుల సమ్మేళనం జరగ నుంది. నగరంలోని జలవిహార్‌లో ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమ్మేళనానికి రాష్ట్ర మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేటీఆర్‌తో పాటు ప్లానింగ్ కమిషన్ వైస్‌ఛైర్మన్ బి వినోద్ కుమార్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు పాల్గొంటారు. బీఆర్‌ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం జరుగుతోంది.

### ఈ ఎన్నికల్లో ప్రజలు గెలుస్తారు..
# ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుంది

### బిఆర్‌ఎస్ పాలకులకు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి
### కాంగ్రెస్ పార్టీ మాత్రమే తెలంగాణ ప్రజల కలలను నిజం చేస్తుంది
### షర్మిల కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం సంతోషం: సిఎల్‌పి నేత భట్టి



శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న ఈ ఎన్నికలలో ప్రజలు గెలుస్తారని ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోసపూరితమైన ప్రకటనలు చేసి ప్రజలను కలల ప్రపచంలోకి నెట్టి వారి చావులకు కారణం అవుతున్న బిఆర్‌ఎస్ పాలకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ మండలం బోరోజ్ గ్రామంలో రమాకాంత్ అనే యువకుడు దళితబంధు రాకపోవడంతో రాకపోవడంతో నా చావుకు సిఎం కారణం అంటూ సుసైడ్ లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్న సంఘటకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. పాలకులు ప్రజల బాగోగుల గురించి ఆలోచించాలన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలని బలమైన కోరిక ఉండాలన్నారు. సమాజం ఏమైనా పర్వాలేదు, నేను బాగుండాలి, నా పార్టీ బాగుండాలి, నా పార్టీ అధికారంలో ఉండాలనే భావనతో పరిపాలించే పాలకులు కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉండటం దౌర్భాగ్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 92శాతం ఉన్న దళిత, గిరిజన, మైనార్టీ, బలహీర వర్గాల ప్రజల బాగోగుల గురించి ఆలోచన చేసి, ప్రణాళికలు తయారు చేసి వాటికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాల్సి న పాలకులు ప్రజలను కలల ప్రపంచంలోకి నెట్టి అందులోంచి లబ్ది పొందుతూ బతుకుతున్నారన్నారు. ప్రజలు మాత్రం చనిపోతున్నారన్నారు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తామని చెప్పి ఎన్నికల్లో ఓట్లు వేయించుకన్నారు. దళిత సిఎం అన్నారు. బడ్జెట్‌లో రూ.17,700 కోట్లు లెక్కలు చూపించారన్నారు. కనీసం రూ.300కోట్లు కూడా ఖర్చు చేయాలన్నారు. మోసపూర్తి ప్రకటనలు చేసి ఓట్లు పొంది బిఆర్‌ఎస్ పాలకుల అధికారంలోకి కూర్చోని అధికారం అనుభవిస్తున్నారన్నారు. కలలు నెవరేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.

రాష్ట్ర ప్రజలు తెలంగాణ కోసం కన్న కలలు, బిఆర్‌ఎఎస్ పాలనలో నెరవేలేదన్నారు. కాంగ్రెస్ మాత్రమే తెలంగాణ ప్రజల కలలను నిజం చేస్తుంది. ఈ ఎన్నికల్లో ప్రజలు గెలుస్తారు, ప్రజా ప్రభుత్వమే ఏర్పాటుతుంది. తెలంగాణలో ప్రజల ప్రభుత్వం తీసుకువస్తామని రాహుల్‌గాంధీ చెప్పిన మాటలను విశ్వసించాలన్నారు. కెసిఆర్, కెటిఆర్, కవిత, హరీష్‌రావు చేస్తున్న గోబెల్స్ ప్రచారాలను నమ్మవద్దని, వారి వాగ్దానాలు నమ్మవద్దన్నారు. వామపక్షాలతో మాట్లాడామని, వారి పొత్తుల అంశం జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుందని, తగిన సమయంలో జాతీయ స్థాయి నాయకులు ప్రకటిస్తామన్నారు.

వైఎస్ షర్మిల కాంగ్రెస్‌కు మద్దతు పలకడం సంతోషం అన్నారు. వైఎస్సార్ కూతురుగా కాంగ్రెస్‌కు నష్టం జరగకూడదనే ఆమె నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆమెకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. రాహుల్‌గాంధీ జాతీయ నాయకుడు ఎక్కడ పోటీ చేయాలనేది ఏఐసిసి నిర్ణయిస్తుందన్నారు.

రాహుల్‌గాంధీ ఎక్కడ పోటీ చేయాలనేది అసదుద్దిన్‌కు అవసరం లేదన్నారు. ఆయన ఎంఐఎం అభ్యర్థులను చూసుకుంటే సరిపోతుందన్నారు. మేము ఎక్కడెక్కడ పోటీ చేయాలి అనేది సిఈసి నిర్ణయం చేస్తుందన్నారు.

## హైదరాబాద్‌లో కల్లు కాంపౌండ్లపై నార్కోటిక్ బ్యూరో దాడులు

### కల్తీ కల్లు తయారుచేస్తున్న 69 కాంపౌండ్ల సీజ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో వున్న కల్లు కంపౌండ్లపై నార్కోటిక్ బ్యూరో అధికారులు శుక్రవారం ఆకస్మికంగా దాడులు చేశారు. కల్తీ కల్లు తయారు చేస్తున్న 69 కంపౌండ్లను ఈ సందర్బంగా అధికారులు జప్తు చేయడంతో పాటు వాటికి సీలు వేశారు.

కొన్ని కంపౌండ్లలో ఆల్ఫ్రాజోలం, నిమ్మ ఉప్పు, మినప్పి ండి మిశ్రమంతో కృత్రిమంగా కల్తీ కల్లును తయారు చేస్తున్నట్లు అందిన ఫిర్యాదుల మేరకు స్థానిక పోలీసులతో కలిసి నార్కోటిక్ బ్యూరో అధికారులు దాడులు నిర్వహిం చారు. ఈ సందర్బంగా కల్తీ కల్లు తయారు చేస్తున్న కల్లు కంపౌండ్లలోని కల్లును కొంతమేర సేకరించి వాటిని ఫోరెన్సిక్ లాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపారు. దాడుల స మయంలో ఎక్కడా కల్లు కంపౌండ్ల నిర్వాహకులు ఎక్కడా గొడవలకు పాల్పడకుండా వుండేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కల్తీ కల్లు తయారు చేస్తున్న క ల్లు కంపౌండ్ల నిర్వాహకులపై నార్కోటిక్ బ్యూరో అధికారులు కేసులు నమోదు చేయడంతో పాటు వీటి లైసెన్స్‌లను రద్దు చేయాలని అబ్కారీ శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

# కెటిఆర్ గన్నేరు పప్పు

≫ చెప్పిన నీళ్ళు వచ్చాయా పల్లెలకు నిధులు వచ్చాయా అని ప్రశ్నించారు. ఆంధ్రాలో పార్టీ సర్వం కోల్పోయినా న్యాయం ధర్మంవైపు నిలబడాలని సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని రేవంత్ వెల్లడించారు. లెక్కలు వేసుకుని స్వార్థం చూసుకుంటే వందమంది కెసిఆర్‌లు వచ్చినా తెలంగాణ ఏర్పడేదికాదు. శ్రీకాంతచారి లాంటి అమరుల త్యాగాలను సోనియాగాంధీ గుర్తించారు. అందుకే సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారు. దశాబ్దాలు గడిచినా నీళ్ళు నిధులు సాధించుకున్నామా ఒక్కసారి ఆలోచన చేయాలి. రాచరికపోకడలు కనిపించేలా సర్కార్ ముద్ర ఉంది. త్యాగాలను గుర్తించేలా ఉండాలి కానీ అలా లేదు. ఉద్యమంలో టిజి అని రాసుకుంటే కెసిఆర్ వచ్చాక టిఆర్‌ఎస్ కనిపించేలా టిఎస్ రాసిండు. తెలంగాణ తల్లికూడా భుజకీర్తులతో కనిపిస్తుందన్నారు. కెసిఆర్ వచ్చాక రాష్ట్రంలో పాలన తీరు మారిందని ప్రజాసంఘాలకు అఖిల పక్షనేతలకు ప్రాధాన్యత లేదని రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. అసెంబ్లీ హాల్‌లో కూడా ప్రతిపక్షనేత సీట్లు మార్చినారు. మీడియాపై ఆంక్షలు పెట్టినారు. సచివాలయంలోకి కూడా వెళ్ళకుండా నిలివేశారు. ప్రతిపక్షాలను కూడా సచివాలయంలోకి వెళ్ళనివ్వడంలేదు. అనుమతి అడుగుతున్నరు. తెలంగాణ ఉద్యమసయంలో కూడా ఇలాంటి పరిస్థితి లేదు. నియంతకంటే ఎక్కువ గా కెసిఆర్ వ్యవహరిస్తున్నారు. కెసిఆర్ నియంతతోపాటు క్రిమినల్ పొలిటీషియన్. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి దాపురించింది. కెసిఆర్ ఇచ్చిన హామీలు చాలా వరకు అమలు కాలేదు. తెలంగాణ దేశానికి ఆదర్శం అని ఇపుడు కర్నాటకలో ఇది చేయడంలేదు అంటూ చూపెడుతన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలవడం ద్రోహం, నేరం అంటున్నారని మరి బిజెపి గెలవాల అని ప్రశ్నించారు. బిజెపి బిఆర్‌ఎస్ ఒక్కటే అని ఆయన అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి మూలం కాంగ్రెస్ విధానాలు మాత్రమే అనిఅన్నారు. మూసి ప్రక్షాళన అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు రాచకొండగుట్టలు పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దే ప్రణాళిక వుందని తెలిపారు. 2050 నాటికి తెలంగాణ సమగ్ర అభివృద్ధి నివేదికతో కూడిన మాస్టర్ ప్లాన్ తయారు చేశామని తెలిపారు. హైదరాబాద్ ఐటికి పునాదివేసింది కాంగ్రెస్ మాత్రమే నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ఐటి ప్రారంభించారు. మూసిరివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసే అద్భుత ప్రణాళిక కాంగ్రెస్ తయారించింది. అర్బన్ సెమి అర్బన్‌రూరల్ తో హైదరాబాద్ కు కనెక్టివి ఇవ్వనున్నామన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచానికే తమమానికంగా మారుస్తామన్నారు,. కెసిఆర్ గురించి తాను ఏమి చెప్పనవసరంలేదు. తెలంగాణలోని అన్ని వర్గాలను మోసం చేశారు. చివరకు జర్నలిస్టులను కూడా మోసం చేశారు. కెసిఆర్ పెట్టిన తెలంగాణ తల్లి శ్రీమంతుల తల్లిని చూపించారు. తెలంగాణ తల్లి ముఖంలో దర్పం ప్రేమ తానయగం ఉండాలన్నారు. మేడిగ్డ స్థంబం మూడుగు అడుల మేరకు కుంగిందని అన్నారు. పిల్లర్ దిగువ ఇసుక ఉందన్న విషయం నీటిపారుదల శాఖ అధికారులకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజిల జాయింట్‌లో గ్యాప్ పెరిగింది. ఒక మీటరు కుంగింది అని అధికారులే తెలిపారు. కెటిఆర్ మాత్రం ఏవేవో మాట్లాడుతున్నారు. మేం తప్పుచెప్పడంలేదు అఖిల పక్షంను తీసుకెళ్ళుదాం ప్రాజెక్టుకుంగిందో లేదో వాళ్ళే బెబుఉతారు అని ఆయన సవాల్ విసిరారు. బిఆర్‌ఎస్ నేతలవిలాజిక్‌లేని వాదనలు కెసిఆర్ పాపాల వల్ల మేడిగడ్డ బ్యారేజి కూలిపోయింది. ఓటుకు నోటు పెంచిది కెసిఆర్ అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ హాయాంలో ఏర్పాటు చేసిన స్కూళ్ళు కెసిఆర్ హాయాంలో మూసివేయబడ్డాయి. టీచర్‌నియామకాలు చేపడుతాం.

**ధరణిలో కెసిఆర్ కుటుంబం దళారులు**

ధరణిపోర్టల్ పేరుతో కెసిఆర్ ప్రభుత్వందళారిగా మారింది. ధరణిలో ఆయన కుటుంబం కూడా దళారులుగా వ్యవహరిస్తున్నది. ధరణిపేరుతో రికార్డులు జిల్లాలకు తరలించారు. ధరణిని ఎట్టి పరిస్థితిలో రద్దుచేస్తాం. దానికంటే మెరుగైన విధానం అమలు చేస్తాం. ధరణి నిర్వహించే బహుళజాతి కంపెనీ చేతిలో రికార్డులు వుండటం సరికాదు. తెలంగాణ సెంటిమెంటు నిద్రలేని కిసిఆర్ 2018లో కూడా లబ్ది పొందారు. బిజెపి, ఎంఐఎం, బిఆర్‌ఎస్ కూటమి ఒకవైపు కాంగ్రెస్ కోదండం కలిస్తే కమ్యూనిస్టులు, ప్రజాసంఘాలు ఒకవైపు ఉన్నాయి.

# రామ్‌చరణ్‌కు అరుదైన గౌరవం

ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్స్ సంస్థ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌ను యాక్టర్స్ బ్రాంచిలోకి స్వాగతించింది.. ఈసారి ఆస్కార్ వేడుకల్లో ఆర్‌ఆర్‌ఆర్ చేసిన సందడి, రామ్‌చరణ్ మీద వచ్చిన ప్రకటనలు తెలిసిందే.. ప్రపంచ వ్యాప్తంగా రామ్‌చరణ్ పేరు మార్మోగిపోయింది.. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటు నాటు సాంగ్‌కు బెస్ట్ ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఆస్కార్ అవార్డు వచ్చిన




సంగతి తెలిసిందే.. 94వ ఆస్కార్ వేడుకల్లో ఆర్‌ఆర్ తన మార్క్ చేసింది.. అంతేకాదు తన అద్భుతమైన నటనతో రామచరణ్ సైతం ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించుకున్నారు.. ఇపుడు ఆయన్ని యాక్టర్స్ బ్రాంచ్‌లోకి తీసుకుని తగిన స్థానాన్ని ఇచ్చారు. ఈ మేరకు అకాడమీ సోషల్‌మీడియాలోపోస్ట్‌చేసింది.. ఎంతోఅంకితభావంతో ఈ నటులు ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారని, ఎన్నో సినిమాల్లో వారి నటనతో పాత్రలకు ప్రాణం పోశారని పేరొనకంటూ రామ్‌చరణ్‌తోపాటు మరికొంత మంది హాలీవుడ్ నటుల పేర్లను ప్రకటించింది.

# ఫ్యాన్స్‌కోసం దీపావళి సర్‌ప్రైజ్

ఈ దీపావళికి, ఈ పండుగ సీజన్‌లో గొప్ప యాక్షన్, అడ్వెంచర్ పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించటానికి సిద్ధంగా ఉన్న మార్వెల్ స్టూడియో ది మార్వెల్స్ నవంబర్ 10న విడుదల కానుంది.. దీనిపై భారీ అంచనాలుఏర్పడ్డాయి.. సూపర్‌స్టార్ సమంత హైదరాబాద్‌లో జరిగిన ఒక గ్రాండ్ ఈవెంట్ లో భారతీయ అభిమానుల కోసం ప్రత్యేక వీడియోను విడుదల చేసి అభిమానుల్లో జోష్‌ను పెంచేశారు.. అలాగే దానికి సంబంధించిన దేశవ్యాప్తంగా నవంబర్ 4న అన్ని ఫార్మాట్లలో ముందస్తు బుకింగ్స్ ప్రారంభమవుతాయని ప్రకటించారు. 2019 బ్లాక్ బస్టర్ హిట్ కెప్టెన్ మార్వెల్ కోసం మార్వెల్ స్టూడియోస్‌లోఅమె చిరస్మరణీయమైన అనుబంధం తర్వాత ఎల్లపుడూ నిజమైన బ్లూ సూపర్‌హీరోఅభిమాని అయిన సమంత సినిమా కోసం తన ఉత్సాహాన్ని తన అసమానమైన శైలిలో ప్రేక్షకులతోపంచుకుని, వారిని స్వాగతించటానికి తిరిగి వచ్చింది.. సమంత హైదరాబాద్‌లో ది మార్వెల్స్ కోసం ప్రత్యేక వీడియోను ఆవిష్కరించినపుడు ఆమె తన సూపర్ హీరోగురించి తన ఎక్సయిట్‌మెంట్ తెలియజేసింది.. కెప్టెన్ మార్వెల్ ఎపుడూ నాకు అత్యతం ఇష్టమైన సూపర్ హీరోలు అని పేర్కొంది. అవెంజర్, ఈ ఎపిక్ దీపావళి ఎంటర్‌టైనర్ కోసం మరోసారి మార్వెల్ ఇండియాతో జతకట్టటాన్ని నేను థ్రిల్‌గా ఫీలవుతున్నానని తెలిపింది.. ఒకరు కాదు ముగ్గురు శక్తివంతమైన సూపర్ హీరోలు ఈ సారి చెడుపై సాగించే అంతిమ యుద్ధంలో పోరాడుతున్నారని పేర్కొంది..ఈ దీపావళికి పెద్ద స్క్రీన్‌పై చూడటానికి ఎదురుచూస్తున్నానని పేర్కొంది.



# ప్రేక్షకులకు ధన్యవాదాలు: ప్రదీప్ మద్దాలి

సత్యదేవ్ హీరోగా 47 డేస్ అనే థ్రిల్లర్ ద్వారా దర్శకుడిగా పరిచయం అయిన ప్రదీప్ తన రెండో ప్రాజెక్టుగా సర్వం శక్తి మయం అనే సిరీస్‌కు దర్శకత్వం వహించారు. దీనికి కథను అందించిన రవి క్రియేటర్‌గా వ్యవహరించారు. ప్రదీప్‌దర్శకత్వం వహించారు. ఆహాలో విడుదలైన 10 ఎపిసోడ్స్ సిరీస్ శక్తి పీటాలు , హిందూ మతంలోని విశిష్టతను తెలియజేసే విధంగా ఆసక్తికరంగా రూపుదిద్దుకుంది.. ఈసందర్భంగా విడుదలైన సర్వం శక్తిమయం విశేష ఆదరణతో ఓటిటిలో దూసుకుపోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు ప్రదీప్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. మాది రాజమహేంద్రవరం, నేను ఇంజనీరింగ్ అక్కడచేశాను.. ఆ తర్వాత ఐదేళ్లు ఐటిలోపనిచేశాను... తర్వాత రామ్‌గోపాల్‌వర్మ గారితో, పూరి జగన్నాథ్‌గారితో పరిచయంఏర్పడింది.. నేను పూరి గారి వద్ద పనిచేశాను.. తర్వాత 47 డేస్ తో దర్శకుడిగా మారాను.. ఇలాంటి కథ చేయటం పెద్ద బాధ్యత.. రవిగారు పరిచయంతో ఆయన ఏమన్నా ప్రాజక్టును డిస్కస్ చేయటానికి పిలిచేవారు. సర్వం శక్తి మయంకు రవిగారు క్రియేటర్.. ఆయన ఈఐడియా చెప్పినపుడు నాకు బాగా నచ్చింది.. చాలా మంచి అవకాశం అని వెంటనే చేస్తానని అన్నాను. రవి, హేమంత్ మధుకర్ వంటివారు చాలా రోజుల నుంచి దీనిపై వర్క్ చేస్తున్నారు. కొన్ని కారణాల వల్ల వాళ్లు చేయలేకపోయారు. తర్వాత నేను ఎంటర్ అయ్యాను. ప్రాజెక్టు స్కిల్ చాలా పెద్దది.. వర్కింగ్ డేస్ తక్కువ. 58 రోజుల్లో చేశాం కానీ లొకేషన్స్ కోసం చేసిన ట్రావెల్ , రెక్కీ ఇవన్నీ బాగా సమయం తీసుకున్నాయి... వీళ్లందరూ ఉన్నారు కాబట్టి అవన్నీ చేయగలిగాం., మాకు అద్భుతమైన నటీనటులు దొరికారు. ప్రియమణిగారు, సంజయ్ సూరిగారు, సమీర్ సోనిగారు,ఆశ్లేష ఠాకూర్,...వంటి యాక్టర్లు ఉండటంతో నా పని చాలా సులువైంది. అమ్మవారి శక్తి పీఠాల కథను ఇందులోచెప్పాం.. దక్షయజ్ఞం జరుగుతున్నపుడు సతీదేవి తండ్రి, తన భర్త శివుడిని పిలవకుండా అవమానించినందుకు అవమాన భారంతో అదే హోమగుండంలో ఆవిడ ఆత్మాహుత చేసుకున్నపుడు కోపంతో ఉన్న శివుడిని శాంతపరచటానికి శ్రీ మహావిష్ణువుని ప్రాధేయపడితే.. అమ్మవారి శరీరాన్ని ఖండించినపుడు ఆ శరీర భాగాలు పడ్డ ప్రాంతాలను మనం శక్తి పీఠాలుగా కొలుస్తాం.. రచయిత తోట ప్రసాద్‌గారు నాతో అష్టాదశ శక్తిపీఠాలను శక్తివంతమైనవిగా చెప్పారు.. శరీర భాగాలతోపాటు, ఆ రక్తంతో తడిసిన నేల అమ్మవారి శక్తితో నిండి ఉంది.. అందుకే భారత దేశం గొప్పది అయ్యింది.. ఇది నమ్మకం మీద ఆధారపడి ఉండే అంశం. తదుపరి ప్రాజెక్టు రామ్ తాళ్లూరి గారి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రతిష్టాత్మకంగా వెబ్‌సిరీస్ చేస్తున్నాను.. మిగతా వివరాలు త్వరలో చెబుతాను.



# విశ్వక్‌సేన్‌చే 'తెరచాప' ఫస్ట్‌లుక్

నవీన్‌రాజ్ సంకరపు, పూజా సుహాసిని శ్రీ కీలకపాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం తెరచాప. జోయన్ జార్జ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని అనన్యా క్రియేషన్స్, హరితవనం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై కైలాష్ దుర్గం నిర్మిస్తున్నారు. ఈచిత్రం టైటిల్‌ను మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ సినిమా కథ, కథ నం, టీజర్, నిర్మాణ విలువలు అన్ని విషయాలు నాకు తెలుసు అన్నారు. టైటిల్ డిజైనింగ్ చాలా బావుం ద న్నారు. సినిమా బాగా ఆడి మంచి విజ యం అందుకోవాలని కోరుకుం టున్నానని అన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్‌అని తెలిపారు.





లేటెస్ట్ ఫొటో షూట్ జాన్వీ కపూర్

# రోటి..కపడా..రొమాన్స్

రోటి కపడా రొమాన్స్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా అలరిస్తుందనే నమ్మకం ఉందని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు అన్నారు. తాజాగా ఆయన చిత్రం టైటిల్ లోగోను ఆవిష్కరించారు. యూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్ సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించారు.. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా,సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ హీరో హీరోయిన్లుగా నటించారు.. విక్రమ్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. 90శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, ఈ చిత్ర కథను విన్నానని, ఇలాంటి టైటిల్‌తో నేను ఓ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను తీద్దామని అనుకున్నానని అన్నారు. అయితే తమ సినిమాకు ఈ టైటిల్ యాప్ట్‌గా ఉంటుందని



అడిగితే, ఈ టైటిల్‌ను ఇచ్చినట్టు తెలిపారు. కొత్త నటీనటులతో, సాంకేతిక నిపుణులతో రూపొందుతున్న ఈచిత్రం కొత్తగా ఉంటుందని అనుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత వేణుగోపాల్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు మా సంస్థలో చాలా యూత్‌ఫుల్ చిత్రాలు చేశామని, ఆడియెన్స్ కూడా ఆ చిత్రాలను బాగా ఆదరించారని అన్నారు. మళ్లీ ఇలాంటి యూత్‌ఫుల్ సినిమా చేయాలనే ఆలోచనతో ఈ సినిమాను నిర్మించినట్టు తెలిపారు. ఇదొక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అన్నారు. అన్నిఎలిమెంట్స్ ఉంటాయన్నారు.. హర్ష నర్రా, సందీప్ రోజ్, తదితరులు నటిస్తున్నారు.

# 'తమిళ్‌లోకి ఎంట్రీ గర్వంగా ఉంది'

ప్రముఖ నిర్మాత స్రవంతి రవి కిశోర్ తొలిసారిగా తమిళంలో నిర్మించిన చిత్రం కీడ.. తెలుగులో దీపావళి పేరుతో అనువదించారు. ఆర్‌ఎ వెంకట్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పూ రాము, కాశీ వెంకట్ తదితరులు నటించారు. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న చిత్రమిది.. దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 11న తెలుగు,తమిళ రాష్ట్రాల్లో సినిమాను విడుదల చేస్తున్నారు.. దర్శకుడు వెంకట్ ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. సినిమా రంగంపై ఆసక్తితో 2003లో చెన్నైలో అడుగుపెట్టాను.. కానీ ఇక్కడ నాకు ఎవరూ తెలియదు. ఏం చేయాలో తెలియదు.సమయంలో ఓ స్నేహితుడి సహాయంతో దర్శకుడు వెళిల్ వద్ద ఆఫీస్ బాయ్‌గా చేరాను. అక్కడ నుంచే నా సినీ ప్రయాణం మొదలైంది..ఆ తర్వాత దర్శకత్వ శాఖలో చేరాలనే కోరితో మరో డైరెక్టర్ వద్దకు వెళ్లి అసిస్టెంట్‌గా చేరాను.. అలా కీలక మలుపుతిరిగింది.. అసోసియేట్ డైరెక్టర్‌గా ఎదిగాను.. ఈ క్రమంలో సినిమాను ఎలా తెరకెక్కిస్తారు ,ఎలా చేయాలి..దర్శకుడు ఎలా ఆలోచిస్తాడు.. ఇలాంటి విషయాలను గమ నిస్తూ నేర్చుకుంటూ వచ్చాను. దీపావళి విషయానికొస్తే.. అందులో ఎమోషన్స్‌కే ప్రేక్షకులు కనెక్ట్ అవతారనే విషయాన్ని నేను నమ్ముతాను..నా మైండ్‌లో దీపావళి కథకు సంబంధించిన ఆలోచన మొదలైంది.. పల్లెటూరు, అందులో మేకలు పెంచుకునే ఓ ముసలి వ్యక్తి మనవడు వారు ప్రేమగా పెంచుకునే మేక పిల్ల ఈ అంశాలను కనెక్ట్ చేస్తూ ఎమోషనల్‌గా ఒకథ రాసుకున్నాను. ఈ కథను రాసు కున్నపుడు దాని గురించి వేణు అని నాకు తెలిసిన నిర్మాతకు చెప్పాను. ఆయన దీన్ని స్రవంతి రవికిశోర్‌గారికిచెప్పారు.. వెంటనేఆయన నాకు టచ్‌లోకి వచ్చి పూర్తికథను ఆడియో రూపంలో పంపమన్నారు... పెద్ద హీరోలతో సినిమా చేసే నిర్మాతకు నా కథ ఏం నచ్చుతుందనే చిన్న డౌట్ మనసులో ఉండేది. అయినా కూడ అడిగారు కాబట్టి కథను నెరేట్ చేసి పంపా,. మరుసటి రోజే సినిమా చేద్దామని ఆయన అన్నారు. నా ఆనందానికి అవధుల్లేవు. రవికిశోర్‌గారి తొలి తమిళ చిత్రానికి నేను డైరెక్టర్ అని చెప్పుకోవటం గర్వంగా ఉంటుంది. ఇది నా రియల్ లైఫ్ కథ కాదు.. కానీ అందులోనూ తాత, అవ్వల పాత్రలను బేస్‌చేసుకుని తాతయ్య పాత్రలో నటిం చిన పూ రాము, అవ్వ పాత్రలను రాసుకున్నాను. పూ రాము ఇపుడు మన మధ్య లేరు. తదుపరి ప్రాజెక్టుగా ఎమోషనల్ పాయింట్‌తోనే ఒకథను సిద్ధం చేస్తున్నాను. స్రవంతి రవికిశోర్ గారికి లైన్ చెప్పా... ఆయనకు నచ్చింది..పూర్తికథను సిద్ధం చేయమన్నారు.. దీన్ని స్టార్ హీరోతోచేయాలనే ఆలోచన ఉంది.. కథంతా పూర్తయిన తర్వాత నిర్ణయం ఉంటుంది..



# 'భారతీయుడు' ఈజ్ బ్యాక్...

యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తోపాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం భారతీయుడు2. వీరిద్దరి కాంబినేషన్‌లో 1996లో వచ్చిన ఇండియన్ చిత్రాన్ని భారతీయుడుగా విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఈ మూవీకి సీక్వెల్‌గా ఇపుడు భారతీయుడు 2 రాబోతోంది.. శుక్రవారం ఈచిత్రం ఇంట్రో గ్లింప్స్‌ను మేకర్స్



విడుదల చేశారు.. తెలుగులో ఈ గ్లింప్స్‌ను పాన్‌ఇండియా స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో కమల్‌హాసన్‌తోపాటు హీరో సిద్ధార్థ్, ప్రియా భవానీ శంకర్, రకుల్‌ప్రీత్‌సింగ్, ఎస్‌జె సూర్య, బాబీ సింహా తదితరులు కన్పించారు..అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# 'విక్టరీ' వెంకటేష్‌చే 'బబుల్‌గమ్' ఫస్ట్ సింగిల్

రోషన్ కనకాల తొలి చిత్రం బబుల్ గమ్..రవికాంత్ పేరేపు దర్శకత్వం వహిస్తు న్నారు. ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధంగా ఉంది.. అగ్రహీరో వెంకటేష్ ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ ' హబీబీ జిలేబీ ' సాంగ్‌ను లాంచ్ చేశారు.. ఈసందర్భంగా వెంకటేష్ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీచరణ్ పాకాల మాస్, యూత్ ఆకట్టుకునే పెప్పీ ట్రాక్‌గా కంపోజ్ చేసిన ఈ పాట లీడ్ పెయిర్ డ్యాన్స్ ఫెర్ఫామెన్స్‌కు స్కోప్ ఇచ్చింది.. రోషన్ కనకాల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకున్నారు. పాపులర్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. కాసర్ల శ్యామ్ లిరి క్స్ మనుసుని హత్తుకునే ప్రేమకథ తో ఈచిత్రం రాబోతోంది.. సరికొత్త రొమాంటిక్ జర్నీగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది.. డిసెంబర్ 29న విడుదల కానుంది.



# అజయ్ భూపతి 'మంగళవారం' గీతం


ఆర్‌ఎక్స్ 100, మహాసముద్రం చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వం వహించిన చిత్రం మంగళవారం.. పాయల్ రాజ్‌పుత్ ,రంగం ఫేం అజ్మల్ అమీర్ జంటగా నటించారు.. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్‌ఘోష్, శ్రీతేజ్, శ్రవణ్‌రెడ్డి ఇతర ప్రధాన తారాగణం... ఈచిత్రానికి అజయ్ భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి.. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ సంయుక్తంగా నిర్మించారు. మంగళవారం సినిమాలో యువ దర్శకుడు తరుణ్ భాస్కర్ అప్పుడప్పుడు తాండ్ర ఆవకాయ తాండ్ర..



అంటూ సాగే ప్రత్యేక గీతం చేశారు..గణేష్.ఎ. రాసిన ఈ పాటను రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. తాజాగా సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు.. దర్శకుడు మాట్లాడుతూ, తరుణ్ భాస్కర్ ఈ సాంగ్ చేయటం ఓ స్పెషల్ అనాననరు. మాస్ గెటప్, లుంగీలో డ్యాన్స్ చేయటం మరోస్పెషల్ అన్నారు. కోనసీమలోని ఓ పల్లెటూరులో ఈ పాటను చిత్రీకరించారు. ఇదొక డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ అని చెప్పారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని ప్రయత్నంచేశామన్నారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందని అన్నారు.

# ప్రజల్లో మార్పును ఆకాంక్షిస్తూ 'జనం'

రానున్న ఎలక్షన్స్ ముందు దర్శకుడు వెంకటరమణ పసుపులేటి ప్రజలకు ప్రజల్ని ఒకసారి తెరపై పరిచయంచేసి ప్రజల్లో మార్పును ఆకాంక్షించి , రాసుకుని తెరకెక్కించిన చిత్రం జనం.. రాజకీయాలను, రాజకీయ నాయకుల్ని ప్రజలు ఏవిధంగా తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఘాటైన చర్చను రాజేసే ఈ సినిమా నవంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. కథతోపాటు, స్క్రీన్‌ప్లే, డైలాగులు కూడ రాసుకునివిఆర్‌పి క్రియేషన్స్ బ్యానర్‌పై




దర్శకుడు వెంకటరమణ పసుపులేటి ఈచిత్రాన్ని నిర్మించారు.. కథ విషయానికొస్తే.. ప్రతి తల్లి తన బిడ్డను గొప్ప లక్షణాలతో పెంచాలనుకుంటుంది. కానీ ఎలక్షన్స్‌లో ఓటు విషయానికి వచ్చేసరికి కులం, మతం, ప్రాంతం, డబ్బు లాంటి ప్రలోభాలకు లోబడి తప్పు దారిలో వెళ్లేలా చేస్తుంది... ప్రజలకు ఎంతోమంచి ఏయాలని రాజకీయాల్లోకి వచ్చే ప్రతి నాయకుడు ఈ తప్పుదారి పట్టిన ప్రజల ఓట్ల కోసం, ఎలక్షన్స్‌లో గెలవటం కోసం ఎలా తప్పు దారి పడుతున్నాడన్న దానిపై నడిచే గొప్ప కథ ఇందులో ఉంది.. సుమన్, అజయ్ ఘోష్, వంటి వారితోతోపాటు కిశోర్, వెంకటరమణ, ప్రగ్య నయన్, మౌనిక, లక్కీ జయవాని, రషీదా కీలకపాత్రల్లో నటించారు. పి.పద్మావతి సమర్పిస్తున్నారు డాక్టర్ సైమల్లి అరుణ్ కుమార్ సహనిర్మాతగా వ్యవహరించారు. చిన్న సంగీతం అందించారు.

# వేలమందినిదాటి పరిశోధనలో పురస్కారం




స్టెమ్ రంగాల్లోకి వేలమంది మహిళలను నడిపి.. ప్రతిష్ఠాత్మక 'విమెన్ ఆఫ్ ఇంపాక్ట్' పురస్కారాన్నీ అందుకున్నారు హిమానీ ఎర్నేని. బయాలజీలో పిహెచ్‌డి అందుకోవాల్సిన ఆమె. కంప్యూటర్స్ వైపు ఎందుకొచ్చారు? ల్యాబ్‌లో పరిశోధనల స్థానంలో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లపై ఎలా పనిచేస్తున్నారు? ఆ ప్రయాణం ఆవిడ మాటల్లోనే..

నాన్నలా డాక్టర్ అవ్వాలనుకున్నా. కానీ కుదరక డిగ్రీలో చేరా. డాక్టర్ అనిపించుకోవాలని బలంగా కోరుకున్నానేమో పిహెచ్‌డి వరకూ వెళ్లా. పెళ్లయ్యి అమెరికా వెళ్లడంతో అదీ పూర్తవలేదు. మాది గుంటూరు జిల్లా తడికెలపూడి. మావారు డాక్టర్ కిరణ్‌కుమార్ అమెరికాలో రిసెర్చర్. దీంతో నేనూ అక్కడ రిసెర్చ్ కొనసాగించొచ్చు అనుకున్నా.కానీ అసాధ్యమని తేలింది. కారణం.. మావారిది బయోకెమిస్ట్రీ. నాదేమో బయాలజీ. మొక్కలపై పరిశోధనలే అరుదక్కడ. ఏడాది ప్రయత్నమే కాదు. చదువే వృథా అయ్యింది అనిపించింది. పోనీ అక్కడ ఆదరణ ఉన్నదే నేర్చుకుందాం అనుకున్నప్పుడు 'ఐటి' కనిపించింది. ఎంఐఎస్ అనే కోర్సులో చేరా. అంటే బయాలజీ నుంచి కంప్యూటర్ ఇంజినీరింగ్ విద్యార్థినయ్యా అన్నమాట.

**తొలి విజయం...** పేరుకు చేరా కానీ ఈ తెల్లవాళ్లతో పోటీపడగలనా అన్న సందేహం. అందుకే అందరూ గంట చదివితే నేను 5 గంటలు కష్టపడేదాన్ని. అదనపు అసైన్‌మెంట్లనీ చేసేదాన్ని. ఎలాగైతేనేం కోర్సు పూర్తయ్యేనాటికి టాపర్‌గా నిలిచా. నేనూ ఎవరికీ తీసిపోనన్న నమ్మకమొచ్చిన సందర్భమది. చదువు పూర్తవుతూనే ఉద్యోగమొచ్చింది. లిన్‌క్లాన్ లీమన్ బ్రదర్స్ వంటి ప్రముఖ సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేశా. అప్పట్లో వాల్ స్ట్రీట్ సంస్థల్లో పనిచేయడం గొప్ప. దానిలో చేరాలని ఎప్పటికప్పుడు నన్ను నేను మెరుగుపరుచుకున్నా. చివరికి 2008లో లీమన్ బ్రదర్స్‌లో చేరడం ద్వారా ఆ కల నెరవేర్చుకోవడమే కాదు.. వైస్ ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగా. అదీ అంత సులువుగా కాలేదు. విపరీతమైన పోటీ. అందుకే అదీ నా ప్రయాణంలో పెద్ద విజయమే. ప్రస్తుతం 'ఎకె ్స జీ'లో క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్‌గా చేస్తున్నా. ట్రేడింగ్ అనగానే బిఎస్‌ఇ, ఎన్ఎస్‌ఇ గుర్తొస్తాయి కదా! అలాంటి 40 స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను ఒకే వేదికపై తెస్తూ సాఫ్ట్‌వేర్ తయారు చేశాం. దాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్థలు ఉపయోగిస్తున్నాయి. దాని పనితీరు గమనించుకోవడం, లోపాలు తలెత్తితే సరిచేయడం మా పని.

**వాళ్లకి సాయపడాలని...** 'భలేగా కొత్త కెరియర్‌లో స్థిరపడ్డావ్.. ఉద్యోగంలో చేరిన కొత్తల్లో చాలామంది నుంచి ఈ మాట వినేదాన్ని. అప్పుడే అమెరికా వచ్చాక చదివిన చదువు పనికిరాక ఖాళీగా ఉండిపోయిన మహిళలు చాలామంది ఉన్నారని అర్థమైంది. వాళ్లకు సాయపడాలనుకున్నా. 2004 నుంచి ఆసక్తి ఉన్నవారికి వారాంతాల్లో బోధన ప్రారంభించా. శిక్షణయ్యాక ఉద్యోగాలూ చూపిస్తా. ఇన్నేళ్లలో నేను సాఫ్ట్‌వేర్ రంగంలోకి నడిపిన మహిళలు 3 వేలకు పైమాటే! కెరియర్‌లో పైకి వెళ్లే కొద్దీ మీటింగ్ రూముల్లో, కాన్ఫరెన్సుల్లో ఒక్కదాన్నే మహిళని ఉండేదాన్ని. ఇల్లు, పిల్లల బాధ్యతల కోసం ఆడవాళ్లే కెరియర్ త్యాగం చేస్తున్నారు. తీరా బాధ్యతలు పూర్తయ్యాక వద్దామన్నా వీలుపడదు. లేదా వెనకపడిపోతారు. అలా కాకూడదని ఎవరైనా కొలువు మానేయాలనుకుంటే ప్రత్యామ్నాయాలు చూపుతూ, వీలైనంత సాయమూ చేస్తుంటా. ఓ రోజు 'విమెన్ ఇంపాక్ట్' ప్రతినిధుల నుంచి ఫోనొచ్చింది. అమెరికాలో స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేథ్స్) రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచుతోన్న వారికి ఏటా పురస్కారాలు అందిస్తుందీ సంస్థ. అయితే ఎవరికివారు నామినేట్ చేసుకోలేరు. నన్ను నా విద్యార్థులు చేశారట. విని ఆశ్చర్యపోయా. అదనపు సమాచారం తీసుకున్నాక కాన్ఫరెన్స్‌కి ఆహ్వానించారు. అప్పటికా సంగతే మర్చిపోయాన్నేను. ఎందుకంటే వాళ్ల ఈ ప్రక్రియంతా పూర్తి చేసుకోడానికిఈ, సమాచారం రూఢీ చేసుకోవడానికీ, వడపోతలకీ రెండేళ్లు పట్టింది మరి. అప్పటికీ అవార్డు దక్కుతుందన్న నమ్మకం లేదు చాలా మంది సీఇఓలే. తీరా నా పేరు పిలవగానే ఆశ్చర్యపోయా 23 ఏళ్ల ప్రయాణం.. నన్ను నిరూపించుకోవాలి, ఇతరులూ నిలదొక్కుకునేలా చేయాలనుకున్నా. కానీ అమెరికా వ్యాప్తంగా వేలమందిని దాటి యాభైమందిలో ఒకరిగా పురస్కారం అందుకోవడం సంతోషమేగా మరి! ❑



మనసు ఆహ్లాదంగా ఉంటేనే మొహం మెరుస్తుంది. అలసట లేని అందం కావాలంటే.. హ్యాండ్స్-ఫ్రీ హెడ్ మసాజర్ మీ ఇంట్లో ఉండాల్సిందే. ఈ ఎలక్ట్రిక్ స్కాల్ఫ్ మసాజర్.. మొత్తం నాలుగు వైబ్రేషన్ మోడ్స్‌తో పని చేస్తుంది. దీన్ని తలకు పెట్టుకుంటే..రక్త ప్రసరణ పెరుగుతుంది. నిద్రలేమి దూరమై.. హాయిగా నిద్రపడుతుంది. అలసట మాయమవుతుంది. ఉద్యోగులు, డ్రైవర్లు, క్రీడాకారులు, వృద్ధులు, అలసటతో ఉన్నవారు కార్మికులు, తలనొప్పి లేదా ఒత్తిడితో బాధపడుతున్న

## ఒత్తిడితో బాధపడేవాళ్లకి ఇన్‌స్టంట్ ..

వాళ్లందరికీ ఇది చాలా ఉపయోగపడుతుంది. యాక్టివ్ మోడ్, రిలాక్స్ మోడ్, బ్యూటీ మోడ్, స్లీప్ మోడ్ ఇలా.. ప్రతి మోడ్ భిన్నంగా ఉంటుంది. కావల్సిన ఆప్షన్‌ను ఈజీగా ఎంచుకోవచ్చు. చూడటానికి సాలెపురుగులా ఉన్న ఈ మసాజర్ పొడవాటి పది ఫ్లెక్సిబుల్ టూల్స్.. చేతి వేళ్ల మాదిరిగా తలను పట్టి ఉంచుతాయి. లోపలి భాగంలో బాల్స్ లాంటి మెత్తటి నాలుగు టూల్స్ ఉంటాయి. వాటన్నిటి నుంచి తలకు మృదువైన వైబ్రేషన్ లభిస్తుంది. సుమారు 15 నిమిషాలు దీన్ని వాడితే మంచి ఫలితం ఉంటుంది.

**అన్ని తెలిసిన స్టార్టర్స్‌కైనా..** ఆప్షన్స్ పెద్దగా తెలియని పెద్దవాళ్లకూనా దీని వాడడం సులభం. మెషీన్‌ను స్టార్ట్ చేయడానికి లేదా షట్ డౌన్ ఏయడానిక ఇపవర్ బటన్‌ను 3 సెకన్ల పాటు నొక్కి ఉంచాలి. మోడ్ మారడానికి అదే బటన్ ఉపయోగపడుతుంది. హైక్వాలిటీ సిలికాన్‌తో రూపొందిన ఈ డివైజ్ చాలా తేఇకగా. ఎక్కడికైనా తీసుకెళ్లడానికి ఈజీగా ఉంటుంది. డిజైన్‌ను బట్టి దీని దీని దర ఉంటుంది.

### చెలి చిట్కా



ఫ్రిజ్‌లో పెట్టిన పనీర్ గట్టి పడితే.. వేడినీటిలో ఐదు నిమిషాలు ఉంచి తీస్తే సరి.

# చీరెకి జోడీ పెప్లమ్ బ్లౌవుజులు

కుచ్చులతో చిన్నపాటి షర్టులా వచ్చే పెప్లమ్ బ్లౌవుజులు పలాజో, లాంగ్ స్కర్ట్‌లకు భలే నప్పుతాయి కదూ! ఈసారి వంతు చీరలది. వేడుకలేవైనా మన మగువల మనసు మళ్లేది చీర మీదకే! వాటికీ ఆధునిక టచ్ ఇవ్వాలంటే పెప్లమ్ బ్లవుజును ఎంచుకోండి. ప్రీస్టిచ్‌డ్ శారీల నుంచి పట్టు చీరల వరకూ ప్రతిదానికీ కొత్త లుక్ ఇచ్చేస్తున్నాయిలా. అందుకే తారలూ మనసు పారేసుకుంటున్నారు. మరి.. మీ సంగతేంటి?











## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో దంత సమస్యలు -2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు** : చిగుళ్ళు, దంతాలు దురద, ఇరిటేషన్‌గా ఉండడం, నోట్లో ఎంగిలి ఎక్కువగా ఊరడం వల్ల నోటి చివర్లు పెదవులు పగిలి, గుల్లలు రావడం ఉంటుంది. నాలుకతో పండ్లని ముందుకు తోయడం, పెదవులు, గోళ్ళు కొరుక్కోవడం, పంటి ఎనామిల్ పోవడం వల్ల ఏదైనా తగిలినా, వేడిగా లేదా చల్లగా ఏదైనా తిన్న, త్రాగినా జివ్వుమని లాగడం, పంటి చిగుళ్ళు దళసరిగా ఉండి దంతం లోపలే ఉండి బైటికి రాక ఇబ్బంది పెట్టడ, నోట్లో బొమ్మల్ని వస్తువుల్ని పెట్టుకోవడంవల్ల నొప్పి చిరాకు, దౌడల్ని కొరుక్కోవడం, నోటిపూత, ఇన్ఫెక్షన్స్ వల్ల వాంతులు, విరేచనాలు, ముఖంవాపు, నొప్పికి చెవుల్నిలాగడం, కొట్టుకోవడం, ఏడ్వడం, జ్వరం, ముఖంపై రాష్ రావడం, దగ్గు, సైనస్ వాపు, చిగుళ్ళవాపు వంటి లక్షణాలుంటాయి.

**కాంప్లికేషన్స్:** ఎత్తు పళ్ళు, వంకర టింకర పళ్ళు, పళ్ళ సందులు, ఫ్లోరోసిస్, దంతాలు పసుపు వర్ణంగా మారడం, మిక్స్‌డ్ డెంటిషన్, పళ్ళు గారపట్టడం, దౌడ సమస్యలు, పళ్ళు పుచ్చిపోవడం, చిగుళ్లవాపు, రక్తం కారడం, దంతాలు వదులుకావడం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు- చికిత్స:** పాల పళ్ళ సమస్యలున్నప్పుడే డాక్టర్ని సంప్రదించాలి. శుభ్రపర్చిన వేలితో కాని, క్లాత్‌లోకాని చిగుళ్ళని వత్తాలి. నోటిని శుభ్రపర్చాలి. పిల్లలు నోట్లో ఏమి పెట్టుకోకుండా చూడాలి. టీతింగ్ టాయ్స్, శుభ్రపర్చిన బొమ్మలు ఇవ్వాలి. మెత్తని బ్రష్‌తో పద్ధతి ప్రకారం, గుండ్రంగా పైకి క్రిందికి మృదువుగా బ్రష్ చేయాలి. పిల్లలకి 3 సంవత్సరాలు రాగానే ఎలా బ్రష్ చేసుకోవాలో నేర్పించాలి. ఉదయం, సాయంత్రం బ్రష్ చేయించడం, నోరు పుక్కిలించడం, చిగుళ్ల మర్దన చేయించాలి. బ్రష్‌ని 2,3 నెలలకోకసారి మార్చాలి. పిల్లలు, టూత్ పేస్ట్ తినకుండా, బ్రష్ కొరక కుండా చూడాలి. స్వీట్స్, చాక్‌లెట్స్, కాండీలు తియ్యని పండ్ల రసాలు, పులుపు పదార్థాలు, జంక్‌ఫుడ్ ఇవ్వరాదు. తగిన పాళ్ళలో పోషకాహారం ఇవ్వాలి. ఆహారంలో కాల్షియం, ఫాస్ఫరస్ ఉండేలా చూడాలి. పళ్ళ సందులు లేకుండా డెంటల్ స్పేస్ మెయింటెయానర్స్‌ని ఎంచుకోవాలి. ఎత్తు పళ్ళు, ఎగుడు దిగుడు పళ్ళని డెంటల్ క్లిప్స్ ద్వారా సరిదిద్దాలి. యుక్తవయస్సులో హార్మోన్ల లోపం వల్ల వచ్చేదంత సమస్యల్ని సరిదిద్దాలి. 18 సంవత్సరాల తర్వాత సర్జరీ చేయించవచ్చు. అవసరమైతే రూట్‌కెనాల్ థెరపీ చేయించాలి. నోట్లో వ్రేలువేసుకోవడం, గోళ్ళు కొరుక్కోవడం, బాటిల్‌తో పాలు త్రాగించే అలవాట్లని మాన్పించడం మంచిది. పిల్లలకి ఆంటిబయాటిక్స్, టెట్రాసైక్లిన్స్, పెయిన్‌కిల్లర్స్ మందుల్ని ఎక్కువగా ఇవ్వరాదు. దంతాలు సకాలంలో రాకపోయినా డాక్టర్ని సంప్రదించాలి. నోటి పరిశుభ్రత చాలా అవసరం.


**చికిత్స :** కాల్కేరియాఫాస్ 3 ఇన్ టు ముప్పై పండ్లు పుచ్చి ముక్కలు ముక్కలుగా విడిపోవుట వల్ల వచ్చే బాధలకి, రాత్రిళ్ళు వచ్చే పంటి సలుపుకిది మంచి మందు.

ప్లాంటాగో 3 ఇన్ టు 30 - పండ్లు తాకిన నొప్పి, వంటి సలుపు వున్న వైపు పడుకున్న ఎక్కువై టైమ్ ప్రకారం నొప్పి రావడం ఉంటుంది.

క్రియాసోటమ్ 6-30 - పాల పండ్లు సకాలం కన్నా ముందుగా పసుపు పచ్చగా, నల్లగా అయి ఊడిపోయినప్పుడు, దంతాలు పుచ్చి పోయినప్పుడు ఇది వాడదగ్గ మందు.

కాఫీ 12-30: పొడుస్తున్నట్లు నొప్పి నములుతున్నప్పుడు వెచ్చని పానీయాలు త్రాగినప్పుడు ఎక్కువై చన్నీళ్ళు నోట్లో ఉన్నంత వరకు రిలీఫ్‌గా ఉండి నరాల నిస్త్రాణతో బాధపడే వారికిది మంచి మందు. ఇవేగాక స్టాఫిశాగ్రియా, ఆసిడ్‌ఫ్లోర్, స్పైజోలియా కేమొమిల్లా, మెర్క్‌సాల్, మెగ్నీషియా కార్బ్ మందుల్ని వాడాలి. ❑

# ఓట్స్ రోజూ తింటే..



బరువు తగ్గాలనుకునేవారికి సూచించే వాటిలో ఓట్స్ ఒకటి. వీటిని రోజూతినడం వల్ల బరువు అదుపులో ఉండటమే కాదు. ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలుసా?


▸ వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ.ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలని పించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడమే కాదు. రక్తంలో చక్కెర స్థాయులను నిలకడగా ఉంచుతుంది. రక్త పోటునూ దరిచేరనివ్వదు. పిల్లలు పుట్టాక సహజంగానే మన ఎముకల్లో క్యాల్షియం తగ్గపోతుంది. దీనిలోని మినరల్స్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి. మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళ్లో ఎదురయ్యే ఆస్టియోపోరోసిస్‌నూ అడ్డుకుంటుంది.

▸ అందరూ తిన్నాక తినడం, ఆలస్యంగా పడుకోవడ మనకలవాటే! దీనికితోడు మరుసటిరోజు చేయాల్సిన పనులతో బుర్రంతా నింపేసుకుంటాం. దీంతో గాఢనిద్ర త్వరగా దరిచేరదు. ఉదయానికి నీరసం. అందుకే ఉదయాన్నే ఓట్స్ తీసుకోండి. సత్తువనిస్తుంది. సాయంకాలం స్నాక్స్‌గా తీసుకుంటే. దీనిలోని అమైనోయాసిడ్‌లు, ఇతర న్యూట్రియంట్లు మెలటోనిన్‌ను విడుదలయ్యేఆలా చేస్తాయి. ఇది గాఢనిద్రను అందిస్తుంది. దీనిఓని మినరల్స్ విటమిన్ బి6 ఒత్తిడిని దూరంచేసి, సెరటోనిన్‌ను ప్రేరేపిస్తాయి. దీంతో మనసుకి తేలిక పడ్డ భావన కలుగుతుంది.

▸ నెలసరి సమయంలో ఉండే కడుపుబ్బరం మలబద్ధకం లాంటి సమస్యలనూ తగ్గిస్తుంది. మెనోపాజ్‌లో నీరసం, భావోద్వేగాల్లో మార్పులు మొదలైన ఎన్నో సమస్యలకూ చెక్ పెడుతుందట. దీన్ని బిస్కెట్, మీల్, వేఫర్.. ఇలా ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. తోడుగా పండ్లు, మల్టీగ్రెయిన్స్, తేనె, పాలు వంటివి జోడించుకుంటే ఆదనపు ప్రయోజనాల్నీ పొందొచ్చు. ❑

# తిరుమల శ్రీనివాసుడు

ఏడు కొండలపై అనంత స్వర్ణమయమైన ఆనందనిలయంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, ఆదిమధ్యాంతరహితుడు శ్రీ వేంకటేశ్వరుడు కొలువై, కోట్లాది మంది భక్తుల పాలిట కొంగు బంగారంగా కీర్తింపబడుతున్నాడు. తిరుమల శ్రీనివాసుడు ఉత్సవాల దేవుడు. తెల్లవారుఝామున మూడు గంటలకు సుప్రభాత సేవ నుంచి అర్ధరాత్రి 12.30 గంటలు ఏకాంతసేవ వరకు ఎన్నో విశేష ఉత్సవాలు తిరుమలలో శ్రీవారికి నిర్వహిస్తారు. అలవైకుంఠలో సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా స్వయంభువుగా ఆవిర్భవించిన దివ్య మనోహర రూపం



శ్రీనివాసుడు. ఎంతో దివ్య మనోహర రూపం స్ఫురించే కళ్యాణ చక్రవర్తికి నిత్యమూ సేవలే! కలియుగంలో శ్రీ వెంకటేశ్వ రుడే ప్రత్యక్ష దైవం. భక్తుల ఆర్తితో పలికే దైవం తెలుగువారి ఇలవేల్పు అయిన శ్రీనివాసుడు అనగానే స్వామి కొలువుదిరిన సప్తగిరులు, తిరుమల క్షేత్రం, ఆనంద నిలయం గుర్తుకు వస్తాయి. ఒక్కసారైనా తిరుమల క్షేత్రాన్ని దర్శించుకోవాలనీ, ఆ స్వామిని కన్నులారాచూడాలని అనుకోని భక్తులు ఉండరంటే అతిశయోక్తికాదు. భక్తుల కోరికలను తీర్చడంలో పారిజాతం వంటివాడు. అందరికీ సులభంగా ప్రసన్నుడయ్యే అవతారమూర్తి శ్రీవేంకటేశ్వరుడు. శ్రీవారిని దర్శించి ఆలయంలో కొద్దిసేపు గడపడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మానసిక ప్రశాంతతను ప్రసాదించే స్వామివారిని దర్శించిన భక్తులు దివ్యానుభూతులు పొందుతారు. ఆనంద నిలయంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వరుడు కోట్లాది మంది భక్తుల పాలిట ఆపద మొక్కులవాడిగా కీర్తింపబడుతున్నాడు. ఆయన కరుణాకటాక్షాలవల్లే చిన్న గ్రామమైన తిరుపతి నేడు మహానగరంగా రూపుదిద్దుకుంది.

ఆధ్యాత్మికం

# చీజ్ పరోటా

**కాలసినవి :** గోధుమ పిండి-120 గ్రాములు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా, చీజ్-అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పచ్చిమిర్చి-రెండు, మిరియాల పొడి-అర టీస్పూన్, గోధుమపిండి-కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం )

**తయారీ విధానం :** ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్ల పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను



కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్ గా ఈ పరోటాలు సర్వ్ చేసుకోవచ్చు. ❑

# నెదర్లాండ్స్‌పై అఫ్ఘాన్ గెలుపు




## 7 వికెట్లతేడాతో ఘన విజయం

## పాయింట్ల పట్టికలో 5స్థానానికి చేరిక

## పాకిస్థాన్ సెమీస్ ఆశలకు గండి

**లక్నో :** వన్డేవరల్డ్‌కప్‌లో సంచలన ఫలితాలు సాధిస్తున్న అఫ్ఘానిస్థాన్ క్రికెట్‌జట్టు ఈమెగా టోర్నిలో నాలుగు మ్యాచ్ గెలిచింది. శుక్రవారం లక్నో ఏకనా స్టేడియం వేదికగా నెదర్లాండ్‌తో ముగిసిన 34వ లీగ్ మ్యాచ్‌లో అఫ్ఘాన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుని తమ జైత్రయాత్రను కొనసాగించింది. తొలుత నెదర్లాండ్ 179 పరుగులకే కట్టడి చేసిన అఫ్ఘాన్‌జట్టు ..అనంతరం లక్ష్యాన్ని 31.3ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. దీంతో 7వికెట్ల తేడాతో నెదర్లాండ్‌పై విజయం సాధించింది. ఈవిజయంతో అఫ్ఘాన్ ..పాకిస్థాన్ సెమీస్ ఆశలకు గండికొట్టింది. పాయింట్ల పట్టికలో అఫ్ఘానిస్థాన్ జట్టు ..ఆస్ట్రేలియా ,న్యూజిలాండ్‌తో కలిసి (8) పాయింట్లతో సమానంగా ఉండటం విశేషం. కాగా స్వల్పఛేదనలో బరిలోకి దిగిన అఫ్ఘాన్‌జట్టు ఆరో ఓవర్లోనే వికెట్ కోల్పోయింది. ఈటోర్నిలో వరుసగా విఫలమవుతున్న వికెట్ కీపర్ బ్యాటర్ రెహ్మతుల్లా గుర్బాజ్ (10) మరోసారి నిరాశపరిచాడు. వన్‌డౌన్ వచ్చిన ఇబ్రహీం జద్రాన్ (20) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. 55పరుగులకే రెండు వికెట్లు కోల్పోయినా అఫ్ఘాన్ బెదరలేదు. వరల్డ్‌కప్‌లో నిలకడగా ఆడుతున్న రెహ్మత్‌షా ..(54బంతుల్లో 52, 8ఫోర్లు) మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిది (64బంతుల్లో 56 నాటౌట్, 6ఫోర్లు)తో కలిసి మూడో వికెట్‌కు 77 బంతుల్లోనే 74 పరుగులు జోడించాడు. ఈఇద్దరూ అఫ్ఘాన్ విజయాన్ని ఖాయం చేశారు. అర్థ సెంచరీ చేశాక రెహ్మత్ షా నిష్క్రమించినా హష్మతుల్లా ..ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్ జాయ్ (28బంతుల్లో 31నాటౌట్ )తో కలిసి లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ ఇరువురూ కలిసి నాలుగో వికెట్ నష్టానికి అజేయంగా 52 పరుగుల జోడించారు.

**పాక్‌కు కష్టమే ..**

నెదర్లాండ్స్‌ను ఓడించిన తర్వాత ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అఫ్ఘానిస్థాన్ ..ఏడుమ్యాచ్‌లలో నాలుగు మ్యాచ్‌లు విజయాలు సాధించి 8పాయింటన్లతో ఐదోస్థానంలో ఉంది. మూడు,నాలుగో స్థానాల్లో ఉన్న అసీస్ ,కివీస్ ఖాతాలో కూడా 8పాయింట్లే ఉన్నా నెట్‌రన్‌రేట్ మెరుగ్గా ఉండటంతో ఆరెండు జట్లు టాప్3,4లో నిలిచాయి. అయితే సెమీస్ చేరాలంటే పాకిస్థాన్ తాము తర్వాత ఆడబోయే న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌జట్లను ఓడించాలి. అంతేగాక అఫ్ఘానిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలు తాము తర్వాత ఆడబోయే మ్యాచ్‌లలో ఓడాలి. ఇదే సమయంలో సెమీస్ చేరడానికి అఫ్ఘాన్‌కు అవకాశం ఉంది. ఆజట్టు ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా ,సౌతాఫ్రికాతో మ్యాచ్‌లలో కూడా ఇదే జోరు కొనసాగించి విజయాలు సాధిస్తే ఆజట్టు క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయం లిఖించడం పెద్దకష్టమేమీ కాదు.



## కోల్‌కతా చేరుకున్న టీమిండియా

### రేపు దక్షిణాఫ్రికాతో రసవత్తర పోరు

**కోల్‌కతా:** వన్డే ప్రంచకప్‌లో వరుసవిజయాలతో దూసుకుకుపోతున్న టీమిండియా ..మరోరసవత్తర పోరుకు సిద్ధమైంది. ఈమెగా టోర్నిలోభాగంగా ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది. ఈమ్యాచ్‌కోసం భారత జట్టు శుక్రవారం కోల్‌కతా చేరుకుంది. దీంతో ఎయిర్‌పోర్టువద్ద రోహిత్ సేనకు ఘన స్వాగతం లభించింది. బెంగాల్ గడ్డపై అడుగుపెట్టిన టీమిండియా శనివారం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొననుంది. కాగా ఇప్పటికే ఈమెగా ఈవెంట్‌లో ఆడిన 7మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన భారతజట్టు ..సెమీఫైనల్‌లో అడుగు పెట్టింది. భారత్ తన చివరి మ్యాచ్‌లో 302 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది.

## చరిత్ర సృష్టించిన నేపాల్ జట్టు

### 2024 టీ20 వరల్డ్‌కప్‌కు అర్హత

**న్యూఢిల్లీ:** ఓవైపు హోరాహోరిగా వరల్డ్‌కప్ పోరు జరుగుతుంటే ..మరోవైపు నేపాల్ క్రికెట్ జట్టు సంచలనం సృష్టించింది. ప్రపంచకప్‌లో ఆడాలనే తన కలను సాకారం చేసుకుంది. అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న 2024 టీ20 ప్రపంచకప్ అర్హత సాధించింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యుఏఈ 134 పరుగులు చేయగా ..నేపాల్ 2 వికెట్లు కోల్పోయి మరో 17బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. నేపాల్ బ్యాటర్లలో అసిఫ్ షేక్ (64నాటౌట్) హాఫ్ సెంచరీ చేయగా..ఆజట్టు కెప్టెన్ రోహిత్ పాడేల్ (34) పర్వాలేదనిపించాడు. మరోమ్యాచ్‌లో బెహ్రాయిన్‌పై 10వికెట్ల తేడాతో విజయం సాధించిన ఒమన్‌సైతం 2024 వరల్డ్‌కప్‌కు అర్హత సాధించింది.

## పసిపిల్లలు చనిపోతున్నారు.. మౌనమెందుకు?


### ఇజ్రాయెల్ -హమాస్ ఘర్షణపై ఇర్ఫాన్ పఠాన్



**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్ -హమాస్ మధ్య జరగుతున్న భీకర ఘర్షణతో గాజా ప్రాంతంలో అమాక ప్రజల జీవితం ఛిద్రమవుతుంది. చిన్నారులతో సహా వేలల్లో ప్రజలకు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ దాడుల వల్ల పౌరులు మృతి చెందడాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖులు ఖండిస్తున్నారు. తాజాగా భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. " ప్రతిరోజు గాజాలో పదేళ్లలోపు ఎందరో అమాయకపు చిన్నారులు అసులువులు బాస్తున్నారు. ఈసమయంలో ప్రపంచం మౌనం వహిస్తుంది. ఒక క్రీడాకారుడిగా నేను నా గళాన్ని వినిపించగలను. స్పృహ మరిచి చేస్తున్న ఈహత్యలను ఆపేందుకు ప్రపంచ నేతలంతా ఏకం కావడానికి ఇదే సరైన సమయం " అని ఇర్ఫాన్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టి దాన్ని ఐరాస(యుఎన్)ను ట్యాగ్ చేశారు. ఇదివరకు భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా కూడా గాజాలోని మరణాలపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా మీఅభిప్రాయం ఏదైనా సరే..గాజా నీరు, కరెంట్, ఆహారం అందక అల్లాడిపోతున్న ప్రజల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని అభ్యర్థించార

## ఐపిఎల్ 2024 వేలానికి ముహూర్తం ఖరారు

### డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా వేలం




**న్యూఢిల్లీ:**ఐపిఎల్ 2024 సీజన్‌కు సంబంధించిన మినీ వేలానికి ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా క్యాష్‌రిచ్ లీగ్ వేలం జరగనుంది. అదేవిధంగా ఈవెంట్‌లో భాగమయ్యే మొత్తం 10ఐపిఎల్ ప్రాంఛైజీలు తమ రిటైన్ ,విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను నవంబర్ 26 నాటికి ఐపిఎల్ కమిటీకి సమర్పించాలి. కాగా ఐపిఎల్ వేలం భారత్‌లో కాకుండా బయట దేశంలో జరగడం ఇదే తొలిసారి. కాగా ఈసారి వేలం ఒక్కో ప్రాంఛైజీ విలువ రూ.95కోట్లుగా ఉంది. ఇప్పుడు రూ.5కోట్లు పెరిగితే ఒక్కో ప్రాంఛైజీ 100కోట్ల మొత్తాన్ని కలిగి ఉంటుంది.

## శ్రీలంకలో యుపిఐ సర్వీస్!: నిర్మలా సీతారామన్


**కొలంబో, నవంబరు 3:** శ్రీలంకలో యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) త్వరలో ప్రారంభం అవుతోందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. శ్రీలంకలో మూడు రోజుల పర్యటనలో ఉన్న ఆమె, ఒక కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. భారత్ డిజిటల్ చెల్లింపు ప్రమాణీకరణ యుపిఐ పరిధి విదేశాలలో కూడా నిరంతరం పెరుగుతుండడం విశేషం. అనేక దేశాలు ఈ చెల్లింపు విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇప్పుడు దీనికి త్వరలో శ్రీలంక పేరు కూడా చేరబోతోంది. భారతదేశంతో పాటు మొత్తం ప్రపంచంలో యుపిఐ ఆధిపత్యం చాలా వేగంగా పెరుగుతోంది. ఈ చెల్లింపు వ్యవస్థ భారతదేశంలో గొప్ప విజయాన్ని సాధించిన తర్వాత, ఇప్పుడు పొరుగు దేశం శ్రీలంక కూడా దీనిని అనుసరించబోతోంది. భారతీయ తమిళులు శ్రీలంకకు వచ్చి 200 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఇందులో త్వంలో శ్రీలంకలో యుపిఐని ప్రారంభిస్తామని చెప్పారు. రెండు దేశాల మధ్య పెరుగుతున్న కనెక్టివిటీతో మేము అనేక ఇబ్బందులను



అధిగమించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలుగుతామని తెలిపారు. భారత దేశం శ్రీలంకకు కష్టసమయాల్లో సహాయం చేసిందని, దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి భారతదేశం 4 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. కష్టకాలంలో శ్రీలంకకు ఆర్థిక సాయం అందించిన తొలి దేశం భారతే అని నిర్మలా అన్నారు. భారతదేశంలో యునిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ వినియోగం గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా పెరిగింది. దీని తర్వాత అనేక ఇతర దేశాలు కూడా ఈ డిజిటల్ చెల్లింపు సాంకేతికతపై తమ ఆసక్తిని చూపించాయి. శ్రీలంకతో పాటు ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలు కూడా ఈ టెక్నాలజీని ఆమోదించాయి. ఫిబ్రవరి 2023లో, ఈ చెల్లింపు వ్యవస్థకు సంబంధించిన ఒప్పందంపై సింగపూర్ సంతకం చేసింది. దీని తర్వాత ఇప్పుడు మీరు సింగపూర్ నుంచి భారతదేశానికి క్యూఆర్ కోడ్, మొబైల్ నంబర్ ద్వారా మాత్రమే డబ్బు లావాదేవీలు చేయవచ్చు.


## వాడని ఫోన్ నంబరు 3 నెలల తర్వాతే వేరొకరికి: ట్రాయ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** డీయాక్టివేట్, రద్దు చేసుకున్న మొబైల్ నంబర్లను కనీసం 90 రోజుల తర్వాతే వేరొకరికి కేటాయిస్తామని టెలికం నియంత్రన సంస్థ ట్రాయ్ సుప్రీంకోర్టుకు తెలిపింది. వ్యక్తుల డేటా గోప్యతను దృష్టిలో పెట్టుకుని కొత్త వ్యక్తులకు నంబర్‌ను కేటాయించే విషయంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. రద్దైన డీయాక్టివేట్ అయిన నంబర్ల విషయంలో సుప్రీంకోర్టులో దాఖలైన ఓ పిటిషన్‌పై ఈ మేరకు సమాధానం ఇచ్చింది. చాలా మంది తమ ఫోన్ నంబర్లను వినియోగించకుండా వదిలేస్తుంటారు. దీంతో అవి కొన్నాళ్లకు డీయాక్టివేట్ అయిపోతాయి. మరికొందరు ఎక్కువ నంబర్లు ఉన్నప్పుడు నంబర్లను రద్దు చేసుకుంటూ ఉంటారు. ఇలా రద్దైన నంబర్లు కొన్నాళ్ల తర్వాత వేరొకరికి కేటాయిస్తారు. ఇలా చేయడం వల్ల ఆ నంబర్ వాడిన వ్యక్తి డేటా దుర్వినియోగానికి గురయ్యే అవకాశం ఉందంటూ 2021లో సుప్రీంకోర్టులో ఓ రిట్ పిటిషన్ దాఖలైంది. వాట్సప్ అకౌంట్ ఇన్ఫర్మేషన్ సహా వ్యక్తుల పర్సనల్ డేటా ప్రమాదంలో పడే అవకాశం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. ఫోన్ నంబర్ల రీసైక్లింగ్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై ట్రాయ్ తన స్పందనను తెలియచేసింది. మునుపటి చందాదారుడి గోప్యతకు భంగం వాటిల్లకుండా ఉండేందుకే 90 రోజుల వ్యవధిని పాటిస్తున్నామని ట్రాయ్ తెలియచేసింది. సబ్‌స్క్రైబర్లు సైతం తన స్పందనను కోర్టుకు తెలియచేసింది. ఇలాంటి సందర్భాల్లో డేటా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అకౌంట్ ఇన్-యాక్టివిటీని తాము పరిశీలిస్తామని, ఒకవేళ 45 రోజుల కంటే ఎక్కువ రోజుల పాటు ఇన్-యాక్టివ్ మోడల్‌లో ఉండి, ఆ తర్వాత కొత్త డివైజ్‌లో యాక్టివేట్ అయితే అందులోని డేటా మొత్తం ఆటోమేటిక్‌గా తొలగిపోతుందని వాట్సప్ పేర్కొంది. దీని వల్ల వ్యక్తుల డేటా అక్రమార్కుల చేతిలో దుర్వినియోగం కాకుండా ఉంటుందని తెలిపింది.



## ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఓ షురూ

**ముంబై, నవంబరు 3:** ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఓ శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఈ ఐపిఓ నవంబరు 7 మంగళవారంతో ముగుస్తుంది. ఇఎస్ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఓ ప్రైస్ బ్యాండ్ ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరు ప్రైస్‌ను రూ.57నుంచి రూ.60 వరకు నిర్ణయించారు. ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు లాట్ పరిమాణం 250 ఈక్విటీ షేర్లుగా ఉన్నాయి. ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఓ ఇష్యూలో 50శాతం కంటేఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం రిజర్వ్ చేసింది. ఎంప్లాయి రిజర్వ్ పోర్షన్‌లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ.5 తగ్గింపు అందిస్తారు. నవంబరు 2, గురువారం ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఓ యాంకర్ పెట్టుబడిదారుల నుంచి రూ.135.15 కోట్లను సేకరించింది. ఒక్కో షేరుకు రూ.60 చొప్పున 2,25,24,998 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ ఎక్స్ఛేంజీలకు తెలియచేసింది. బిఎన్‌పి పరిబాస్ ఆర్బిట్రేజ్, కాప్తాల్ మారిషస్, ఫౌండర్స్ కలెక్టివ్ ఫండ్, ఎసిఎం గ్లోబల్ విసిసి ఫండ్, కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్, ఎడెల్వీస్ టోక్యో లైఫ్ ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్‌బిఐ జనరల్ లైఫ్ ఇన్సూరెన్స్, అనంత కేపిటల్ వెంచర్స్, ఆల్కెమ్, విసిసి యాంకర్ పెట్టుబడిదారులుగా ఉన్నారు. ఇఎస్ఎఎఫ్ బ్యాంకు ఐపిఒలో కంపెనీ రూ.390.7 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేసింది. ముగ్గురు షేర్‌హోల్డర్‌ల ద్వారా రూ.72.3కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ఆఫర్-ఫర్-సేల్ (ఓఎఫ్ఎస్) ఉంటుంది. ఐపిఓ నుంచి రూ.463 కోట్లను సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఓఎఫ్ఎస్‌లో ప్రమోటర్ ఇఎస్ఎఎఫ్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ రూ.49.26 కోట్ల విలువైన షేర్లను విక్రయిస్తాయి. అయితే పిఎన్‌బి మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.23.04 కోట్ల విలువైన షేర్లను విక్రయంచనున్నాయి.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసింది. బిఎస్ఇ సెన్సెక్స్ 282 పాయింట్లు లాభపడి 64,363 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 97 పాయింట్లు పెరిగి 19,230 పాయింట్ల వద్ద నిలిచింది. ముడి చమురు అధిక అస్థిరతను చవిచూడడంతో యుఎస్ డాలర్ ఇండెక్స్, బాండ్ ఈల్డ్‌లు రెండింటిలో లాభాలను పరిమితం చేయడంతో అంతర్జాతీయ మార్కెట్లు కోలుకున్నాయి. యుఎస్ ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్స్ రాకపోయేసరికి డాలర్ ఇండెక్స్, యుఎస్ 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్‌లు రెండింటిలో లాభాలను పరిమితం చేయడంతో అంతర్జాతీయమార్కెట్లు కోలుకున్నాయి. యుఎస్ ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్స్ రాకపోయేసరికి డాలర్ ఇండెక్స్, డాలర్ ఇండెక్స్ 106మార్కుల దిగువకు పడిపోయింది. యుఎస్ 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్‌లు కూడా 4.70శాతం దిగువకు పడిపోయాయి. మరోవైపు బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ కూడా వడ్డీరేట్లను మార్చలేదు. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో టైటాన్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐఎన్, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్



యూనిలీవర్, ఐటిసి, పవర్‌గ్రిడ్, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరు త్రైమాసికంలో జొమాటో వరుసగా రెండవ త్రైమాసిక నికర లాభం రూ.36 కోట్ల వద్ద నమోదుచేసింది. అదే సమయంలో ఆదాయం 71శాతం పెరిగి రూ.2,848 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం విస్తృత ఇ-కామర్స్ రంగం అధిక ద్రవ్యోల్బణం, మ్యూట్ డిమాండ్ ఒత్తిడితో కొట్టుమిట్టాడుతోంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో జొమాటో రూ.302 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేయగా, దాని ఆదాయాలు రూ.1,661 కోట్లుగా ఉన్నాయి. శుక్రవారం జొమాటో 9 శాతానికిపైగా పెరిగి రూ.117లకు చేరుకుంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ లిమిటెడ్‌తో అర విండ్ ఫ్యాషన్స్ షేర్ కొనుగోలు ఒప్పందం (ఎస్‌పిఎ) కుదుర్చుకుంది.

# వాణిజ్యం

## ఏరోస్పేస్, ఈవీ విడిభాగాల ఉత్పత్తిలోకి రేమండ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ టెక్స్‌టైల్ వ్యాపార సంస్థ రేమండ్‌గ్రూప్‌ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్ విడిభాగాల వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. మైని ప్రెసిషన్ ప్రొడక్ట్ లిమిటెడ్‌లో 59.25 శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా ఈ వ్యాపారంలోకి ప్రవేశించనుంది. మొత్తం రూ.682కోట్లతో వాటాను కొనుగోలు చేయనుంది. కొంత రుణం, మరికొంత సొంతనిధులను ఇందుకోసం వినియోగించనుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో లావాదేవీని పూర్తి చేయనున్నట్లు రేమండ్ గ్రూప్ స్టాక్ ఎక్స్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. ఎంపిపిఎల్‌లో వాటాల కొనుగోలు ద్వారా రేమండ్ గ్రూప్‌నకు ఉన్న ఇంజినీరింగ్ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని రేమండ్ గ్రూప్ భావిస్తోంది. రేమండ్ గ్రూప్‌నకు చెందిన జెకెఫ్లయిస్ అండ్ ఇంజినీరింగ్ కంపెనీ అనుబంధ సంస్థ అయిన రింగ్ ప్లస్ ఆక్వాలిమిటెడ్ ద్వారా ఈ కొనుగోలు పూర్తి చేయనుంది. కొనుగోలు పూర్తయ్యాక జెకె ఫైల్స్, ఆర్‌పిఎఎల్, ఎంపిపిఎల్ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి కొత్త సంస్థను ఏర్పాటుచేయాలని రేమండ్ గ్రూప్ భావిస్తోంది. కొత్తగా ఏర్పాటయ్యే కంపెనీలో రేమండ్‌కు 66.3 శాతం వాటా ఉండనుంది. వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ ఎలక్ట్రిక్ వాహనాల వంటి వ్యాపార విభాగంలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వీలు పడుతుంది' అని రేమండ్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హరి సింఘానియా తెలిపారు.

## ఆపిల్‌కు భారత్ కీలక మార్కెట్: టిమ్ కుక్

**న్యూయార్క్, నవంబరు 3:** భారత్ మార్కెట్‌ను ఆపిల్ చాలా కీలకంగా భావిస్తోందని ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ పునరుద్ఘాటించారు. తాము ప్రధానంగా దృష్టిసారించిన మార్కెట్లలో ఇదొకటని తెలిపారు. అతిపెద్ద మార్కెట్ అయిన భారత్‌లో తమ వాటా చాలా తక్కువగా ఉందని వెల్లడించారు. తమ కంపెనీ వృద్ధికి ఇక్కడ చాలా అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో భారత్‌లో ఆపిల్ ఆదాయం రికార్డు స్థాయిలో నమోదైనట్లు టిమ్‌కుక్ తెలిపారు. రెండంకెల వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. భారత్‌లో చాలా మంది మధ్యతరగతి ఆదాయ వర్గంలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆపిల్ ఉత్పత్తుల విక్రయాలు మెరగవుతున్నాయని తెలిపారు. ముంబై, ఢిల్లీలో రిటైల్ స్టోర్లను తెరచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అవి తమ అంచనాల కంటే మెరుగ్గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆరంభంలో లభించినంత స్పందన మాత్రం లేదన్నారు. మరోవైపు చైనాలో నమోదైన వృద్ధితో భారత్‌ను పోల్చలేమని, ప్రాంతాన్ని బట్టి పరిస్థితులు మారతాయన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఆపిల్ ఆదాయం 89.5 బిలియన్ డాలర్లుగా నమోదైంది. క్రితం యేడాది నమోదైన 89.5 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఒక శాతం క్షీణత కనిపించింది. మరోవైపు భారత్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 48శాతం పెరిగి రూ.49,322 కోట్లకు చేరినట్లు బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ ఇటీవల వెల్లడించింది. మరోవైపు ఐఫోన్ 17 మోడల్‌ను భారత్‌లో అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడే తయారుచేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే సంవత్సరం రెండో అర్ధభాగంలో ఈ ఫోన్ల తయారీని ప్రారంభించేందుకు ఆపిల్‌కు కాంట్రాక్టు తయారీ సంస్థలైన ఫాక్స్‌కాన్, పెగట్రాన్, టాటా గ్రూపు కొనుగోలు చేసిన విస్ట్రాన్ సన్నద్ధమయ్యే అవకాశం ఉందని కూడా వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.